# డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్

(D.El.Ed.)

## ద్వితీయ సంవత్సరం

## పేపరు - 7

## పని మరియు విద్య

# పాఠ్యపుస్తక అభివృద్ధి మండలి

**కె. సంధ్యారాణి, ఐ.పి.ఓ.ఎస్**
కమీషనర్
పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్, అమరావతి

**శ్రీమతి ఎమ్.వి. రాజ్యలక్ష్మి**
సంచాలకులు, రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
ఆంధ్రప్రదేశ్, అమరావతి

**డా॥ ఎస్.కె. జిలానీభాష**
ప్రొఫసర్, టీచర్ ఎడ్యుకేషన్ విభాగం
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, ఆంధ్రప్రదేశ్, అమరావతి

**డా॥ కె. పాండురంగ స్వామి**
ప్రొఫెసర్, టీచర్ ఎడ్యుకేషన్ విభాగం
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, ఆంధ్రప్రదేశ్, అమరావతి

## సహకారం - సమన్వయం

**డా॥ ఎస్.డి.వి. రమణ**
కో-ఆర్డినేటర్ కరికులం&పాఠ్యపుస్తక విభాగం
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
ఆంధ్రప్రదేశ్, అమరావతి

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ, అమరావతి**

చట్టాలను గౌరవించండి
హక్కులను పొందండి

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

## రచయితలు


శ్రీ బి.వి. కృష్ణయ్య, ఉపన్యాసకులు
డైట్, రాయచోటి
వై.ఎస్.ఆర్. కడప

శ్రీ యస్. వెంకటేశ్వర్లు, ఉపన్యాసకులు
డైట్, బి. తాండ్రపాడు
కర్నూలు జిల్లా


## సంపాదకులు


శ్రీ బి.వి. కృష్ణయ్య, ఉపన్యాసకులు
డైట్, రాయచోటి
వై.ఎస్.ఆర్. కడప

శ్రీ యస్. వెంకటేశ్వర్లు, ఉపన్యాసకులు
డైట్, బి. తాండ్రపాడు
కర్నూలు జిల్లా

# ముందుమాట

నాగరిక సమాజాన్ని సృష్టించాలంటే విద్యావంతులైన పౌరులు అవసరం. శిశువును ప్రయోజకుడైన పౌరునిగా తీర్చిదిద్దాలంటే ఒక గురుప్రదమైన మార్గనిర్దేశకుడు అవసరం. అతడు జ్ఞాన సంపన్నుడైయుండడమే కాకుండా ఆదర్శప్రాయునిగానూ, బహుముఖ ప్రజ్ఞాశీలిగానూ, సృజనశీలిగానూ, తాత్వికునిగానూ భవిష్యత్ దార్శనికునిగానూ ఉండాలి. కాలం ప్రాచీనమైనా, నవీనమైనా భారతీయ సమాజం ఎప్పుడూ ఉపాధ్యాయుడిని ఘనమైన వ్యక్తిగా గౌరవిస్తూ తమ సంతతి సంక్షేమంకోసం అతడి నుండి ఎంతో ఆశిస్తుంది. సమాజంలో అతడూ ఒక సభ్యుడే అయినప్పటికి అతడి మాటలు చేతలు అన్నీ ఆదర్శనీయంగా ఉండాలని భావిస్తుంది. ఇలాంటి మహోన్నతమైన అధ్యాపనాన్ని వృత్తిగా స్వీకరించాలని నిర్ణయించుకున్న వ్యక్తిని ఉత్తముడైన ఉపాధ్యాయునిగా రూపుదిద్దడానికి సర్వోన్నతమైన విద్యాక్షేత్రం కావాలి.

ఒక సగటు వ్యక్తిని ఉపాధ్యాయునిగా తీర్చిదిద్దాలంటే అకుంఠిత దీక్షాతత్పరత కలిగిన మహోపాధ్యాయులు కావాలి. అందుకే పాఠశాల విద్యలో ఉపాధ్యాయవిద్య అత్యంత ప్రాధాన్యతాంశంగా గుర్తింపుపొదింది. ఉపాధ్యాయుని ద్వారా సామాజికాభ్యున్నతిని ఆశిస్తున్నప్పుడు ఉపాధ్యాయుడిని రూపొందించే సందర్భంలో అత్యంత జాగరూకత ఆవశ్యకం. ఉపాధ్యాయ విద్యార్థికి కేవలం విషయజ్ఞానం అందించడం, బోధనా పరిజ్ఞానం పెంపొందించడం మాత్రమే సరిపోదు. విద్యార్థుల ద్వారా భవిష్యత్తును వీక్షించగల శక్తియుక్తులను నేర్పాలి. సజీవమూ నిత్యచైతన్యశీలమూ అయిన విద్యార్థులలో జ్ఞానకాంక్షను పెంపొందింపజేసే మెళకువలను అభ్యసింపజేసే నైపుణ్యాలను అవగతం చేయించాలి. మానవీయత గుబాళించే ఆత్మీయతా ప్రవర్తనను అనువర్తింపజేయాలి. భారతీయ విద్యాతత్వాన్ని, విద్యయొక్క పరమావధిని అర్థం చేసుకుని వ్యవహరించడాన్ని ఆకళింపు చేయించాలి.

ప్రాథమిక పాఠశాల స్థాయి ఉపాధ్యాయునిగా రూపొందడమంటే బహుముఖ ప్రజ్ఞాపాటవాలను పుణికిపుచ్చుకోవడం అన్నమాట. అంటే ఉపాధ్యాయుడు చక్కని కథకుడుగా, గాయకుడుగా, నటుడుగా, చిత్రకారుడుగా, క్రీడాకారుడుగా, వైద్యునిగా, ఆధునిక సాంకేతిక నిపుణుడుగా వ్యవహరించగలగాలి. ఇలా బహుళ అంశాలలో ప్రవేశము, ప్రావీణ్యము కలిగి ఉండాలి. వీటిని సాధింపజేయాలి అంటే ఉపాధ్యాయుడు విద్య ఆయా అంశాలన్నింటినీ మమేకం చేసుకున్నదై ఉండాలి. ఉపాధ్యాయలపై రూపొందిన జాతీయ విద్యాప్రణాళిక చట్రం – 2009 ఉపాధ్యాయుడు విద్యార్థుల సాంఘిక, సాంస్కృతిక నేపథ్యాలను సంపూర్ణంగా అవగాహనచేసుకొని వారి వికాసానికి కృషిచేయాలని ఇందుకోసం సమాచార సాంకేతిక పరిజ్ఞానం, స్థానిక కళలు సంస్కృతులను బోధనా ప్రణాళికతో మమేకం

చేసుకోవాలి. ఆ సందర్భంలో ఉపాధ్యాయుడు మననశీల అభ్యాసకుడు(Reflective Practitioner) గా ఉండాలని సూచించింది. కాబట్టి ఉపాధ్యాయ విద్యలో బాలలను వారి బాల్యాన్ని అర్థంచేసుకోవడం, నేర్చుకోవడం ఎలాగో నేర్పే పద్ధతులలో ప్రావీణ్యం పొందడం అత్యంత ఆవశ్యకం. సమకాలీన అంశాలను మేళవించుకుంటూ తన బోధనను సుసంపన్నం చేసుకోవడం. ఎంతో కీలకం. కాబట్టి ఉపాధ్యాయ శిక్షణ దశలోనే ఆయా అంశాలలో ఉపాధ్యాయ / విద్యార్థులకు సంపూర్ణ శిక్షణనివ్వాలి. వ్యవస్థకు యోగ్యమైన ఉపాధ్యాయుని అందించడంలో శిక్షణ సంస్థలే పూర్తిబాధ్యత వహించాలి. ఏ చిన్నపాటి అలసత్వం జరిగినా అది పటిష్టమైన శిక్షణ ద్వారానే పరమోన్నతమైన ఉపాధ్యాయులను రూపొందించగలం. నూతనంగా రూపొందించిన ఈ పాఠ్యపుస్తకాలు జ్ఞాననిర్మాణాత్మక అభ్యసన సిద్ధాంతాలు, పరస్పరాశ్రిత విద్యాతత్వం, సమ్మిళితబోధనా విధానాలు మొదలయిన నవీన భావనలతో నిర్మితమైనాయి. వీటన్నింటిని అర్థంచేసుకొని తమ ఆదర్శవంతమైన బోధనల ద్వారా అత్యంత ప్రజ్ఞాపాటవాలు కలిగిన ఉపాధ్యాయులను తీర్చిదిద్దడంలో అధ్యాపకులందరూ విశేషంగా కృషిచేస్తారనీ, ఉపాధ్యాయ విద్యార్థులు కూడా బోధనా సిద్ధాంతాలను విద్యయొక్క పరమావధిని అర్థంచేసుకొని విద్యా లక్ష్యాలను సాధించేందుకు తమ జీవిత అనుభవాలను అన్వయించుకుంటూ ఆదర్శ ఉపాధ్యాయులుగా రూపొందుతారని ఆశిస్తూ...

**సంచాలకులు**

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ

అమరావతి, ఆంధ్రప్రదేశ్

# అధ్యాపకులకు సూచనలు....

ఉపాధ్యాయ విద్య పై రూపొందిన జాతీయ విద్య చట్రం – 2009 ఉపాధ్యాయ విద్య ప్రాధాన్యతను వివరిస్తూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలంటే ఉపాధ్యాయులను రూపొందిస్తున్న దశలోనే అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని సూచించింది. బాధ్యతాయుతమైన ఉపాధ్యాయులు ద్వారానే బాలల బాల్యానికి భరోసా ఇవ్వగలమని అలాంటి వారిని తయారుచేయడంలో ఉపాధ్యాయ శిక్షణ సంస్థలు నూతన దృక్పథంతో పనిచేయాలని తెలిపింది. అందులోని మౌలిక సూత్రాలను ఆధారంగా చేసుకుని ఈ పాఠ్యపుస్తకాలు రూపొందాయి. వీటిని అర్థవంతంగా ఉపయోగించడంలో అధ్యాపకులు కొన్ని మెళకువలు అనుసరించాలి.

- ఉపాధ్యాయ విద్య – జాతీయ విద్యా చట్రం – 2009 ని క్షుణ్ణంగా చదవాలి.
- ఆయా అంశాలకు చెంది విద్యాప్రణాళికలో పేర్కొన్న కీలక భావనలను వాటి తాత్వికతను అర్థంచేసుకోవాలి. (ఇందుకోసం సిలబస్‌లో పేర్కొన్న ముందుమాటలను పరిశీలించండి).
- జాతీయ విద్యా ప్రణాళిక చట్రం–2005లోని మౌలిక అంశాలయిన – జ్ఞాన నిర్మాణ విద్యా తత్వం – నిర్మాణాత్మక అభ్యసన సన్నివేశాల కల్పన మొదలైన భావనలను అర్థంచేసుకుని వాటిని ఉపాధ్యాయ విద్యకు మిళితంచేసి బోధన జరపాలి.
- ఆంధ్రప్రదేశ్ విద్యాప్రణాళికా పత్రం – 2010లో పేర్కొన్న 'పరస్పరాశ్రిత విద్యావిధానం' భావనను అధ్యాపకులు తమ తరగతిగది బోధనకు అన్వయించాలి.
- విద్యాహక్కుచట్టం – 2005 సూచించిన మార్గదర్శకాలను ఉపాధ్యాయవిద్యకు గల సంబంధాన్ని గుర్తించి బోధన జరపాలి.
- పాఠశాలలోని భావనల బోధనతోపాటుగా ఆయా సందర్భాలలో సూచించిన రచనలను తప్పనిసరిగా ఉపాధ్యాయుడు విద్యార్థులతో చదివించి చర్చించాలి.
- బోధనాంశాలకు అవసరమైన అనుబంధ అంశాలను చదివించి ఆయా విద్యావేత్తల దార్శినికతలు పేర్కొన్న విద్య తాత్వికతను పరమావధిని ఉపాధ్యాయ విద్యార్థులు గుర్తించేలా కృషిచేయాలి.
- పాఠశాల విద్య ద్వారా అమలవుతున్న విద్యాప్రణాళిక, పాఠ్యపుస్తకాలు క్షుణ్ణంగా పరిశీలించి బోధనా శాస్త్రానికి పాఠ్యపుస్తకంకు గల సంబంధాన్ని ఆవిష్కరింపజేయాలో ఉపాధ్యాయుడు విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించాలి.

- ఉపాధ్యాయ విద్యలోని ప్రతి బోధనాంశానికి తనదైన 'ఆత్మ' వుంటుంది. అధ్యాపకులు మూలసూత్రాలను పరిశీలించి విశ్లేషించుకోగలిగినపుడే దానిని గుర్తించగలరు. కాబట్టి అయా అంశాలకు చెందిన ఇతర రచనలు తప్పనిసరిగా చదవాలి. వాటిని ఉటంకిస్తూ ఉపాధ్యాయ విద్యార్థులను 'నిత్య అభ్యాసకులుగా' మారేందుకు శిక్షణనివ్వాలి.
- ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థుల స్వభావం, కుటుంబ నేపథ్యం, సామాజిక సందర్భం మొదలైనవన్నీ పరిగణనలోకి తీసుకొంటూ పాఠశాలను విశ్లేషించాలి.

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | పని విద్య - అర్థము - ప్రాధాన్యత | 1-22 |
| 2. | పనివిద్య-పనిని, విద్యతో సమైక్యపరచడంలోని వివిధ అంశాలు | 23-27 |
| 3. | పాఠశాల విద్యా ప్రణాళిక మరియు పని | 28-55 |
| 4. | పని మరియు విద్య - కొన్ని ప్రయోగాలు మరియు కృత్యాలు | 56-70 |
| 5. | మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పని మరియు విద్యల మధ్య సంబంధం | 71-86 |

# 1. పని మరియు విద్య

## విషయసూచిక (INDEX)


**కోర్సు ఉపోద్ఘాతం (Course Introduction)**

**కోర్సు లక్ష్యాలు (Course Objectives)**

**1.** **పని విద్య - అర్థము - ప్రాధాన్యత**
**(Work Education - Meaning - Importance)**

**1.1** **పని విద్య - పరిచయం అర్థం - ఉద్దేశ్యము**
**(Work Education - Meaning - Aim)**

1.1.1 పనివిద్య – అర్థం (Work Education - Meaning )

1.1.2 పనివిద్య – చారిత్రక నేపథ్యం (Historical Perspective)

1.1.3 పనివిద్య – ఉద్దేవ్యము – లక్ష్యాలు (Purpose and Objectives)

1.1.4 పనివిద్య – ఒక త్యావశ్యక పాఠ్యవిషయమే (Essential Curricular area)

1.1.5 పనివిద్య – ఆవశ్యకత (Work Education - Importance )

1.1.6 పనివిద్య – పరిధి (Work Education - Scope)

**1.2** **పనివిద్య - మహాత్మాగాంధీ ఆలోచనలు**

1.2.1 మానవజీవితం – గాంధీజీ దృక్పథం
(Work Education - Ideas of Mahathma Gandhi)

1.2.2 బేసిక్ విద్య – చారిత్రక నేపథ్యం

1.2.3 బేసిక్ విద్య – అర్థం – తాత్వికత

1.2.4 బేసిక్ విద్య – ముఖ్య లక్షణాలు

1.2.5 బేసిక్ విద్య – విద్యాప్రణాళిక

1.2.6 బేసిక్ విద్య – సుగుణాలు

**1.3 పిల్లల పని** Vs. **బాలకార్మికత (Childwork Vs. Child Labour)**

1.3.1 బాలకార్మికులు (Child Labour)

1.3.2 బాలలను వేదించడం లేదా బాలల పీడన

1.3.3 బాలలపని, బాలకార్మికత మద్య భేదాలు

1.3.4 బాలకార్మిక నిర్మూలనా మార్గాలు

**1.4 పనిని విద్యను వేర్వేరుగా చేయటం - దాని పర్యవసానాలు**
**(Sense of insolodation in work Eduction its implecations)**

**1.5 పనిని విద్యను సమైక్యపరచవలసిన ఆవశ్యత**
**(Need of Integration in work and Education)**

# 1. పని మరియు విద్య
## (Work and Education)

**"మేధోసంపత్తి మరియు శ్రమ వేర్వేరు కావు.**
**విద్య మానవ అనుభవాల సమ్మేళనము"**

**- మహాత్మాగాంధీజీ**

### కోర్సు ఉపోద్ఘాతం:

పని మరియు విద్య సంబంధాన్ని వివరించడమే ఈ కోర్సు ముఖ్య ఉద్దేశ్యం. విద్య యొక్క పాత్ర అమోఘమైనదిగా గుర్తించబడింది. కానీ దానితో సమ్మిళితమైన పనిఎక్కువ ప్రాధాన్యత సంతరించుకోలేదు. ఫలితంగా ఈ కోర్సులో పని మరియు విద్య మధ్యగల అవినాభావ సంబంధాన్ని వివరించడమైనది. శ్రమ విలువను గుర్తించడం, నైతిక విలువలు మరియు ఆచరణయోగ్యమైన అలవాట్లు శ్రమనైపుణ్యాలు, పనికి తగిన జ్ఞానం మొదలగునవి పనిభావనలో ఇమిడి ఉన్న కీలక అంశాలు. వీటి సముపార్జనయే విద్య.

పని, విద్యల మధ్య సకారాత్మక సంబంధాన్ని తెలియజేయడానికి ఈ కోర్సు దోహదపడుతుంది.

# 1. పని మరియు విద్య

## 1. పని మరియు విద్య – అర్థము – ప్రాధాన్యత (Work and Education - Meaning - Importance)

**మన విద్యావిధానంలో విప్లవం రావలసిన అవసరం వుంది. పని ద్వారా వివేచన పెంపొందించాలి. శ్రమ ద్వారా మేధస్సును ప్రబోధించాలి. నేనే కవినైతే చేతివేళ్ళ ప్రాముఖ్యతపై కవిత్వం రాస్తాను. 'మేధస్సే సర్వస్వం, కాళ్ళుచేతులు నిరర్థకం,' అని ఎలా భావిస్తారు? చేతులకు పనిపెట్టకఉండా కేవలం విద్యే సర్వస్వంగా భావించేవారు జీవితంలోని మాధుర్యాన్ని ఆస్వాదించలేరు.**

**– మహాత్మాగాంధీ**

### చర్చించు అంశాలు (Sub Topics of the Unit)

1.1 పని మరియు విద్య – అర్థము – ఉద్దేశ్యము

1.2 పని మరియు విద్యపై మహాత్మాగాంధీగారి ఆలోచనలు

1.3 పిల్లల పని (Child Worker) బాలకార్మికత (Childlabour)

1.4 పనిని మరియు విద్యను వేరువేరుగా పరిగణించడం – దాని ప్రభావాలు

1.5 పనిని మరియు విద్యను సమైక్యపరచవలసిన ఆవశ్యకత.

### యూనిట్ లక్ష్యాలు

ఈ యూనిట్ ద్వారా ఛాత్రోపాధ్యాయులలో పని మరియు విద్యతో ముడిపడిన జ్ఞానము, నైపుణ్యాలు, విలువలు, సకారాత్మక ధోరణులను పెంపొందించడం జరుగుతుంది.

పని మరియు విద్య కృత్యాలపై సరైన దిశానిర్దేశం చేయాలంటే ముందుగా పని మరియు విద్య లక్ష్యాలను స్పష్టంగా తెలుసుకోవాలి.

పని మరియు విద్య ద్వారా ఛాత్రోపాధ్యాయులు.....

- పని మరియు విద్య భావనలను, వాటి మధ్యగల అవినాభావ సంబంధాన్ని అవగాహన చేసుకుంటారు.
- పని మరియు విద్య ఉద్దేశ్యాన్ని గుర్తించి, పనిపట్ల సదభిప్రాయాన్ని, గౌరవాన్ని పెంపొందించుకుంటారు.

- మారుతున్న సమాజంలో పని మరియు విద్య మధ్య గల సంబంధం గురించి అర్థంచేసుకుంటారు.
- పని మరియు విద్యపై మహాత్మాగాంధీగారి ఆలోచనలు తెలుసుకుంటారు.
- పిల్లల పనికి, బాలకార్మికతకు గల వ్యత్యాసాలను గుర్తించగలుగుతారు.
- పనిని మరియు విద్యను వేరువేరుగా పరిగణించడం ద్వారా కలిగే ప్రభావాలను అవగాహన చేసుకుంటారు.
- పనిని మరియు విద్యను సమైక్యపరచవలసిన ఆవశ్యకతను తెలుసుకుంటారు.

## పరిచయం

ఛాత్రోపాధ్యాయ మిత్రులారా!

విద్య పరమావధి విద్యార్థి సంపూర్ణమూర్తిమత్వ వికాసం సాధించడమని మనందరికి తెలుసు. సమగ్రమూర్తిమత్వ వికాస సాధన అంటే ... జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక మరియు భావావేశరంగాలలో సమగ్రంగా వికాసం సాధించడమని అర్థం. జ్ఞానంతోపాటు, నైపుణ్యాలు, విలువలు, సకారాత్మక ధోరణులు పెంపొందించుకున్న విద్యార్థి వ్యక్తిగతంగాను, సామాజికపరంగాను ఉన్నతస్థాయిని చేరుకోగలుగుతారు.


సమాజంలోని వ్యక్తులందరూ సమగ్ర మూర్తిమత్వం సాధించి, ఉత్తమ పౌరులుగా ఎదిగిననాడు ఒక్కొరికోసం అందరు, అందరికోసం ఒక్కరు అనే భావనను ఆదర్శంగా తీసుకొని వ్యక్తి శ్రేయస్సుతోపాటు సంఘశ్రేయస్సుకూ పాటుపడతారు. ఆ సమాజం శాంతి సౌఖ్యాలతో, మంచి, మానవత్వ విలువలతో, నాణ్యత, నైపుణ్యాలతో అభివృద్ధిపథంలో పయనిస్తుంది.

అయితే నేటి మన విద్యావ్యవస్థ సమాజంలోని వ్యక్తులందర్నీ సమగ్ర మూర్తిమత్వం కలిగిన ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దడంలో సఫలీకృతంమైందని భావిస్తున్నారా? చర్చించండి.

లక్ష్యసాధనలో మన విద్యావ్యవస్థ కొంతమేరకు మాత్రమే సఫలీకృతమైందనే సమాధానం వస్తుంది కదూ!

కారణాలు విశ్లేషించండి.

క్రింది చిత్రాన్ని పరిశీలించండి




ఈ చిత్రాన్ని పరిశీలిస్తే సంపూర్ణ మూర్తిమత్వ వికాస సాధనకు పాఠ్యవిషయాల కంటే సహపాఠ్య విషయాలు ఎక్కువగా దోహదపడుతున్నాయని స్పష్టమౌతుంది కదా!

విద్యార్థి శారీరకంగా, మానసికంగా, బౌద్ధికంగా, సామాజికంగా, ఆర్థికంగా, భావోద్వేగపరంగా అన్ని రంగాల్లో సమగ్రంగా రాణిస్తేనే సంపూర్ణ వికాసం సాధించినట్లు భావిస్తాం. సంపూర్ణ వికాసం సాధించడానికి ఉపయుక్తమైన పాఠ్యవిషయాలకు – భాషలు, గణితం, పరిసరాల విజ్ఞానం లాంటి వాటిని మాత్రమే మూల్యాంకనం చేసి, మార్కులు ప్రాధాన్యతనిచ్చి ర్యాంకులు, గ్రేడులు నిర్ధారించి, విద్యార్థి ప్రగతిని అంచనావేయడం జరుగుతుంది. ఈ క్రమంలో విద్యార్థి ప్రజ్ఞను, జ్ఞానాన్ని మాత్రమే పెంపొందించే కార్యక్రమాన్ని చేపడుతున్నాం. తద్వారా విద్యార్థి కొంతమేరకే వికాసానికి బాటలు వేస్తున్నాం. మరి సంపూర్ణ వికాససాధన సంగతేమిటి? సంపూర్ణ వికాసానికి దోహదపడే పనివిద్య, కళావిద్య, ఆరోగ్యం, వ్యాయామవిద్య, విలువల విద్య, కంప్యూటర్ విద్య మొదలైన సహపాఠ్యాంశాలపై నామమాత్రపు శ్రద్ధకు కనబరుస్తున్నంతకాలం సంపూర్ణమూర్తిమత్వ వికాసం సాధించడం జరగదు.

విద్యావిధానం ఎలా వుండాలనే చర్చలో భాగంగా...

స్వాతంత్ర్యానికి పూర్వపు వార్ధా జాతీయ విద్యా కమీషన్ (1937) నుండి నేటి జాతీయ పాఠ్యప్రణాళి చట్రం–2005 మరియు ఆర్.టి.ఇ.–2009 వరకు అన్ని కమిటీలు, కమీషన్లు నివేదికలు సంపూర్ణ వికాసానికి దోహదపడే సహపాఠ్యాంశాలను విధిగా అన్ని విద్యాస్థాయిల్లో అమలుచేయాలని సూచించినప్పటికీ వాస్తవరూపందాల్చలేదు. అందుకే నేటి విద్యార్థులు జ్ఞానంతోపాటు అవసరమైన నైపుణ్యాలను, విలువలనూ, సాకారత్మక వైఖరులను పెంపొందించుకోలేకున్నారు. నేటి పౌరులు తమ విధులను, బాధ్యతలను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించలేకున్నారు. అశాంతి,

అలజడులతో విలువలు లేని జీవితాలను సాగదీస్తున్నారు. సామాజిక పరంగానేగాక, వ్యక్తిగతంగాకూడా సఫలీకృతులు కాలేక నిరాశానిస్పృహలలో బ్రతికేస్తున్నారు. సమాజంలో కనిపిస్తున్న అనేక అసాంఘీక, అవాంఛనీయ కార్యకలాపాలకు కారణభూతులౌతున్నారు. ఈ పరిస్థితి మారాలంటే సహపాఠ్యాంశాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి.

సహపాఠ్యాంశాలలో అతిముఖ్యమైన పనివిద్య గురించి ఎవరేమన్నారో ఒకసారి పరిశీలిద్దాం.

"విద్య మానవుని కృషి మీద, ఉత్పాదకతతో కూడిన పనిమీద రూపకల్పన జరగాలి!"

– వార్ధా జాతీయ విద్యా కమీషన్ (1937) – మహాత్మాగాంధీ

"విద్య అనేది జీవితానికి – ఉత్పాదకతతో ముడిపడియుండాలి, దీనిని పని అనుభవంగా మార్పుచేయాలి."

– భారతీయ విద్యా కమీషన్ (1966) – కొఠారీ

"పాఠశాలను సాంఘిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేటట్లు చేయాలి"

– జాతీయ విద్యా కమీషన్ (1968)

"పని అనుభవాన్ని S.U.P.W. గా మార్పుచేయాలి"

– ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటి (1977)

"పని అనుభవమనేది ఉద్దేశపూర్వకమైన అర్థవంతమైన మానవకృషి. ఇవి విద్యలో అంతర్భాంగమూ ఫలితంగా వస్తు రూపేణ, సేవ రూపేణ సమాజానికి అందుతాయి"

S.U.P.W. అనే భావాన్ని పని అనుభవంగా మార్పుచేయాలి.

– జాతీయ విద్యా కమీషన్ (1986)

"పని అనేది విద్యకు ఒక ఆయుధం వంటిది. దాన్ని పాఠ్యాంశాలు నేర్చుకోవడంలో వాడదగింది అని ప్రతిపాదించారు. పని విద్య బోధనలలోను పాఠ్యాంశాలలోను ప్రధానపాత్ర వహించి ఉందని ప్రతిపాదించింది."

– NCF–2005

"పిల్లల సమగ్ర అభివృద్ధికోసం పని విద్యకు ఒక ముఖ్యమైన సబ్జక్టుగా పాఠశాలవిద్యలో చేర్చారు. పాఠ్యాంశాలలో పనివిద్యను సమ్మిళితం చేయడం ద్వారా లేదా ప్రత్యేకంగా కూడా నేర్పించవచ్చు."

– RTE–2005

పై రెకమండేషన్స్‌ను పరిశీలించిన తర్వాత, సహపాఠ్య విషయాలను మరీ ముఖ్యంగా పని విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి బోధించడం ద్వారా.... ఉత్తమ పౌరుల రూపకల్పనకు పాటుపడాలని తెలుస్తుంది.

## 1.1 పనివిద్య – అర్థం – ప్రాధాన్యత

### 1.1.1 అర్థం (Meaning)

తెలిసిన వారిని ఎవరిని కలిసినా ఇప్పుడు ఏం చేస్తున్నారనిగానీ, మీ పిల్లలు ఏం చేస్తున్నారనిగానీ కుశలప్రశ్నలు అడగడం సర్వసాధారణం. అంటే... జీవించడానికి అవసరమైన ధనార్జన కోసం ఏం పని (work or job) చేస్తున్నారని తెలుసుకోవడమే అందులోని అంతరార్థం.

పని (work or job) చేయడం ద్వారా కలిగే ప్రయోజనం లేదా ఫలితం ఏమిటి అంటే ధనార్జన అని నిర్ద్వందంగా చెబుతారుకదూ! అందుకేనేమో కొందరు A job, something one a earn money అంటారు. పనికి ఫలితం ఉంటుందని మనందరికీ తెలిసిన విషయమే. అయితే మనం చేసే ప్రతీ పనీ ధనార్జన కోసమేనా? నిశితంగా పరిశీలిస్తే పనికి ఫలితం డబ్బు సంపాదన ఒక్కటే కాదని స్పష్టమవుతుంది.

'అమ్మ, ఇంటి ముందు కళ్ళాపుచల్లి ముగ్గులు పెడుతుంది. అదీ పనే కదా! మరి ఆ పనికి ఎంత డబ్బు ముడుతుంది. ఇక్కడ పని ఫలితమేంటి? సంస్కృతీ సాంప్రదాయాల్ని కొనసాగించడం మాత్రమే కాదు. ఇంటిని అందంగా అలంకరించడం, తద్వారా తనతోపాటు ఇంటిల్లపాదీ ఆనందానుభూతిని పొందడం ఒక ఫలితమైతే, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణలు ఇతర విషయాలు.

అదే పనిని పనిమనిషి చేస్తే .... ఫలితం ఏమౌతుంది.

పనిని మీరైతే ఏ విధంగా నిర్వరిస్తారు.....

క్రింది నిర్వచనాలను పరిశీలించండి.

'ఏదేని ఉత్పత్తి చేయడానికి చేసే శారీరక లేదా మానసిక కృషి లేదా కృత్యమును పని అంటారు.'

'కృషితో ఉత్పత్తి చేయడం లేదా సృష్టించుకోడమే పని.'

'ఒక ఫలితాన్ని ఆశించి, శారీరకంగా లేదా మానసికంగా చేసే ఏ కృత్యం (activity) / కార్యక్రమం (programme) / ప్రయత్నం (trail), కృషి (effort) ని పనిగా భావించవచ్చు.'

'ఉత్పత్తితో ముడిపడివున్న లేదా అనుభవాన్ని కలిగించేది ఏదైనా పనే'

వ్యక్తిలోని అంతర్గత శక్తులను వెలికితీసేది విద్య అయితే వ్యక్తిలో దాగివున్న కృత్యానుభవ శక్తులను వెలువరింపజేసేది **పనివిద్య** అవుతుంది.

జ్ఞానము, నైపుణ్యాలు, విలువలు, అవగాహన మొదలగునవి సాధించడానికి సమాజోపయోగ్యమైన వస్తు, సేవలను సృష్టించడానికి దోహదపడే అభ్యసన ప్రక్రియలో అంతర్భాగమైన ప్రాయోజిత శ్రమనే 'పనివిద్య' గా అభివర్ణించవచ్చు.

పనివిద్య వ్యక్తి అవసరాలకు సంబంధించిన కింది అంశాలతో ముడిపడివుంటుంది.

- ఆరోగ్య పరిశుభ్రత, ఆహారం, దుస్తులు మొదలైనవి.
- కుటుంబ సభ్యునిగా ఇంటిలో నిర్వహించాల్సిన బాధ్యతలు – గృహ యాజమాన్యం.
- తరగతి కృత్యాలు, బడిబయట పాఠశాల అనుబంధ కృత్యాలు.
- నిస్వార్థ సంఘసేవా కార్యక్రమాలు.
- సాంస్కృతిక, వినోద సంబంధ కృత్యాలు.
- సమాజానికి ఉపయోగపడే ఉత్పత్తుల కోసం వృత్తుల అభివృద్ధి అవకాశాలు
- పాఠ్య, సహపాఠ్య విషయాలకు చెందిన అభ్యసనానుభవ కృత్యాలు.

***సహపాఠ్యాంశాలు, పాఠ్యప్రణాళిక పుస్తకంలో పేజి 115 టైపు చేయాలి***

### 1.1.2 చారిత్రక నేపథ్యం

కొన్ని దశాబ్దాలుగా శ్రమ / పనిని విద్యలో అంతర్భాగంగా చేయాలనే నూతన దృక్పథం తెలుగులోకి వచ్చింది. శ్రమవిలువను ప్రతి ఒక్కరు గుర్తించాలనే నినాధం ఊపందుకుంది. శ్రామిక వర్గం, మేథోవర్గం అనే భేదభావం లేకుండా పనిని విద్యావ్యవస్థలో అంతర్భాగం చేసి, వ్యవస్థకు నూతన ఉత్తేజాన్ని, నూతన రూపాన్ని తీసుకురావాలనే వాదన ప్రాధాన్యత సంతరించుకుంది.

విద్యార్థులు తమ తమ శక్తియుక్తులకు అనుకూలంగా వైఖరులు, అభిరుచులు పెంపొందించుకుని సర్వస్వతంత్రులుగా, సమాజోద్ధారకులుగా మారడానికి పని విద్య దోహదపడుతుంది.

కాబట్టి విద్యార్థులలో సంపూర్ణ మూర్తిమత్వం సాధించడానికి వివిధ కమిటీలు ఇచ్చిన నివేదికల ఆధారంగా శ్రమను విద్యతో అనుసంధానించడం ద్వారా ఉత్పత్తికి ముడిపెట్టి విద్యార్థిని ఒక సర్వస్వతంత్ర, ఉత్పాదక పౌరునిగా తీర్చిదిద్దడమే పనివిద్య లక్ష్యం.

పని విద్యాను క్రాఫ్ట్ విద్య, పని అనుభవం, సామాజికోపయోగ ఉత్పాదక పని(SUPW) అని వివిధ కాలాల్లో, వివిధ పేర్లతో పిలిచినా భావం ఒక్కటే.

కానీ ఈ పని అనుభవం అనే పదాన్ని ఇటీవల జాతీయ విద్యాప్రాణళిక చట్రం–2000, 'పని విద్య'గా మార్పుచేస్తూ ఒక సమగ్ర రూపాన్ని దీనికి ప్రసాదించింది. NCF-2005, RTE-2009, SCF-2011 లలో పని విద్యగానే పిలవడం జరిగింది.

### 1.1.3 పని విద్య – భావన

సామాజికోపయోగ వస్తు, సేవల ఉత్పత్తి పనివిద్య ముఖ్యలక్ష్యం. 'అభ్యసిస్తూ ఆర్జించే ' (earn while yearn learn) అనే విధానాన్ని (policy) అమలుచేస్తే మాధ్యమిక తరగతుల విద్యార్థులు ఉత్పాదక కార్యక్రమాల్లో ఐచ్ఛికంగా (అవధానముతోIntensive) శ్రద్ధగా పాల్గొంటారు. స్థానిక సమాజాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని సమాజ సేవాకార్యక్రమాలకు తగిన ప్రాముఖ్యత ఇవ్వాలి.

### పని విద్య – లక్ష్యాలు (Objectives of work Education)

పనివిద్య కృత్యాలకు మార్గదర్శకత్వం కలిగించాలంటే ముందుగా పనివిద్య లక్ష్యాలపై అవగాహన కలిగివుండడం అత్యావశ్యకం.

**1. జ్ఞానాత్మక రంగం (Congnetive Domain )**

- పని విద్య పిల్లల అవసరాలు, అభిరుచులు, వైఖరులకు అనుగుణంగా వుండి వారి ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, దుస్తులు, వసతి, వినోదం మరియు సమాజసేవ మొదలగు అంశాలకు చెందిన జ్ఞానం, అవగాహన పెంపొందించాలి.
- సమాజోపయోగిత ఉత్పత్తి కారణాలతో పరిచయం కల్పిస్తుంది.
- పిల్లలు ముడిపదార్థాల గురించి, ఉత్పత్తి యోగ్యసాధనాల గురించి తెలుసుకుంటారు.
- పిల్లలు శ్రమతో ముడిపడిన శ్రమైక శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకుంటారు.

- ప్రణాళిక మరియు – అమలు ఉత్పత్తిలో ఎలా కీలక కారకాలుగా పరిణమిస్తాయో అవగాహన చేసుకుంటారు.
- సాంకేతికంగా అభివృద్ధి చెందిన సమాజం యొక్క ఉత్పాదక ప్రక్రియలు మరియు నైపుణ్యాల అవగాహన పెంపొందించుకుంటారు.

**2. మానసిక చలనాత్మకరంగం (Psychotomotor Domain)**

- పనివిద్య విద్యార్థులలో ఉత్పాదకతకు ఉపకరించే పరికరాలు, ముడిపదార్థాలు, ఎంపిక, సేకరణ, నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించుకుంటారు.
- ఉత్పత్తి మరియు సేవల సందర్భంగా ఎదురయ్యే సమస్యల్ని పరిష్కరించుకొనే నైపుణ్యాలను పొందుతారు.
- అధిక ఉత్పత్తి సాధనకు కావలసిన నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి.
- నూతన పద్ధతులు మరియు కొంగొత్త ముడిపదార్థాలు సృజనాత్మకంగా ఉపయోగించగలుగుతారు.

**3. భావావేశ రంగం (Affective Domain)**

- విద్యార్థులలో పని పట్ల గౌరవాన్ని మరియు శ్రామికులపట్ల సదభిప్రాయాన్ని పెంపొందిస్తుంది.
- స్వీయ స్వావలంబన, సహాయ సహకారాలు, జట్టుపని, అకుంటితదీక్ష, ఓర్పు మొదలైన సమాజాయోగ విలువలు (పెంపొందిస్తుంది) వృద్ధిపరుస్తుంది.
- క్రమశిక్షణ, సమయపాలన, నిజాయితీ, ప్రేమ, అంకితభావం మొదలగు శ్రమ విలువలను పెంపొందిస్తుంది.
- ఆత్మవిశ్వాసం, గౌరవం తొణికిసలాడేటట్లు అవగాహన పెంచుతుంది.
- సమాజోపయోగ శ్రమపై విశ్వాసం, గౌరవం ఇనుమడింపజేస్తుంది.

**పనివిద్య ఒక అత్యావశ్యక పాఠ్యవిషయమే**
**(Work Education - An Essential Curricuar Area)**

జాతీయ విద్యావిధానం – 1986 చాలా స్పష్టంగా పనివిద్యను ఒక అత్యావశ్యక పాఠ్యవిషయంగా పరిగణించి, అన్ని విద్యాస్థాయిలలో ప్రవేశపెట్టి, అమలుపరచాలని సూచించింది. కాలానుగుణంగా దశలవారీగా (graded), శ్రేణీకృతంగా పాఠశాల విద్యలో ప్రవేశపెట్టాలి.

మాధ్యమిక స్థాయిలో ప్రయోగవిద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్వ వృత్తివిద్య కృత్యాలు అమలుచేస్తే, 10వ తరగతి లేదా +2 స్థాయిలో చదివే వృత్తివిద్యా కోర్సులకు పునాది వేసినట్లవుతుంది. శ్రమగౌరవం, శ్రామికశక్తి, స్వావలంబన, సహాయసహకారాలు, అకుంఠితదీక్ష మొదలగు అమూల్యమైన విలువల సాధన పనివిద్య ఆశయం కావాలంది. ఆధునికతతో కూడిన శ్రమశక్తి పనివిద్య విలక్షణ అంశంగా రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించింది. ముడిపదార్థాలకు ఆధునికత మరియు శాస్త్రీయత మేళవించి ఉత్పత్తి చేయడమే పనివిద్య అభిమతం కావాలని అభిప్రాయం వ్యక్తం చేసింది.

.....................

......................

..........................

Translate into Telugu

పనివిద్య (సహపాఠ్యాంశానికి) అంతిమ పరీక్ష లేకపోయినప్పటికీ, పనివిద్య కృత్యాలలో కనీస ప్రగతి సాధిస్తేనే ప్రమోషన్ / పాస్ చేయాలి. పాఠ్యవిషయాలతో సంబంధం పెట్టకుండా ఈ నియమాన్ని పాటించాలి. (ప్రమోషన్ రూల్స్‌లో మార్పులు చేయాలి.). కనీసం ప్రగతి సాదించని వారిని కనీసం 1 సంవత్సరంపాటు నిలుపుదల చేయాలి.

ప్రాథమిక స్థాయిలో పరిసరాల విజ్ఞానానికి, సరైన రీతిలో పనివిద్యకు అనుసందానిస్తే ప్రయోగాలను ప్రోత్సహించవచ్చు. తద్వారా ప్రయోగాలకు చెందిన పదార్థాలు, పరికరాలు మరియు మెళకువలు బాగా పరిచయమవుతాయి.

## 1.2 పనివిద్యపై మహాత్మాగాంధీ గారి ఆలోచనలు

### (Ideas of Mahatma Gandhi on work Education)

"మేధాసంపత్తి మరియు శ్రమ వేర్వేరుకావు.
విద్య మానవ అనుభవాల సమ్మేళనం."

**- గాంధీజీ**

**ఉపోద్ఘాతం:**

మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ ఓ ఋషిలా, ఓ ప్రవక్తలా భారత సమాజానికి సత్యాహింసల ఔన్నత్యాన్ని చవిచూపించాడు, మార్గదర్శకుడై చక్కని బాటలు వేసాడు. ఎన్నో సేవలు చేసాడు. శత్రువులను కూడా తన భావజాలంతో జయించాడు. బానిస సంకెళ్ళను దాస్య శ్రుంకలాలను (Chainsd of slavery) చేధించాడు. మహాత్ముడై మనందరి మన్నలను పొందాడు.

అందుకే భారతదేశ జాతిపితగా మనసున కొలువై నిలిచాడు. మన్న దేశానికి అన్నివిధాల అనువైన చక్కని విద్యావిధానం  నయీతాలిం (Basic education) ను అందించాడు.

## మానవ జీవితం - గాంధీజీ దృక్పథం (Gandhiji's view of life)

మానవ జీవితంపై గాంధీజీ దృక్పథం ఆధ్యాత్మకమైంది. మానవ జీవితంలో సత్యం మరియు అహింస అత్యంత కీలకమైనవి.  సత్యసంధత ప్రతిమతం యొక్క ఆయువుపట్టు. సత్యానికి ప్రతిరూపం దేవుడు. 'సత్యాన్ని ఆచరిస్తే దేవుని పూజించినట్లే అనేది ఆయన అభిప్రాయం.

అహింస జీవితపరమావధి మరియు గమ్యం. సత్యం, అహింసలు ఒకే నాణెము యొక్క బొమ్మబొరుసులని ఆయన అభివర్ణించాడు. ఇంతేకాక మనిషి స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, ప్రేమ, శాంతి, సత్యం, అహింస మొదలగు విలువలతో కూడిన సర్వోదయ సమాజంలో భాగస్వామి అయినప్పుడు అతని జీవితం సార్థకమౌతుందని ప్రవచించాడు. కర్మయోగంతోనే జ్ఞానయోగం పరిపూర్ణత పొందుతుందని భావించాడు. విద్య కేవలం మేధస్సును నింపే భాండాగారంగా కాక, శారీరక, మానసిక, ఆధ్యాత్మక ప్రజ్ఞాపాటవాలను, నైపుణ్యాలను, స్వీయనియంత్రణలను కలిగించే ఒక మహత్తర సాధనంగా ఆయన అభిప్రాయపడ్డారు.

## బేసిక్ విద్య-చారిత్రక నేపథ్యం (Historical background of Basic Education)

గాంధీజీ 'విద్య' పై తన భావజాలిన్ని, ప్రతిపాదనలను మొదట 'హరిజన్' పత్రిలో వార్ధాలో 1937 సంవత్సరంలో జరిగిన ఒక సమావేశంలో తన విద్యా విధానానికి వెలిబుచ్చాడు. బేసిక్ విద్యగా నామకరణం చేశాడు.

## బేసిక్ విద్య-అర్థం తాత్వికత (Meaning and Philosophy of Basic Education)

'బేసిక్' అనేది పదం 'బేస్' (పునాది) అనే ఆంగ్లపదం నుండి గ్రహించబడింది. బలమైన పునాది లేనిదే భావన నిర్మాణం సాధ్యంకాదు. అదే విధంగా విద్య అనే మహత్తర భవనానికి బలమైన పునాది అవసరమని భావించాడు. బేసిక్ విద్య మానవుని అవసరాలతో ముడిపడి వుంటుంది. గాంధీజీ ఒక ఆచరణావాది. ఆయన వ్యావహారికి సత్తావాదాన్ని (Pragmetation) బలపరచిన జాన్‌డ్యూయీ, కార్ల్‌మార్క్స్, ఏంగెల్స్ కోవకు చెందినవాడు.

గాంధీజీ తన విద్యావిధానంలో ఒక నూతన సమాజాన్ని నిర్మించమని అభిలషిస్తాడు. ఆ నూతన సమాజంలో సత్యం, అహింస లాంటి మహత్తర విలువలతోపాటు విద్యార్థి తన దైనందిన

జీవితాన్ని ఆనందంగా మలచుకోవడానికి ఏదో ఒక హస్తకళ (Handcraft) / చేతివృత్తులలో నిష్ణాతుడు కావాలని ఆయన కలగన్నాడు.

## బేసిక్ విద్య – ముఖ్యలక్షణాలు (Main features of Basic Education)

**ఉచిత నిర్బంధ విద్య** (Free and Compulsory Education):

7 నుండి 14 సంవత్సరాల బాలబాలికలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాలి. ఇది బాలం పరిసరాలతో అవినాభావ సంబంధం కలిగివుండాలి.

**హస్తకళ / చేతివృత్తి ద్వారా విద్య** (Education through Craft):

ఉత్పాదక పని లేదా హస్తకళ ద్వారా విద్యాబోధన జరగాలనేదే బేసిక్ విద్యలోని మౌళిక భావన. విద్య ఒక ఉత్పత్తి సాధనంగా వుండాలి.

1937లో జరిగిన వార్ధా సమావేశంలో డా. జాకీర్ హుస్సేన్ నేతృత్వంలో బేసిక్ విద్య తీరుతెన్నులు, విద్యాప్రణాళిక మొదలగు విషయాలపై ఒక కమిటి ఏర్పాటైంది. ఆ కమిటి కొన్ని అమూల్యమైన అభిప్రాయాలను వెలిబుచ్చింది. అవి:

- బిడ్డ స్వభావానికి భిన్నంగా బోధనాభ్యసన కృత్యాల్లో పాల్గొనడం వలన కలిగే మానసిక ఒత్తిడి నుండి విముక్తి కలిగించడమే బేసిక్ విద్య పరమావధి.
- విద్యను పనితో అనుసంధానించడం ద్వారా ఉన్నత, నిమ్మ బేదభావాలు, అసూయా ద్వేషాలు శ్రామిక – పండిత బేధభావం దూరమౌతాయి. సమన్యాయం సమదృష్టి నయీతాలిం విశిష్ట లక్షణాలు.
- బేసిక్ విద్య వ్యక్తి ఆర్థిక పరిపుష్టికి ఇతోధికంగా దోహదపడుతుంది. తమ విరామకాలాన్ని సద్వినియోగం చేసుకోవడానికి, ఉత్పత్తిని ఇనుమడింపజేయడానికి అన్ని విధాల యోగ్యమైనది.
- హస్తకళను విద్యావిషయాలతో అనుసంధానపరచడం ద్వారా జీవితావసర జ్ఞానసముపార్జన సరళంగా, సత్వరం పూర్తవుతుంది.

Self Supporting

హస్తకళలు విద్యార్థికి పంచేంద్రియ శిక్షణ ఇస్తాయి. కేవలం మేధస్సుకు పని కల్పించడమే విద్యకాదు. శ్రమ – మేధస్సు యొక్క అపూర్వ సంగమమే 'ఉత్తమ విద్య' అని గాంధీ విశ్వసించారు.

కమిటీ రిపోర్ట్ మాతృభాష ద్వారా విద్యాబోధన జరిగినప్పుడు విద్యకు బలమైన పునాది ఏర్పడుతుందని అభిప్రాయపడింది.

- ఆదర్శ పౌరసత్వానికి (Ideal of citizenship) బేసిక్ విద్య / నయీతాలిం శిక్షణ ఇస్తుంది. పౌర హక్కులు, విధులకు సంబంధించి శిక్షణ ఇవ్వబడుతుంది. తద్వారా ప్రతివ్యక్తీ ఆదర్శపౌరుడుగా ఎదిగి తన సమస్యలను తానే పరిష్కరించుకొనే శక్తిసామర్థ్యాలను పొందుతారు.
- విద్యార్థి పరసరాలు, అభిరుచులు, వైఖరుల ఆధారంగా స్వేచ్ఛాయుత విద్యాప్రణాళిక రూపుదిద్దబడాలి. ఈ ప్రణాళిక ఆధారంగా విద్యాభ్యాసం చేసినప్పుడు సంపూర్ణంగా లక్ష్యాల సాధన సాధ్యపడుతుంది.

**బేసిక్ విద్య – సుగుణాలు (Metrics of Basic Education)**

- పేద దేశాలకు బేసిక్ విద్య వరం లాంటిది.
- పనివిలువ, పనిగౌరవం అనే భావనలను పెంపొందిస్తుంది.
- తరగతి అంతరాలు, సామాజిక రుగ్మతలు, సామాజిక బేధభావాలకు చోటులేకుండా చేసి, దేశ సమైఖ్యతకు పాటుపడుతుంది.
- కృత్యాధార, విద్యార్థి (పరివేష్టిత) కేంద్రీకృత విద్యను బలపరుస్తుంది. ఫలితంగా తరగతి బోధన చురుకుగా, సమయోచితంగా, ఉత్పత్తి కేంద్రంగా జరుగుతుంది.
- బేసిక్ విద్య ద్వారా విద్యార్థుల్లో పరస్పర సహకారం, సమన్వయం, అవగాహన పెంపొందించుకోవచ్చు.
- మాతృభాషకు సమయోచితస్థానం కల్పించబడుతుంది.
- సామాజిక మరియు నైతిక విలువల స్థాపనకు అవసరమైన శిక్షణనిస్తుంది.
- పేద, ధనిక; శ్రామిక–పండిత; అక్షరాస్యులు–నిరక్షరాస్యులు అనే బేదభావాలకు తావులేని సమసమాజ స్థాపనకు దోహదపడుతుంది.
- కృత్యాధారబోధనకు ఇతోధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఉత్పత్తిలో మమేకం కావడం ద్వారా విద్యార్థి తన విద్యను అభ్యసిస్తాడు. విద్యతోపాటు ఏదైనా ఒక హస్తకళలో ప్రావీణ్యం సాధిస్తాను.

## పిల్లల పని Vs బాలకార్మికత (Main features of Basic Education)

బాలల పని (chid work) బాలకార్మికత (child labour) సాధారణ దృష్టితో చూస్తే ఒకే అర్థం స్ఫురిస్తుంది కదూ! కానీ నిశితంగా పరిశీలిస్తే రెండూ భిన్నమైన భావనలు. ఈ సందర్భంలో అసలు పని అంటే ఏమిటో ఒకసారి గుర్తుచేసుకోవాల్సిన అవసరం వుంది. ఫలితాన్ని ఆశించి శారీరకంగా లేదా మానసికంగా చేసే కృత్యాన్ని పనిగా నిర్వచించుకున్నాం కదా! పిల్లల పనిలోను మరియు బాలకార్మికతలోను పని వుంది. బాలలూ ఉన్నారు. రెండు సందర్భాల్లోనూ శారీరకంగా లేదా మానసికంగా చేసే కృత్యమూ కనిపిస్తుంది. మరి రెండు భావనల్లోని భేదం ఏమిటి?

అంతర్జాతీయ కార్మిక సంఘం అభిప్రాయంలో "బాలల సుకుమార బాల్యాన్ని హరించేది బాలకార్మికత, బాలల శక్తియుక్తులను మొగ్గలోనే తుంచివేసి యాంత్రిక జీవితానికి అలవాటుపడేలా చేసి భౌతికంగా మానసికంగా, సామాజికంగా క్రుంగిపోయేట్లు చేసేది బాలకార్మికత" బాలల భవిష్యత్తుకు, బాలల హక్కులకు హానికలగించే పనిలో నిమగ్నం అయితే దానిని బాలకార్మికతగా భావించాలని అర్థమైంది కదూ! దీనికి వ్యతిరేక దిశలో ఆలోచిస్తే... అంటే బాలల భవిష్యత్తుకు సహకరించే మరియు బాలల హక్కులను పరిరక్షించేలా పనులలో బాలలను భాగస్వాములను చేస్తే అది బాలల పనిగా పరిగణించవచ్చు.

బాలలు పాల్గొనే పనులను ఉదహరిస్తూ సవివరంగా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బాల్యాన్ని అనుభవించడానికి, చదువులు కొనసాగించడానికి అవరోధం కలుగుతుంది. కుటుంబంలో సభ్యులుగా, బాధ్యతగా, కుటుంబ అవసరాలను పనులుచేస్తే అవి బాలల పనులుగా భావించవచ్చు. చిన్న పిల్లల సంరక్షణ, నీరు తీసుకురావడం, భోజనం తయారీలో సహకరించడం వ్యవసాయం లేదా కులవృత్తులలో పాల్గొనడం, మొదలైనవన్నీ బాలల పనులే కదా! ఎలాంటి ఫలాపేక్ష లేకుండా, అనందంగా ఈ పనుల్లో పాల్గొంటారు.

### 1.1.4 బాల కార్మికులు

బాల్యాన్ని అనుభవించడానికి ఆటంకం కల్పించే ఏ పనిని పిల్లలు చేసినా వారిని బాలకార్మికులుగా పరిగణిస్తారు. ఈ పని వల్ల పిల్లలు ఆటలకు దూరం కావచ్చు. విద్యకు పూర్తిగా దూరం కావచ్చు. పాఠశాలకు రావడమనేది ఆలస్యం కావచ్చు. ఇంటి దగ్గర నేర్చుకోలేకపోవచ్చు. ఇది వారి శారీరక, మానసిక అభివృద్ధిని నిరోధిస్తుంది. బాలలలను తరచుగా బాల్యం, సామర్థ్యాలు, గౌరవం నుంచి దూరం చేసి వారి శారీరక, మానసిక, వికాసాలకు హానికలిగించే పనిని 'బాలకార్మిక వ్యవస్థ'గా అంతర్జాతీయ బాలకార్మిక సంస్థ నిర్వచించింది. పేదరికం, మంచి పాఠశాలలు అందరికి

అందుబాటులో లేకపోవడం. కుటుంబ ఆదాయానికి పిల్లలు ఆసరాగా ఉండటం మొదలైనవి బాలకార్మిక వ్యవస్థకు ప్రధాన కారణాలు.

భారతదేశంలో వెట్టిచాకిరి రద్దుచట్టం (1977) బాలకార్మిక నిరోధం, క్రమబద్ధీకరణ చట్టం (1986) మొదలైన వాటిని తీసుకురావడం జరిగింది. ఈ చట్టాలు ఉన్నప్పటికి భారతదేశ జనాభా లెక్కలు 2011 ప్రకారం 5 నుంచి 14 సంవత్సరాల మొత్తం పిల్లలు 25.96 కోట్లు మిలియన్లు అయితే అందులో 43.5 లక్షల బాలకార్మికులు ఉన్నారు. "యునిసెఫ్" ప్రకారం 60% బాలకార్మికులు వ్యవసాయ రంగంలో ఉన్నారు. 'ఐక్యరాజ్యసమితి, ఆహారం – వ్యవసాయం సంస్థ' ప్రకారం 70% మంది వ్యవసాయం, పునరావాస కార్యక్రమాలలో ఉన్నారని తెలుపుతున్నారు.

**సీజనల్ బాలకార్మికులు:** పిల్లలు ఎల్లప్పుడు పనిచేయడం కాకుండా సంవత్సరంలో కొంత కాలమే పనిచేస్తారు. సాధారణంగా వ్యవసాయపు పనులు ఎక్కువగా ఉన్నప్పుడు బడి మానేసి ఆ పనిని చేస్తారు. ఇది వారు నివసించే చోట లేదా ఇతర ప్రాంతాలల్లో కావచ్చు.

**వెట్టిచాకిరి:** పిల్లలచేత బలవంతంగా పనిచేయుటకు వారితో లేదా వారి తల్లిదండ్రులతో మౌఖిక లేదా రాతపోర్వక ఒప్పందం కుదుర్చుకని పనిచేయించడాన్ని వెట్టిచాకిరి వ్యవస్థ అంటారు. సాధారణంగా పిల్లల తల్లిదండ్రులు తీసుకున్న నామమాత్రపు అప్పుకు ప్రతిఫలితంగా వెట్టిచాకిరిని చేయించుకుంటారు. వీరిచే ఎక్కువ గంటలు పనిచేయిస్తారు. పనికి తగిన ప్రతిఫలాన్ని ఇవ్వరు. వీరు పనిచేసే పరిసరాలు ఎక్కువ భాగం ఆరోగ్యానికి హాని కలిగించేవిగా ఉంటాయి.

భారతదేశంలో బాలకార్మిక వ్యవస్థ ముఖ్యంగా హానికరమైన డైమండ్ పరిశ్రమలలో, టపాసుల తయారీలో, సిల్క్ తయారీలో, జంపకానల తయారీలో, గనుల పరిశ్రమలోను, ఇవేకాక పత్తి ఏరడం, ఇంటి పనులు చేయడం మొదలైన వాటిలో ఉన్నారు. భారతదేశంలో పదకొండు మందిలో ఒకరు పాఠశాలలో ఉండవలసిన వయసులో పాఠశాలలో కాక పనిలో ఉంటున్నారు. బాలకార్మిక వ్యవస్థలో ముస్లింలు ఎక్కువ భాగం ఉన్నారు. వీరి తరువాత షెడ్యూలు తెగలు (ST), తదుపరి హరిజనులు (SC) ఉన్నారు. నేటికి కూడా బాల కార్మిక వ్యవస్థ చాలామందికి విద్యను దూరం చేస్తుంది.

### 1.1.5 పిల్లల దుర్వినియోగం (Child Abuse)

పిల్లలను శారీరకంగా, మానసికంగా, లైంగికపరంగా వారి తల్లిదండ్రులుగాని, సంరక్షులుగాని, ఇతరులు గాని దుర్వినియోగ పరచడం లేదా వారి పట్ల అశ్రద్ధ కనబరచడాన్నే పిల్లల దుర్వినియోగం అంటారు.

**బాలల దుర్వినియోగంలోని రకాలు**

**1. శారీరకంగా దుర్వినియోగం చేయడం:**తల్లిదండ్రులుగాని సంరక్షులుగాని వారి పిల్లలను శారీరకంగా దండించడం ద్వారా వారికి కావలసిన పనిని చేయించుకుంటారు. అలాగే పిల్లలు బడికి పోనని మారాం చేసినప్పుడుగాని, ఇంటి పని చేసినప్పుడుగాని, అల్లరి చేసినప్పుడుగాని పిల్లలను తీవ్రంగా దండించే తల్లిదండ్రులు నేటికి ఉన్నారు. తల్లిదండ్రులు కొంతమంది మా పిల్లలు మా ఇష్టమని అలాగే వారి బాగుకోసం కొడుతున్నామని వాదిస్తుంటారు. శారీరక దండన రద్దు చేసినప్పటికి ఇంకా ఇండ్లలో, బడులలో ఇంకా ఇది జరుగుతూనే ఉన్నది.

**2. లైంగిక వేధింపు:** బాలలను లైంగికంగా ఉపయోగించుకోవడానికై ఒత్తిడి చేయడమే లైంగిక వేధింపు కొన్ని సందర్భాలలో మరీ చిన్న పిల్లలకు వారు లైంగిక వేధింపుకు గురి అవుతున్నామనే విషయం కూడా తెలియకపోవచ్చు. లైంగిక వేధింపులలో బాలల సైగల ద్వారా కాని, మరొక రకంగా గాని లైంగిక ప్రేరణ కల్పించడం, వారి లైంగిక అవయాలను చూడడం, వారితొ లైంగిక కార్యక్రమాలలో పాల్గొనడం, అశ్లీల చిత్రాలు తీయడం మొదలైనవి ఉన్నాయి.

లైంగికంగా దుర్వినియోగానికి గురికాబడిన ఆడపిల్లలకు చిన్న వయసులోనే గర్భందాల్చుతారు. కొన్ని సందర్భాలలో ఇది వారి ప్రాణానికి హాని కలగవచ్చు. లేదా పుట్టిన శిశువు కూడా అనారోగ్యంగా జన్మించవచ్చు.

**3. మానసిక వేధింపు:** పిల్లల మనసును సూటిపోటీ మాటలతోగాని మరొకరంగాగాని నొప్పించడమే మానసిక వేధింపు కుటుంబసభ్యులు పిల్లలను అనవసరంగా ఒకరితో నొకరిని అదేపనిగా పోల్చి తిట్టడం, అవహేళన చేయడం, లక్ష్యాన్ని నిర్థారించడం దానిని చేరుకోవాలని ఒత్తిడి చేయడం మొదలైన వాటి వలన పిల్లలు మానసిక వేదనకు గురిఅవుతారు. ఇలాంటిని ఇంటిలోనే కాక బడులలో కూడా జరుగుచున్నవి.

వీటిలో బాలలు ఇష్టపూర్వకంగా, బాధ్యతగా పాల్గొనడం వలన ప్రేమ, వాత్సల్యం, అభిమానం, సహకారం, సమన్వయం లాంటి విలువలు కూడా పెంపొందించబడతాయి. భవిష్యత్తుకు అవసరమైన పని అనుభవ నైపుణ్యాలు అవుతాయి. అంతేగాక శారీరక, మానసిక, సామాజిక వికాసం పొందుతారు.

బాల్యాన్ని హరించే, చదువుకు ఆటంకం కలిగించే వేతనం కోసం రోజులో ఎక్కువ సమయాన్ని వెచ్చించే పనులను బాలకార్మిక పనులుగా భావించవచ్చు. వేతనంతో చేసే పనులు, టపాసుల ఫ్యాక్టరీలు, రసాయన పదార్థాలు వాడే పరిశ్రమలు గనులు, గాజు, పింగాణి పరిశ్రమలు

మొదలైన ప్రదేశాల్లో ప్రమాదకర పనుల్లో పనిచేయడం బాలకార్మికత ఔతుంది. బాలలు అయిష్టంగా, యాంత్రికంగా ఈ పనుల్లో పాల్గొంటారు.

ఛాత్రోపాధ్యాయ మిత్రులారా! బాలల పనికి బాలకార్మికతకు గల భేదాలను సూచిస్తూ పిల్లలు చేయదగిన పనులకు చేయకూడని పనులతో ఒక పట్టికను రూపొందించండి.

ఒక కుటుంబంలో ఒక అబ్బాయి, ఒక అమ్మాయి వున్నారు. అబ్బాయిని బాగా చదివించాలని పైచదువులకు పంపారు. ఆర్థిక భారమనో, ఊర్లోనే హైస్కూల్ లేదనో, బయటకు పంపడానికి భద్రత లేదనో, 11 సంవత్సరాల అమ్మాయిని చదువు మానిపించారు. కుటుంబం నిర్వహించే కులవృత్తి పనిలో పెట్టారు.

ఈ సన్నివేశంలో అమ్మాయిని బాలకార్మికురాలుగా భావించవచ్చా? పనులలో లింగవివక్షకు అవకాశముందంటున్నారా? చర్చించండి.

### మూల్యాంకనం

1. బాలలపని, బాలకార్మికత భావన మధ్య బేధాలు తెలపండి.
2. పిల్లలు చేయదగిన పనులు, చేయకూడని పనులు సూచించే చిత్రాలు, ఛాయాచిత్రాలు సేకరించి, తరగతిలో ప్రదర్శించి, చర్చించండి.
3. లింగవివక్ష లేని సమాజస్థాపనకు మనం ఏం చేయగలమో సూచించండి.

## పనిని, విద్యను వేరువేరుగా చూడడం, దాని పర్యవసానాలు (Sense of Isoloation in Work and Education its Implications)

### పరిచయం

నేటి సమాజంలో వ్యవసాయం, వ్యాపారం, కమ్మరి, కుమ్మరి, నేత, గీత... లాంటి ఉత్పత్తికారక పనులను విద్యకాదని; భాషలు గణితం, సామాన్యశాస్త్రం, సాంఘికశాస్త్రం లాంటి పాఠ్యవిషయాలను సమాచార సేకరణ, బట్టీపట్టి పరీక్షలు రాయడం అనే భావనను విద్యగాను భావిస్తున్నారు. పనులలో విద్య బాగుందని, విద్యలో పనులు అంతర్భాగమై వున్నాయని గుర్తించలేకున్నాము.

ఈ పరిస్థితి నిరుద్యోగిత, పనిపట్ల గౌరవం లేకపోవడం, ఆలస్యంగా ఉద్యోగాల్లో స్థిరపడడం లాంటి అనేక పర్యవసానాలకు కారణ్మాకమోతుంది.

పని అంటే ఉత్పత్తిచేసే ప్రక్రియ. ఉత్పత్తి అంటే కేవలం శారీరక శ్రమకు సంబంధించిన అంశం మాత్రమే కాదు. ఇందులో మానసిక సంబంధ అంశాలు కూడా ఇమిడివున్నాయి.

అనాదిగా భారతదేశంలో పని సంస్కృతిని సమాజంలో భాగంగా చూస్తున్నాం. పూర్వం వృత్తులను లేదా వారు చేసే పనులను బట్టి వర్ణాలు, కులాలుగా కూడా సమాజంలో సమూహాలు ఏర్పడ్డాయని మనకు తెలుసు.

భారతీయ సంస్కృతిలో భాగంగా నిర్మించిన స్థూపాలు, కోటలు, దేవాలయాలు లాంటి కట్టడాలను పరిశీలిస్తే, వాటిలోని నైపుణ్యాలకు ఆశ్చర్యం కలగకమానదు. దీనికి కారణం కేవలం శారీరక శ్రమను మాత్రమే పనిగా పరిగణించి వారు ఆయా కట్టడాలను నిర్మించలేదు. కేవలం శారీరక శ్రమతో కూడిన పనులను సాధారణ కార్మికులకు అప్పగించి, నిపుణులైన ఆ నిర్మాణాలను ఉన్నతంగా తీర్చిదిద్దేవారు. వారు ఆ వృత్తికి చెందిన పూర్తి పరిజ్ఞానం కలిగివుంచడం వల్లనే ఇది సాధ్యమైంది. విద్య అంటే కేవలం అక్షరాస్యతకు సంబంధించిన అంశముకాదు. ఒక అంశంపై పూర్తి పరిజ్ఞానాన్ని సముపార్జించి దానిని సమర్థవంతంగా సందర్భానుసారంగా వినియోగించ గలగడమే విద్య. ఆనాటి వృత్తినిపుణులకు చదవడం, రాయడం వచ్చివుంకడపోవచ్చు గానీ, ఆ వృత్తికి సంబంధించిన పూర్తిపరిజ్ఞానం అందించే విద్య పనిని నేర్పించే క్రమంలో అందించడం వలన మాత్రమే పనిలో నాణ్యతను సాధించడం జరిగింది.

కాలక్రమేణా పనిని, విద్యను వేరుగా చూడడం జరిగింది. పని అంటే కేవలం శారీరక శ్రమకు సంబంధించిన అంశం అని, విద్య అంటే చదువుకోవడం అని, రెండూ వేరు వేరు అంశాలనే అభిప్రాయంలో బడిలో పాఠాలు చెప్పడం మొదలైంది. ఫలితంగా ఈ పర్యవసానాలు చోటుచేసుకుంటాయి.

పనిచేయడానికి చదువు అవసరం లేదని, చదవుకున్నవారు పని చేయాలంటే వెనకడుగేసే సంస్కృతి మొదలైంది. శ్రమపట్ల గౌరవం తగ్గుతుంది. నిరుద్యోగితకు దారితీస్తుంది. కార్యాలయాల్లోని ఆఫీసర్, గుమస్తా పనులను గౌరవప్రదమైన, ఉన్నతమైన పనులుగాను కుమ్మరి, కమ్మరి, చేనేత, దర్జీ లాంటి పనులను హీనమైన పనులుగాను పరిగణిస్తున్నారు. చదువుకున్న చదువుకు సంబంధంలేని ఉద్యోగాల్లో స్థిరపడడం, నిపుణతలేని యువత తయారవుతుంది. చదువులయిన తర్వాత చాలా కాలానికిగానీ స్థిరపడాల్సిన వృత్తులను ఎంపికచేసుకోలేకున్నారు.

ఆధునిక సమాజంలో పారిశ్రామికీకరణ, ప్రధాన భూమిక పోషిస్తుంది. వ్యవసాయం, వాణిజ్యం, రైల్వేలు, రవాణా, తంతితపాలా, బ్యాంకింగ్, విద్య, వైద్యం, ఆరోగ్యం, పత్రికారంగం

మొదలగు అన్ని రంగాలపై యాంత్రికత, శాస్త్రీయత ప్రభావం పడింది. పంటలసాగు మొదలుకొని కోతల వరకు నేడు యంత్రాలే అన్ని పనులను నిర్వహించడం మనం చూస్తున్నాం. అంటే పూర్వం శారీరకంగా చేసే పనులను నేడు యంత్రాలు చేస్తున్నాయి. అయితే ఆ యంత్రాలను పనిచేయించాలంటే, అవి చేయవలసిన పనితోపాటు వాటిని పని చేయించడానికి కావలసిన పరిజ్ఞానం నేడు తప్పనిసరి అయ్యింది.

భారతదేశంలో విద్యావిధానాన్ని పరిశీలిస్తే విద్యకు వారు చేసే పనులకు సంబంధం వుండడం లేదు. చదువులో భాగంగా వృత్తివిద్యలను నేర్పించడం కొరవడింది. చదువుకున్న డిగ్రీలకు చేసే ఉద్యోగాలకు లంకె కుదరడం లేదు. విద్య పూర్తయిన తర్వాత తాను చేపట్టదలచిన వృత్తి / ఉద్యోగం కోసం అన్వేషణ కొనసాగించడం జరుగుతున్నది. ఉదాహరణకు డిగ్రీ పూర్తయిన వారు సివిల్ సర్వీసెస్ మొదలు గ్రూపుIV ఉద్యోగాల వరకు పోటీపడుతుండడం గమనిస్తున్నాం. ఇంజనీరింగ్, లా పూర్తిచేసినవారు తిరిగి మన D.El.Ed. కోర్సులలో చేరి ఉపాధ్యాయులు కావాలనుకోవడం కూడా జరుగుతున్నది. Arts Group చదివి బ్యాంకింగ్, రైల్వే, పోస్టల్, SSC ఉద్యోగాల కొరకు ప్రత్యేకంగా సన్నద్ధమౌతున్నారు.

సాంప్రదాయకంగా వస్తున్న వృత్తులు ఆధునీకరణ, ప్రాపంచీకరణ, పారిశ్రామికీకరణ, సమకాలీన పరిస్థితుల కారణంగా వాటి సాంప్రదాయతను కోల్పోయి, వ్యక్తి మనుగడే ప్రధానంగా పలుమార్పులు సంతరించుకున్నాయి. కొన్ని వృత్తులు తమ స్వరూప స్వభావాలను పూర్తిగా మార్చుకోవడం జరిగింది. ఉదాహరణకు బ్యూటీ పార్లర్, డ్రై క్లీనింగ్, మొదలైనవి. నేడు ఎవరు ఏ వృత్తినైనా చేపట్టడానికి వెనకాడడంలేదు. అలాంటి సౌలభ్యాలు కూడా వున్నాయి.

పై అంశాలను పరిశీలిస్తే విద్యను, పనిని వేరువేరుగా చూడడం వలన పనిలో ఆశించిన నైపుణ్యాలు కనిపించడంలేదు. వాటిని వేరువేరుగా చూడడం వలన కలిగే పై పర్యవసాలన్నింటినీ గమనించిన తర్వాత విద్యను, పనిని అనుసంధానించడం ద్వారా మంచి ఫలితాల్ని సాధించవచ్చునేమో అనే ఆలోచనకు దారితీస్తుంది.

## పనిని, విద్యను సమైక్యపరచాల్సిన ఆవశ్యకత (Need of integration in Work and Education)

పని చేయకుండా ఏ మనిషి ఆనందాన్ని పొందలేదు. అభివృద్ధి సాధించలేదు. చేసే పని దైవంతో సమానం. పనే మనిషికి వృత్తి మరియు ప్రవృత్తి కానీ దురదృష్టవశాత్తు శ్రమపట్ల గౌరవం తగ్గి, శ్రమించే వారిని చిన్నచూపు చూడడం జరుగుతున్నది. చదువంటే సమాచార సేకరణయని,

బట్టీపట్టి పరీక్షలు రాయడమనే భావన నేటి సమాజంలో నెలకొనివుంది. ఉత్పత్తులు ఉత్పత్తి కారక పనులు విద్యకాదు అనే నమ్మకం బలపడింది. అయితే ఆర్థిపరమైన అంశాలతో ముడిపడకుండా, ఉత్పాదకతలో పాల్గొనడం ద్వారా అభ్యసనం మరియు అభివృద్ధికి తోడ్పడేదే పని. పని ద్వారా నేర్చుకోవడం, నేర్చుకోవడం కోసం పని చేయడం అనేవి మిళితమైన అంశాలు. శాస్త్రీయ భావనలను, 'నేర్చుకోవడానికి పని', 'పని ద్వారా నేర్చుకోవడం'. ఈ రెండింటి కారణంగా పనిని విద్యలో అంతర్భాగం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.


రచయితలు

1. బి.వి. కృష్ణయ్య, ఉపన్యాసకులు
   డైట్, రాయచోటి
   వై.ఎస్.ఆర్. కడప

2. యస్. వెంకటేశ్వర్లు, ఉపన్యాసకులు
   డైట్, బి. తాండ్రపాడు
   కర్నూలు జిల్లా

## 2nd Year D.Ed.

## WORK & Education

**(**Value added and Co-cirricular Paper**)**

**- Y.GIRI BABU YADAV**
Lecturer, DIET
Rayachoty,Kadapa Dist
cell:9848147904

### 2nd Chapter

**WORK & Education:**

Diffirent Aspects of Integration in Work and Education

**పనివిద్య–పనిని, విద్యతో సమైక్యపరచడంలోని వివిధ అంశాలు**

2.0. ఉపోద్ఘాతము (Introduction)

2.1. ఆర్థిక స్వావలంబన(Self -Reliance (economic))

2.1.1 పరిచయ

2.1.2 ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించటుకై అనుసరించు పద్దతులు

2.1.3 ఆర్థిక స్వావలంబన దిశగా ఆత్మవిశ్వాసం

2.1.4 ఆత్మ విశ్వాసం పొందడమెలా ?

2.2 బాధ్యత కలిగి ప్రవర్తించడం (sence of Responsibility)

2.2.1 పరిచయం

2.2.2 పనిపట్ల బాధ్యాతాయుతంగా ప్రవర్తించడమెలా ?

2.2.3 బాధ్యాతలను పంచుకోవడం వలన కలిగే ప్రయోజనాలు

2.2.4 పని మరియు విద్య యొక్క బాధ్యతాభావన

2.3 పనిపట్ల గౌరవం (Respect for work)

2.3.1 పనిపట్ల గౌరవం పొందండమెలా ?

2.3.2 పని ఆనుభవ కార్యక్రమాలు

2.4 పని మరియు విద్య సహసంబంధం (correction between work and education)

2.4.1 పని లేక విద్య లేదు అలాగే విద్య లేక పని లేదు.

2.4.2 ముగాంపు

పని మరియు విద్య WORK & Education

" పాఠశాలలో విద్యార్థులకు సమాజోపయోగ పని విద్యనందిచాలి"–1977 ఈశ్వాంబాయ్ పటేల్

**పరిచయం :**విద్య కేవలం ఉద్యోగ సంపాదించుకొనుట కొరకు మాత్రమే కాదు. విద్య ద్వారా తనకు తాను వృద్ధి పొందుటకు (స్వయంసమృద్ధి) కూడా ఉపయోగపడుతుంది. ఏ రంగంలోనైనా విద్యాద్వారా ప్రాధమికంగా ఆ రంగంలో ఉన్న నైపుణ్యాలను సామర్థ్యాలను గ్రహిస్తారు.

ఒక ఉద్యోగానికి సంబంధించిన విద్యార్హతలను ప్రకటించినపుడు,ఆ వ్యక్తి ఆయా విద్యార్హతల ద్వారా

తను సంపాదించిన నైపుణ్యాల్ని వినియోగించుకొని ఆ ఉద్యోగ బాధ్యాతలను నిర్వర్తించవలసిన అవసరం ఎంతైన ఉంటుంది.కావున ఆర్జించిన నైపుణ్యానికి, చేయవలసిన ఉద్యోగాని(పని)కి మధ్య ఒక దానికోకటి అవినాభావ సంబంధాంను కలిగి వున్నాయి.ఉధాహరణకు ఒక వ్యక్తి ల్యాబ్‌టెక్నీషియన్‌గా ఉద్యోగబాధ్యాతలు నిర్వర్తించవలసి ఉంటుంది.అలాగే వబ్ డజైనింగ్‌లో శిక్షణపొందిన వ్యక్తి సాఫ్ట్ వేర్ రంగంలో ఉపాధిపొందవచ్చును.

కావున సరియైన వృతి విద్యాకోర్సును ఎంపికచేసుకుని ఉపాధి పొందమేగాక ఆపనికి సంబంధించిన నైపుణ్యాల్ని సంపాదిచవచ్చు. తండ్రి వ్యవసాయం చేస్తుండుగా కుమారుడు ఆ పనులలో సాయపడుతూ క్రొంత కాలానికి వ్యవసాయ పనులలో ఎటువంటి కోర్సును అభ్యసించకుండానే నేర్చుకున్నప్పటికీ వ్యవసాయ సంబంధిత కోర్సును అభ్యసించిన యెడల మరింత నైపుణ్యంతో వ్యవసాయం చేయుటకు ఆస్కారం ఉంది.దీనిని బట్టి విద్యకు మరియు పనికి విడదీయలేని అవినాభావ సంబంధం ఉందని చెప్పక తప్పదు.

ప్రతివ్యక్తి జీవిత ప్రణాళిక వృతిపరమైన, సాంఘిక, వ్యక్తిగతమైనవిగా చెప్పవచ్చును.వ్యర్తి తన గురించి తాను స్వీయఅవగాహన ద్వారా తెలుసుకోవాలి.వ్యక్తి తన సామర్థ్యాలను,అభిరుచులను,సహజ సామర్థ్యాలను మరియు పరిమితులను అవగాహన చేసుకుంటారు.

ప్రతివ్యక్తి అందుబాటులో వున్న పనులలో ఏదో పనిని చేయుటకు తగిన సామర్థ్యాలు వుంటాయి.కానీ అది విద్యార్థి అభిరుచిపై ఆధారపడి ఉంటుంది.పిల్లలు వేర్వేరు పనులకు చేపట్టడానికి వారిలో అభిరుచి,సామర్థ్యం,సహజసామర్థ్యాలు మరియు ఆరోగ్యం వంటి విషయాలు దోహదపడతాయి.

విద్య అనేది నింతర ప్రక్రియ.పనిజ్ఞానం,పనుల సమాచారం మరియు నైపుణ్యాలు పొందుటకు విద్య అవసరం.ఏ పని చేపట్టాలన్నా కొన్ని సామార్థ్యాలను మరియు లక్షణాంశాలను కలిగి వుండాలి.ఉదాహరణకు ఒక విద్యార్థి శిల్పకళాకారాడు కివాలంటే ఉవజ్ఞత,సృజనాత్మకత,ఊహజనిత,క్రమపద్ధతి,ఓర్పు వాటి సహజ లక్షణాలుండాలి.ఈ లక్షణాలు పరిపూర్ణంగా వున్న విద్యార్థులు ఆర్థికపరమైన వృతులు(పనులు) చేపట్టుటకు ప్రయత్నిస్తారు.వీరు సాహసోపేతమైన పనులు చేస్తు వారి మీదవారికి ఆత్మవిశ్వాసం నమ్మకం కలిగి ఇతురులను కూడా సంతోషపరుస్తూ,సాంఘికపరమైన సంబంధాలు.మెరుగుపరచుకొని వీరు ఎగ్జిక్యూటివ్‌లుగా,రాజకీయ నాయుకులుగా,స్టాక్‌బ్రోకర్లు,వ్యాపారవేత్తలుగా భవిష్యత్తులో స్థిరపడుతారు.

చేస్తున్నపనిలో ఆత్మవిశ్వాసం కల్గివండాలంటే ఆ పనిలో ఎదురయ్యోసమస్యలను,సవాళ్ళను అధిగమించాల్సి వుంటుంది.పని మరియు విద్య మధ్య సకారాత్మక సంబంధాన్ని తెలియజేయడానికి ప్రయత్నం చేయబడింది.వీటి మధ్య అవినాభావసంబంధం వివరించడమైనది.శ్రమ విలువను గుర్తించడం,నైతికవిలువలు మరియు ఆచరణయోగ్యమైన అలవాట్లు,శ్రమ నైపుణ్యాలు,పనికి తగిన జ్ఞానం మొదలగునవి పని భావనలో ఇమిడివున్న కీలకాంశాలు.వీటి సాముపార్జనే విద్య.ఈ అధ్యాయంలో పని మరియు విద్య గురించి సంబంధాల్ని.వాటి ఆవశ్యకతల్ని, వాటి ఆచరణలను గురించి తెలుసుకుంటారు.

**2.1 ఆత్మ విశ్వాసం**(Self -Reliance (economic))

"నిరాశ పరిస్థితుల్లో ఉండదు,
మనిషి మనసులోంచి పుడుతుంది.
నిజానికి నిరాశ అనేది మనిషి దౌర్బల్యానికి నిదర్శనం"

–స్వామిరామతీర్థ

**2.1.1 పరిచమం :**మన గురించి మనం ఫీలయ్యే విధానమే ఆత్మవిశ్వాసం. మన గురంచి మనం బాగా అనుకుంటే,మనం చేసే పనులు విజయవంతం అవుతాయి.ఇంటివద్ద, పని చేసే చోట మనం సత్సంబంధాలు ఏర్పరచుకోగలుగుతాము.ప్రపంచం మనకు అపుడే అందంగా కనిపిస్తుంది.దీనికి కారణం ఏమిటంటే–మన భావాలకు,ప్రవర్తనకు ప్రత్యక్ష సంబంధం ఉంటుంది కాబట్టి.

"ప్రపంచ భవిష్యత్తును కాపాడగలిగే వాళ్ళను, తీర్చిదిద్దగలిగే వాళ్ళను,తరం తర్వాత తరాన్ని నిరంతరంగా సమాజానికి అందించగలవారే ఉపాధ్యాయులు" అని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు. ఉపాధ్యాయులు చక్కగా పని చేయాలన్న సంకల్పబలాన్ని,ఆత్మవిశ్వాసాన్ని పెంపొదించుకోవాలి.చక్కగా పాఠంబోధంచి,వారిలోని ప్రవర్తనా మార్పును గమనించినపుడు పొందే సంతృప్తి మనల్ని మనం మరింత అభివృద్ధి పరచుకునేందుకు దోహదపడుతుంది.

ఏ పనిని చేసినా దీనివల్ల మనకు కలిగే అదనపు లాభం(ఆర్థికంగా) ఏమిటి?అని ఆలోచించకుండా మనం చేయవలసిన పనులను సక్రమంగా చేయాలన్న అభిప్రాయాల్ని పిల్లలలో పెంపొందించాల్సి ఉంది."మంచి పనులు చేస్తే–అంతా మంచే జరుగుతుంది" అన్న భావన ఏర్పరచాలి.ఇతరుల నుండి మనం ఎంత పనిని ఆశిస్తున్నామో,అంతే స్థాయిలో మనం కూడా ఇతరులకు పనిని అందించాలి.

**2.1.2 ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుటకై అనుసరించు పద్ధతులు**

పిల్లలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేలా వారి ఆలోచనా విధానంలో మార్పు తేవాల్సి ఉంటుంది.పరిశీలనా శక్తి పిల్లలో ఎక్కువగా ఉంటుంది.కత్తి పీటను ఉపయోగించి కూరలు తరుగుతుంటే దాని పదును పెరుగుతుంది.అలాగే మెదడుకు పని కల్పించటం మొదలుపెడితే నైపుణ్యం పెరగడమేకాక ఏ పని చేపట్టినా సులువుగా విజయం సాధించవచ్చు.అందువలన మన లాభాల గురించి ఆలోచించకుండా,పనిని సక్రమంగా,సమర్ధవంతంగా,నైపుణ్యంతో చేయగలిగేల పిల్లలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుటకై ఈ క్రింది ఆలోచనా పద్ధతులను అనుసరించవచ్చు.

a)**సిద్ధం చేసుకొనుట**(Preparation) :

సమస్యకు సంబంధించిన విషయసేకరణ పిల్లలచే చేయంచాలి.అందులో భాగంగా వీలైనన్ని అభిప్రాయాలను సేకరింపజేయాలి.అందులో భాగంగా వీలైనన్ని అభిప్రాయాలను సేకరింపజేయాలి.ఈ భావాలు సమస్య పరిష్కారానికి ఎంత వరకు తోడ్పడతాయో ఒక నిర్ణయానికి వస్తారు.

b)**సిద్ధం చేసుకొనుట**(Effort) :

నిర్మాణత్మక ఆలోచనలు కలగటం మొదటకొంచెం కష్టంగానే ఉంటుంది.కానీ ప్రయత్నించిన మీదట చక్కని భావనలు కలుగుతాయి.అలా కలగడానికి పిల్లలకు అసంపూర్ణ వాక్యాలు,కథలు యిచ్చి పూరించమనాలి.

ఇచ్చిన బొమ్మలకు కథలు చెప్పటం,కాలుష్యం,నీటి ఎద్దడి వంటి అంశాలపై ఆలోచనాత్మక లేదా హాస్య చిత్రాలు వేయటం,విమర్శలు రాయించటం చేయువచ్చు.

c)**పొదుగుట**(Incubation / broading) :

ఒక్కోసారి సమస్యకు వెంటనే సమాధానం దొరకదు.ప్రయత్నించినా గొప్ప భావాలు కలుగక పోవచ్చు.అపుడు ప్రమత్నం విరమించి,మనస్సు వేరే పనిమీద లగ్నం చేయాలి.అప్పుడు ఎన్నో కొత్త ఆలోచనలు మన మెదడులో కలుగుతాయి.ఉదాహరణకు బయట ఎక్కడో ఆడుకుంటున్న పిల్లలు,ముందెన్నడో కలిగిన సమస్యలకు పరిష్కారాన్ని సూచిస్తారు.అంటే–ప్రశాంత చిత్తంతో ఆలోచిస్తే చక్కని భావనలు కలుగుతాయి.

d)**అంతర్ దృష్టి**(Insight) :

ఇది హఠాత్తుగా వెలిగెడి కాంతి రేకల వంటి భావనలు,పరిష్కారాలు గా లభిస్తాయి.మనకు తెలుసు "యురేకా" అన్నపదం ఎలా పుట్టిందో?

e)**మూల్యాంకనం**(Evaluation) :

అన్ని ఆలోచనలను భాగాలుగా విభజించి,పరిశీలించి ఒక పరిష్కారానికి రావాలి.ఇది కొంచెం కష్టతరమైన పద్ధతి.ఎన్నో భావనల నుంచి క్రియాత్మకమైన మంచి ఆలోచనలను వెలికి తీయాలి.పిల్లలకు అర్థం కాని అంశాలను కనుగొని సరైన నిర్ణయం తీసుకొనే దిశగా వారిని పురికొల్పాల్సి ఉంటుంది.స్వయం నిర్ణయాధికారానికి ఇక్కడ వీలు కల్పించాలి.అదే సమయంలో సరైన నిర్ణయం తీసుకోగలిగేలా ప్రోత్సహించాలి.సరైన పరిష్కారం పిల్లలకు సాధనం కాని సమయంలో ఉపాధ్యాయులు తోడ్పడాలి.

**కృత్యం:** గణితం/ఏ.వి/తెలుగు/ఆంగ్లం లలో ఏదైనా ఒక విషయంలో పై ఆలోచనా పద్ధతులను అనుసరించడానికి వీలుగా కొన్ని కృత్యాలను సూచించండి.

ఏదైనా పని చేయాల్సి వస్తే బాధపడకూడదు.దానిని ఒక అవకాశాంగా తీసుకోవాలి.మనసమర్థతను నిరూపించకోవాలి.పనిపట్ల ఇష్టం పెంచుకోవాలి.పని చేయడంలోనే ఆనందం ఉందని విశ్వసించాలి.అపుడే సఫలీకృతులు కాగలరు.ఇలా స్వీయ అనుభవాల ద్వారా పిల్లలు సమస్యలను పరిష్కరించుకొనే స్థాయికి చేరినపుడు వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.అది భవిష్యత్ లో వారు స్వీయ నియంత్రణ,స్వయం నిర్ణమాధాకారం, నాయకత్వం వంటి ఎన్నో లక్షణాలకు మూలం కాగలదు.

**2.1.3 ఆర్థిక స్వావలంబన దిశాగా ఆత్మవిశ్వాసం**(Self -Reliance (economic))

స్వావలంబన అనగా జీవతంలో ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించడం,స్వయం నిర్ణయాధికారంకలగడం. స్వయం సమృద్ధిని సాధించడం నిజజీవితసనివేశాలలో ఎటువంటి సమస్యలనైనా తనే స్వయంగా పరిష్కారమార్గాలను కనుగొనడం,ఎటువంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోనడం,తనవ్యక్తిగత అభివృద్ధిరి ఆకాంక్షించి తగువిధంగా ఉన్నతస్థాయికి రావడం వంటివి ఇందులోని ముఖ్యమైన అంశాలు.వీటిలో ఆర్థిక స్వావలంబన మరీ మఖ్యమైనదిగా చెప్పాలి.

"ధనం మూలం ఇదం జగత్" అపూ నానుడి నిజజీవితంలోని అత్యధిక విషయాలను ఆర్థికాంశాలు ప్రభావితం చేస్తాయి.ఆర్థిక స్వావలంబన అనే భావన వ్యక్తి ఇతరులపై ఆధారపడకుండా స్వంతంత్రంగా మనుగడ సాధించడానికి,అభివృద్ధి చెందడానికి,స్థాయికి తగినవిధంగా జీవించడం.అవసరమైన ఆర్థికవనరులను తానే స్వయంగా సమకూర్చుకోవడ.ఇది జరగాలంటే ఏదైనా ఒక సామర్థ్యం/నైపుణ్యంలో ప్రత్యేకత వుండాలి.

ఉదాహరణకు: మోటార్‌బైక్‌లను అత్యంత నైపుణ్యంగా రిపేరు చేసే మెకానిక్ దగ్గర ఎక్కువమంది తమ

మోటార్‌బైక్‌లను రిపేరుకు ఇవ్వడం జరుగుతుంది. ఈ ఉదాహరణలను పరిశీలిస్తే మోటార్‌బైక్ రిపేరులో అతనికి అత్యంత నైపుణ్యం ఉంది కాబట్టి ఎక్కువ మంది అతనిదగ్గరకు రావడం,సమాజంలో గుర్తింపు దానికి తగిన ఆర్థికప్రతిఫలం లభిస్తాయి.

**2.1.4 ఆత్మవిశ్వాసం పొందడమెలా?**

నీ సమయాన్ని వృధాగా గడిపేయవద్దు. అలాగే నీ సామర్థ్యాన్ని కూడా సమాధి చేయవద్దు

విరామ సమయాన్ని నీలోని సామర్థ్యాల్ని వినియోగించెకో,పని గౌరవప్రదమైనది,మానవజీవనంలో పనిద్వారా మాత్రమే సమాజానికి సేవ చేయగలం. ఇది మన ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింస్తుంది. పనిని నేర్చుకోవడం అనేది ఇంటి నుంచే ప్రారంభమవుతుంది. పని ద్వారా తెలివితేటల్ని వాటితోపాటు ఆర్థిక సామర్థ్యాన్ని కూడా పెంపొందించుకోవచ్చు.

విద్యార్థులకు ఉన్నతమైన లక్ష్యాలను గమ్యలను నిర్దేశించుకొని వాటిని సాధించడానికి కఠినశ్రమను పొందడం ద్వారేనే వాటిని చేరుకుంటారు. పాఠశాల పనుల్లో పాల్గొనుట ద్వారా స్వయం వివేచనం,స్వయంప్రకాశత్వం,స్వయం సమృద్ధిని సాధాంచవచ్చును. తల్లితండ్రుల నుంచి వచ్చిన వారసత్వ సామర్థ్యాలతో పాటు శిక్షణ ద్వారా లేదా అనుభవాల ద్వారా మరియు విభిన్న సంఘటనల ద్వారా నేర్చుకున్న అంశాలను జీవితానుభవాలకు వినియోగించుకుంటారు. పిల్లలో వుండే సహజ సామర్థ్యాలకు సరియైన మార్గదర్శకత్వం వహించి వాటికి పదునుపెట్టడం ద్వారా వారిని మంచి నేర్పరితనం గల అనుభవశీలురుగా మెరుగుపెట్టవచ్చును. వారిలో ఆత్మవిశ్వాసాన్ని పాదుకొల్పవచ్చును.

ప్రాథమిక దశలో విద్యార్థి చిన్న చిన్న ఆనందాలకే అనుభూతికి లోనవుతారు. ఒక పనిని విజయవంతంగా స్వతహాగా, తనకు నచ్చిన రీతిలో పదిమందిని మెప్పించే క్రమంలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటారు. తద్వారా పనిపట్ల గౌరవం పెరిగి పనిలో మరింత నిపుణత సాధిస్తారు.

**2.2.1 బాధ్యత కలిగి ప్రవర్తించడం** (Sense of Responsibility)

**పరిచయం:** ఈ భూగ్రహం మీద మనం అంతాకలసి బతుకుతున్నాం. అందువల్ల ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ప్రవర్తించడం అలవరుచుకోవాలి. ఈ ప్రపంచంలో రెండు రకాల వ్యక్తులు వున్నారు. తీసుకునేవారు-ఇచ్చేవారు. తీసుకునే వారు బాగా భుజిస్తారు. ఇచ్చేవారు కంటినిండా నిద్రిస్తారు. ఇచ్చేవారికి ఎక్కువగా ఆత్మ విశ్వాసం ఉంటుంది. సమాజానికి సేవలు అందిస్తారు. మంచి వ్యక్తిత్వం గలవారుగా ఉంటారు. బాధ్యత కలిగి ఉంటారు.

# 3. పాఠశాల విద్యా ప్రణాళిక మరియు పని
## (School Curriculum and Work)

**యూనిట్ లక్ష్యాలు:**

**3.1 పాఠశాల విద్యాప్రణాళికలో భాగంగా పని**

3.1.1 పాఠశాల విద్యా ప్రణాళిక

3.1.2 పని

3.1.3 పాఠశాల విద్యా ప్రణాళికలో భాగంగా పని

3.1.4 ప్రస్తుత పరిస్థితి

**3.2 విద్యా ప్రయాళికలో పని విద్య పాత్ర**

3.2.1 ఉపోద్ఘాతం

3.2.2 పనివిద్య నేపథ్యం – ఆవశ్యకత

3.2.3 చారిత్రక నేపథ్యం / వివిధ కమీషన్‌ల అభిప్రాయాలు

3.2.4 పని విద్య – ఉపాధ్యాయునిపాత్ర

**3.3 పనివిద్య – విషయ ప్రణాళిక మరియు విద్యా ప్రమాణాలు**

3.3.1 ఉపోద్ఘాతం

3.3.2 పనివిద్య విషయసూచిక, 3, 4, 5 తరగతులు

3.3.3 విషయ ప్రణాళికలోని అంశాల గురించిన ప్రాథమిక భావనలు

3.3.4 పనివిద్య విద్యాప్రమాణాలు

**3.4 పనివిద్య మదింపు**

3.4.1 మదింపు చేయు విధానం

3.4.2 వివరణాత్మక సూచికలు, మార్కులు, గ్రేడులు

3.4.3 విద్యాప్రమాణాల ప్రకారం సి.సి.ఇ. రిజిష్టర్‌లో నమోదుచేయు విధానం

3.4.4 పనివిద్య మదింపు చేయునపుడు ఉపాధ్యాయుడు దృష్టిలో ఉంచుకోవలసిన అంశాలు

**పని విద్య విద్యాప్రమాణాలు**

- నమూనాలు వస్తువుల తయారీ
- పనిముట్లు సామగ్రి వినియోగం
- వ్యక్తుల సేవల వినియోగం
- ఉత్సవాలలో పాల్గొనుట

**పని విద్య (విద్యా ప్రణాళిక / పాఠ్యాంశాల) – ఉద్దేశాలు**

- నిజజీవితములోని పనుల పట్ల అవగాహన కల్పించడం.
- సమాజం నుండి నేర్చుకొనే అవకాశం ఇవ్వడం.
- అనుకోని పరిస్థితులను, సమస్యలను అధిగమించేలా తయారు చేయడం.
- శ్రమించడం, శ్రమ విలువను గుర్తించి గర్వించేలా చేయడం.
- వివిధ రంగాలలోని వ్యక్తుల గురించి మాట్లాడి వారి గురించి తెలుసుకునేలా చేయడం.
- రోజు వారీ పాఠశాల కార్యక్రమాల మార్పునకు దోహదం చేసి, కొత్త ఆలోచనలను రేకెత్తించడం.
- సృజనాత్మకతను పెంపొందించడం.
- పని పట్ల అవగాహన, ఆత్మవిశ్వాసము, ఆత్మగౌరవము పెంపొందించుము.
- పని – ఉత్పాదకత – సామర్థ్యాన్ని పెంపొందించుట.
- ఉత్పాదకతలో – గుణాత్మకను పెంపొందించుట.
- నిత్య జీవిత కార్యక్రమాలలో

  – పనిపాత్ర

  – ఉత్పాదక – సామర్థ్యం

  – పనిలో – గుణాత్మకత

  – పనివల్ల – ఔపయోగికత

  – పనియొక్క గుణాత్మకత – సృజనాత్మకత లక్షణాలను పెంపొందించుటకు.

## 3.0 యూనిట్ లక్ష్యాలు

- పాఠశాల విద్యా ప్రణాళికలో భాగంగా పనిని చేర్చడంలోని తాత్వికత, నేపధ్యంను గురించి అవగాహన చేసుకొనుట
- పాఠశాల విద్యా ప్రణాళికలో పని విద్య పాత్ర గురించి అవగాహన చేసుకొనుట.
- పని విద్య యొక్క విషయ ప్రణాళిక ఆధారంగా విద్యా ప్రమాణాలను సాధించుట.
- పని విద్యను మదింపు చేసే సాధనాలు, విద్యా ప్రమాణాలు, గ్రేడింగ్ మొదలైన అంశాల గురించి తెలుసుకొనుట.

## 3.1. పాఠశాల విద్యా ప్రణాళికలో భాగంగా పని (Work as Part of School Curriculum)

### పాఠశాల విద్యా ప్రణాళిక

ఒక పాఠశాలలో పాఠ్యాంశ కార్యక్రమాలకు మరియు సహపాఠ్యాంశ కార్యక్రమాలకు సంబందించిన అన్ని అంశాలను వివరించేదే విద్యా ప్రణాళిక. విద్యా ప్రణాళికలో నిర్దేశింపబడిన విధముగానే ఉపాధ్యాయులు బోధనాతీ కృత్యాలను చేపడతారు. విద్యార్థులు అభ్యసనా కార్యకలాపాలను నిర్వహిస్తారు. అందుకనే "విద్యాప్రణాళికను విద్యా ప్రక్రియ యొక్క ఆత్మ అని విద్యా సంస్థ యొక్క హృదయం అని తరగతి యొక్క మేథస్సు అని అంటారు".

విద్యా ప్రణాళిక విద్యా విధానానికి ఆత్మ లాంటిది. ఇది నిర్ణయించబడిన గమ్యానికి చేరడానికి తోడ్పడుతుంది. కనుక పాఠశాల యొక్క కార్యక్రమాలన్నింటినీ ఇది నిర్ధేశిస్తుందని చెప్పవచ్చు. ప్రస్తుతం ఇది తరగతి గది, ప్రయోగశాల, పాఠశాలేతర కార్యక్రమాలను నిర్ధేశించేదిగా తయారైంది. ఇది విద్యార్థికి నిజ జీవితంలో అవరమయ్యే అన్ని అనుభవాలను అతనికి అవ్వడంలో తోడ్పడుతుంది. పాఠశాల విద్యాప్రణాళిక అనేది పాఠశాలలోని అన్ని తరగతులలోన్నిట్ను కార్యక్రమాల సమ్మేళనం.

**మౌళిక విద్యా ప్రణాళిక** (Core Curriculum): "ప్రజాస్వామ్య సమాజములో సమర్థవంతంగా జీవించడానికి అత్యవశ్యకమైన ప్రవర్తనా సామర్థ్యాలను వృద్ధిచేసే అనుభవాల సమూహమే మౌళిక విద్యాప్రణాళిక"

**పని:**

ఒక ఫలితాన్ని ఆశించి శారీరక లేదా మానసికంగా చేసే ఏ కృత్యానైనా "పని" అంటారు.

పని అంటే ఇంట్లో, పొలాల్లో, దుకాణాలలో మరియు ఇతర ప్రాంతాలలో మనుషులు / పిల్లలు చేసే కార్యక్రమాలను పని అంటారు.

విద్య అంటే ప్రస్తుతం చదవటం, వ్రాయడం, సమాచార సేకరణ అని మాత్రమే పరిగణిస్తున్నాం. అయితే విద్య మరియు పని కలిస్తేనే సంపూర్ణమైన / సమగ్రమైన విద్య అవుతుంది.

పని అంటే సూక్ష్మంగా ఓ కార్యక్రమమని, ఏదో ఒకటి చేయడానికే ఉద్దేశించిందని భావిస్తాం.

పలు పని కార్యక్రమాలు ఆహార ధాన్యాల ఉత్పాదనకు నిత్యవినియోగానికి అవసరమయ్యే వస్తు సామాగ్రిని సిద్ధం చేయడానికి, శారీరక మానసిక ఆరోగ్యంతో ప్రజలు వర్ధిల్లడానికి, సమాజాన్ని వ్యవస్థీకరించడానికి నియంత్రించడానికి ఉద్దేశించినవి. ఈ అంశాలతో బాటు ప్రతి సమాజంలో పలు ఇతర పనులు కూడా మానవ సంక్షేమం కోసమే కృషిచేస్తున్నాయి.

పని అంటే సమాజ సభ్యులతో బాటు అవసరాలను తీర్చుకోవడానికి నిబద్ధతతో శక్తి యుక్తులను ఉపయోగించడంగా చెప్పవచ్చు.

## పాఠశాల విద్యా ప్రణాళికలో భాగంగా పని

పాఠశాల విద్యా ప్రణాలికలో పనిని అంతర్భాగంగా చేయడం అంటే ఇష్టం లేని పనిని పిల్లలపై రుద్దడం కాకూడదు. ఆ పని పిల్లల ఎదుగుదలకు అభివృద్ధికి విద్యార్జనకు ఏ విధమైన ఆటంకం కల్గించకూడదు. ఉపాధ్యాయుడు స్వయంగా విద్యార్థులతో కల్సి పనిచేయకుండా విద్యా ప్రణాళిక లక్ష్యాలను సాధించలేము. విద్యార్థులను శ్రమ దోపిడీకి ఉద్దేశించినదైన పని ఏదీ న్యాయబద్ధం కాదు. ఈ విధమైన పనిని నిరుత్సాహపరచాలి.

పాఠశాల, గృహం, సమాజము, పనిస్థలంలో ఎక్కడైనా పిల్లల అభ్యసనానికి పని ఒక రంగస్థలాన్ని (మైదానాన్ని) కల్పిస్తుంది. రెండేళ్ళ వయసులోనే పిల్లలు పని భావనలను అర్థం చేసుకోవడం ప్రారంభిస్తారు. పిల్లలు తమ పెద్దలను అనుకరిస్తారు. పనిచేస్తున్నట్లు నటిస్తారు. ఊడ్చటం, సమావేశాలు నిర్వహించడం, ఇళ్ళు కట్టడం, వంట చేయడం, లాంటి పనులను పిల్లలు అనుకరించడం మనం చూస్తూనే అంటాం.

మాంటిస్సోరి పద్ధతిలో పని నైపుణ్యాలను మొదటి నుండే పాఠ్యాంశాలలో రంగరించి బోధిస్తారు. వాటిలో కూరగాయలు తరగడం, తరగతి గదులును శుభ్రం చేయడం, తోటపని చేయడం, బట్టలు ఉతకడం, సైకిల్ తొక్కడం నేర్పడం మున్నగునవి నేర్పుతారు. విద్యార్థుల వయస్సు, శక్తి యుక్తులను దృష్టియందుంచుకొని వారి సాధారణ ఎదుగుదలకు అభివృద్ధికి తోడ్పడే ప్రయోజనకరమైన పనులను నేర్పుతారు. పనిని ఈ విధంగా విద్యార్థుల జీవితాల్లో భాగంగా చేసినపుడు వారు విలువలను, ప్రాతిపదిక శాస్త్రీయ భావాలను, నైపుణ్యాలను, సృజనాత్మక అభివృద్ధిని సొంతం చేసుకుంటారు. పిల్లలకు ప్రత్యేక గుర్తింపు పని ద్వారా లభిస్తుంది. వారు చేసే ఉత్పత్తి యోగ్యమైన పని ద్వారా పని సమాజ సభ్యులై జ్ఞాన నిర్మాణం చేసుకొంటారు.

సమాజంలో పని ద్వారా ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించగల్గుతారు. పని ఒక విద్యా విషయక కార్యక్రమం, శక్తివంతమైనది కూడా. అందువల్ల ఉత్పత్తి యోగ్యమైన పనిలో నిమగ్నమైన అంశాన్ని సమాజ జీవితంలో విలువైనదిగా పరిగనించాలి/ ప్రశంసించాలి.

పనికి అవసమయ్యే నైపుణ్యాలను కొన్ని సందర్భాలలో తక్కువగా అంచన వేయడం జరుగుతుంది. అయితే పనిద్వారా అలవరుచుకొన్న క్రమాశిక్షణ ప్రభావశీలి యే గాక, గుణాత్మకంగా ఇతర విధాల కన్నా భిన్నమైనది. పని చేస్తున్నపుడు ఇతరులతో, సామాగ్రితో పరస్పర చర్య జరపడం, లోతైన అవగాహనతో ప్రాయోగిక జ్ఞానాన్ని సంపాదించడంతో బాటు సామాజిక సంబంధాలను స్థాపించుకోవచ్చు. పని రూపంలో నేర్చుకొనే శారీరక నైపుణ్యాలను, జీవనోపాధిని సంపాదించుకోవడానికి కూడా తోడ్పడతాయి.

విద్యా విషయక సన్నివేశాలలో నిర్వహించే పని సృజనాత్మకమవుతుంది. మన దేశంలో పలు కుటుంబాలు ఇంటి పనులతో బాటు కుటుంబవృత్తులలోనే జీవిస్తున్న సందర్భాములో పాఠశాల పిల్లలపై బట్టీ పట్టడంలో పోటీతత్వాన్ని ప్రోత్సహిస్తున్న క్రమంలో పిల్లలకు పని నేర్పాల్సిన ఆవశ్యకత ఎంతైనాయున్నది. విద్యా విషయక కృత్యాలు, క్రమాశిక్షణా పరిధిల్లో బంధించబడిన కాలంలో విద్యార్జనతో బాటు పనిని గూడా నేర్పించగలిగితే వారిలో సృజనాత్మకత మరింత పెంపొందించవచ్చు.

ఉదాహరణకు పూర్వ కాలంలో స్ట్రాటోస్పియర్‌లోకి ప్రవేశ పెట్టబడిన ఎక్కువ ఎత్తుకు ఎగుర గల్గే పాలిథీన్ బెలూన్‌లు పగిలి పోవడం సాధారణంగా జరిగేది. ఇందుకు శాస్త్రీయ పద్ధతులను ఆలోచించిన ఒక పనివాడు పరిష్కారాన్ని సూచించాడు. ఒక చిన్న కార్బన్ ముక్కను బెలూన్‌లో ఉంచినట్లయితే అది సూర్యుని వేడిని గ్రహించి బెలూన్‌ను వెచ్చగా ఉంచుతుందన్న ఆ సూచన తర్వాత కాలంలో మరిన్ని పరిశోధనలు కొనసాగడానికి కారణమైంది. అతి తక్కువగా శాస్త్రజ్ఞానమున్న వారైనా పలువురు పరిశోధకులు పనిలో నిపుణులచే చెప్పవచ్చు. ఎడిసన్, ఫారడె, ఫోర్డు ఈ శాస్త్రవేత్తల కోవలోని వారే.

సంప్రదాయ జ్ఞానం నిండుగాయున్న మన కుమ్మరులు, కమ్మరులు, వడ్రంగులు, కంసాలులు, నేతన్నలు, వ్యవసాయదారులు, పనిలో నిమగ్నమవుతూనే విద్యా విషయక ఆలోచనలు చేశారు. ఈ విధమైన అన్వేషణా సంస్కృతితో బాటు మన విద్యావ్యవస్థలో పని పట్ల ఉత్సుకత, ప్రాయోగిక అనుభవాలు ఈ నాటి అవసరాలని భావించవచ్చు.

**ప్రస్తుత పరిస్థితి**

విద్యా ప్రణాళికలో పనిని ఒక భాగంగా నేర్పడానికి సౌకర్యాల పరంగాను, అభ్యసన సామాగ్రి పరంగానూ మన పాఠశాలలు సన్నద్ధంగా లేవు. పని వాస్తవంగా ఒక (Inter disciplinary) కృత్యం. పనికి సంబంధించిన బోధనా వ్యూహాల విస్తృత అవగాహన లేదు. పనిని ఇతర అంశాలతో సమన్వయించే మార్గాల జ్ఞానం పనిని మూల్యాంకనం చేయగల యంత్రాంగం/ పరిస్థితి లేదు.

## 3.2 విద్యా ప్రణఆళికలో పని పాత్ర (Role of work in school curriculum)

నేడు పాఠశాలలో అవలంభిస్తున్న అంశాలకు భిన్నంగా పని విద్యకు సంబంధించిన విస్తృత వలోచన, నిజాయితీతో కూడిన ఆలోచనలు పెంపొందించాలి.

మూస కృత్యాల నుండి వెలికి రావాలి. కొన్ని వర్గాల పిల్లల్లో గల అపారమైన పని నైపుణ్యాలు విషయ పరిజ్ఞానం వారికి ఎలా అబ్బిందో పరిశీలించాలి. వారిలోని ఈ శక్తి యుక్తులను పనివైపు మళ్ళించి ఇతర విద్యార్థులకు వాటిని అభ్యసన వనరులుగా చేయాలి.

ఉన్నత మధ్య తరగతుల ప్రజల మధ్య పెరుగుతున్న అంతరాలను తగ్గించడానికి పని విద్యను ఉపయోగించుకొనాలి.

సమాజంలోని ఉత్పాదక పరిజ్ఞానాన్ని విద్యారంగానికి దిగుమతి చేసి కొనాలి. ఆజ్ఞాన సంపాదనను పాఠశాలలోకి ఆహ్వానించాలి. విద్యావ్యవస్థను ప్రభావ వంతంగా సమర్ధవంతంగా చేసే సాధనంగా పనిని గుర్తించాలి.

విద్యార్థుల జీవితావసరాలు తీర్చడానికి పని విద్య తోడ్పాడాలి. తద్వారా ఇదే వృత్తి విద్యగా రూపాంతరం చెందునట్లు చూడావలసిన ఉన్నది.

పూర్వప్రాథమిక దశ నుండి హయ్యర్ సెకండరీ దశ వరకు పనికేంద్రీకృత విద్యను విద్యా బోధనావ్యూహంబా ప్రణాళికలను పునర్నిర్మించాలి. తద్వారా జ్ఞాన సంపాదనకు విలువలను

అలవరుచుకోవడానికి బహుళ నైపుణ్యాల సాధనకు మార్గం సలభమవుతుంది. పిల్లలు పరిణతి చెందేకొలది విద్యా ప్రణాళిక వారి అవసరాలను గుర్తించి పని ప్రపంచానికి సిద్ధం కావాలి.

ఇందుకు సంబంధించిన మూల్యాంకన విధి విధానాలను పునర్నిర్మించుకోవాలి. ఒక సార్వత్రిక కార్యక్రమంగా పని విద్యను ఎలిమెంటరీ విద్యలో అమలు చేయగలిగితే తర్వాత సెకండరీ విద్యలో దీనిని విజయవంతంగా అమలు చేయడం వీలవుతుంది.

మన విద్యా విధానములో విప్లవం రావలసిన అవసరం ఉంది. పనిద్వారా వివేచనను పెంపొందించాలి. శ్రమ ద్వారా మేథస్సును పెంపొందించాలి. నేను కవినైతే చేతివ్రేళ్ళ ప్రాముఖ్యతపై కవిత్వం రాస్తాను. "మేథస్సే సర్వస్వం కాళ్ళు చేతులు నిరర్థకం" అని ఎలా భావిస్తారు? చేతులకు పని పెట్టకుండా కేవలం విద్యే సర్వస్వంగా భావించేవారు జీవితంలోని మాధుర్యాన్ని ఆస్వాదించలేరు.

**– మహాత్మగాంధీ**

## పని విద్య – నేపధ్యం – ఆవశ్యకత

భారతీయ సమాజంలోని పిల్లలు ఇంట్లో, పొలముల్లో, దుకాణాలలో, ఇతర ప్రాంతాలలో పని చేయడం వారి దైనందిన జీవితంలో భాగమైపోయింది. గ్రామాలలో పనులు ఎక్కువగా యున్న సమయాలలో పిల్లలు వ్యవసాయపనులు, కుండలు, బుట్టలు మొదలగునవి చేయడములో తల్లిదండ్రులకు సహాయం చేయడమనేది. సర్వసాధారణం. పిల్లవాడు చేసే పని అతనికి జ్ఞానాత్మక, సామాజిక, మానసిక రంగాలలో బహుముఖ అభ్యసనానికి అవకాశము కల్పిస్తూ బోధనాభ్యసన ప్రక్రియను అమూల్యమైన వనరుగా ఉపయోగపడుతుంది.

పాఠశాల యాజమాన్యములు పిల్లలకు ఉన్న పై అనుభవాలను నిర్లక్ష్యము చేయడమే కాకుండా చిన్నచూపు చూస్తూ పనులకు వారిని దూరం చేస్తున్నారు. పిల్లలు పాఠసాల సమయం తరవాతగాని, చదువు పూర్తయిన తరువాతగానీ తమ పనులలో సహాయం చేయడానికి తిరస్కరించడంతో విచారిస్తున్న తల్లిదండ్రులను నేటికీ మనం గ్రామీణ వాతావరణంలో చూడవచ్చు.

పెస్టాలజీ, టాల్‌స్టాయ్, జాన్ డేవీ మరియు గాంధీజీ వంటి విద్యా వేత్తలు ఉత్పాదకతతో కూడిన శ్రమను సమస్త పాఠశాల అనుభవాలకు మూలంగా చేయాలని ప్రయత్నించారు.

## చారిత్ర నేపద్యము (లేదా) వివిధ కమీషన్‌ల అభిప్రాయాలు

స్వాతంత్ర్యానికి ముందే మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపే దిశగా జాతీయ విద్యా కమీషన్‌లు ఎన్నో ప్రతి పాదనలు చేశాయి. వాటిలో ముఖ్యమైన అంశాల గురించి తెలుసుకొందాం.

1937లో వార్ధాలో జరిగిన జాతీయ విద్యా సమావేశములో గాంధీగారు జాతీయ విద్యా విధానానికి బేసిక్ ఎడ్యుకేషన్ రూపంలో ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని సూచించారు. దీని ప్రకారం నిజ జీవిత పరిస్థితులను ప్రతిభింబించే ఉత్పాదకతతో కూడిన పనిని, అభ్యసనంతో అనుసంధానం చేయడం ద్వారా జ్ఞాన సముపార్జనయే కాకుండా విలువలు, నైపుణ్యాలు అబివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. చేతల ద్వారా పిల్లవాని మేథస్సు అబివృద్ధి చెందాలనిస తల, చేయి మరియు హృదయం ఈ మూడింటిని సమైక్యం చేయడం ద్వారా పిల్లవాడి సంపూర్ణ అభివృద్ధి సాధించవచ్చని గాంధీజీ అభిప్రాయం. చేతి వృత్తుల మాధ్యమంగా స్థానిక వనరులను ఉపయోగించి విద్య నందించాలని గాందీ గారి ఆకాంక్ష రాట్నంతో దారం వడికేటప్పుడు గనితం, సామాన్యశాస్త్రం మరియు సాంఘిక శాస్త్రాలను సమీకృతం చేసి బోధించవచ్చునన్నారు.

జాతీయ విద్యా కమీషన్ (1964 – 66) పని అనుభవం అనేది విద్యను పనితో అనుసందానించే ఒక పద్ధతిగా పేర్కొన్నారు. ఈ పని అనుభవం, యువతకు ఉపాధి మార్గాలను చూపడమే కాకుండా, పనిపట్ల బాధ్యతను, శ్రమించే తత్వాన్ని పెంచి, జాతీయ ఉత్పాదనలో పాలుపంచుకొనేలా చేస్తుందని, ఈ కమీషన్ ఉద్ఘాటించింది.

జాతీయ విద్యా కమీషన్ (1964 – 66) ప్రతిపాదనల ఆధారంగా 1977 జాతీయ విద్యా కమీషన్ సాంఘికంగా ఉపయుక్తమైన ఉత్పదకతతో కూడిన పనిని (SUPW) విద్యలో భాగంగా ఉంచాలని సూచించింది. అప్పటి నుండి Socially Useful Productive Work (SUPW) ఒక సహపాఠ్యాంశంగా కొనసాగింది. ఈ SUPW కార్యక్రమాలకు మాధ్యమిక, సెకండరీ స్థాయిలో 6గం॥ సమయం ఉండాలని సూచించింది.

## జాతీయ విద్యా ప్రణాళిక చట్టం (ఎన్ సి ఎఫ్ 2005) సూచనలు ఏ వనగా

1. ఉన్నత మధ్య తరగతుల ప్రజలు మధ్య పెరుగుతున్న అంతరాలను తగ్గించడానికి పని విద్యనుపయోగించుకోవాలి.
2. సమాజంలోని ఉత్పాదక పరిజ్ఞానాన్ని విద్యారంగానికి దిగుమతి చేసుకోవాలి. ఆజ్ఞాన సంపాదనను పాఠశాలలోకి ఆహ్వానించాలి.
3. విద్యా వ్యవస్థను ప్రభావవంతంగా సమర్ధంగా చేసే సాధనంగా పనిని గుర్తించాలి.
4. పని విద్యను కూడా పాఠ్యాంశ కార్యక్రమాలుగానే పరిగనించి మూల్యాంకన విధి విధానాలను కూడా పునర్నించుకొనాలని సూచించినది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా ప్రణాళికా పరిధి పత్రం – 2011 (ఎపిఎస్‌సిఎఫ్ – 2011)పని విద్య పాత్ర గురించి ఈ విధంగా సూచించినది.

1. పని విద్య వలన పిల్లలు తమ పాఠశాల అభ్యసనాన్ని నిజ సందర్భాలకు అనుగుణంగా, అర్థవంతంగా చేయడానికి సహాయపడుతుంది.
2. పిల్లలు సహజంగా ఉత్సాహవంతులై ఉంటారు. వారు తమ చేతులతో పనిచేయడం వల్ల సంతోషిస్తారు. వారు తాము ఉపయోగించే వివిధ ఉత్పత్తుల నిర్మాణ ప్రక్రియను తెలిసికోవాలనుకుంటారు.
3. విద్యాప్రణాళికలో పనిని భాగంగా చేయడం వల్ల ఉత్పాదక, పాఠశాల సమూహాల మధ్య అంతరాలను పూరించవచ్చు.
4. జ్ఞాన, సాంఘిక, భావావేశ రంగాలకు చెందిన వివిధ సామర్థ్యాల సముపార్జనకు పనివిద్య అవకాశాన్ని కల్పిస్తుంది. పని చేసేటప్పుడు శరీరం, మేధస్సు రెండూ పనిచేస్తాయి.
5. పిల్లల వివిధ పనుల బోధనా సామర్థ్యాలను గుర్తించేలా చేయడానికి 3 నుండి 10 తరగతుల టైం–టేబుల్‌లో పనిస్థానం కల్పించాలని మరియు వివిధ పని బోధనా సామర్థ్యాలను కూడా వివరించింది.

ఈ విధంగా వివిధ కమీషన్‌లు, కమిటీలు పని విద్య / పని అనుభవం పేరిట చదువులో భాగంగా నేర్పడానికి పాఠశాలల్లో ప్రవేశపెట్టినప్పటికీ పనివిద్య అమలుతీరు ప్రశ్నార్థకంగా మారినది. పనివిద్య మరియు బాలకార్మికతల భావనల గురించి స్పష్టంగా తెలియజేయవలసియున్నది.

**"నేర్చుకోవడానికి పని", "పనిద్వారా నేర్చుకోవడం – ఈ రెండింటి కారణంగా పనిని విద్యలో అంతర్భాగం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడినది.**

## పనివిద్య ఆవశ్యకత

పనిచేయడమనేది ఉల్లాసమో, వినోదమో కాకూడదు. పనిచేయడం అంటే పిల్లల్లో విలువలు, వైఖరులు మరియు నైపుణ్యాలు వృద్ధిచెందాలి. పని విద్యద్వారా కలిసిమెలసి పనిచేయడం, సృజనాత్మకత, బాధ్యత, గౌరవం, సహనం, క్రమశిక్షణ, ప్రసార నైపుణ్యాలు, సమాజంతో సత్సంబంధాలు వంటి లక్షణాలు పెంపొందుతాయి. అంతేగాక సమాజంలోని బడుగు, బలహీన వర్గాల పిల్లలను, వికలాంగులను, అల్పసంఖ్యాకుల పిల్లలను మరియు బాలికలను పనివిద్య ఆకర్షిస్తూ సమస్యలను, బలహీనతలను అధిగమించి సాధికారత సాధించేలా సహకరిస్తుంది.

## పని విద్య – ఉపాధ్యాయుని పాత్ర

పాఠశాలలు పని విద్యను అమలుచేయుటకు ముఖ్యంగా కింది విషయాలు దృష్టిలో ఉంచుకోవాలి. అవి:

- విద్యార్థుల స్థాయిని మరియు అందుబాటులో ఉన్న వనరులను దృష్టియందుంచుకొని పనిని కేటాయించాలి.
- వస్తుఉత్పత్తికి అవసరమైన పదార్థాలను సమకూర్చాలి. ఇందుకోసం ఉపాధ్యాయులు వాటికి సంబంధించిన వివరాలు అందించే వ్యక్తులనుగానీ, సంస్థలనుగానీ సంప్రదించాలి.
- విద్యార్థుల అభిరుచులు, అవసరాలు
- విద్యార్థుల వయస్సు, సామర్థ్యాలు.
- సిలబస్‌తో సహసంబంధం ఉండటం.
- విద్యార్థులు ఆ పనికి కేటాయించగలిగే సమయం.
- తల్లిదండ్రుల సహకారాలు.
- ఉపాధ్యాయులు కేవలం పర్యవేక్షకులుగానో, పనిని బోధించే వారుగాను కాకుండా విద్యార్థులతోపాటు పనిలో పాలుపంచుకోవాలి.
- సామర్థ్యాలను మూల్యాంకనం చేయు విధానాన్ని అవగాహనచేసికొని అమలుచేయాలి.
- జట్లుగా పనికృత్యాలను నిర్వహించేటప్పుడు, ఉత్సాహంగా పనిచేయగల విద్యార్థులను అంచనావేయాలి.
- విద్యార్థులు తయరుచేసిన ఉత్పత్తులను ప్రదర్శించడానికిగని, అమ్మడానికిగాని సమాజం యొక్క సహాయసహకారాలు అవసరం.
- పనివిద్య ప్రాధాన్యత గురించి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటుచేసి ప్రాధాన్యతను వారికి తెలియజేయాలి.
- వృత్తిపని వారిని (కమ్మరి, కుమ్మరి) పాఠశాలకు రప్పించి వారిచే విద్యార్థులకు అవగాహన కల్పించుట.
- పనివిద్యా లక్ష్యాలు / ఉద్దేశ్యాలు, బోధనా వ్యూహాలు, మదింపు విధానాలు
- విద్యార్థుల నేపథ్యంలాంటి అనేక అంశాలు ఉపాధ్యాయులు దృష్టియందుంచుకోవలసిన అవసరం ఉంది.

## 3.3 పనివిద్య : విషయ ప్రణాళిక మరియు విద్యా ప్రమాణాలు

## (Syllabus and Academic Standards)

### ఉపోద్ఘాతం

విషయ ప్రణళిక (Syllabus) అనేది విద్యా ప్రణాళిక (Curriculum) తో పాఠ్యవిషయానికి (Subject) సంబంధించినటువంటిది. విషయ ప్రణాళిక సాధారణంగా ఒక సబ్జెక్ట్‌లో బోధించాల్సిన విషయాలను వర్తిస్తుంది.

పని విద్య విషయ ప్రణాళికను ప్రధానంగా కింది అంశాలు వర్గీకరించవచ్చును.

- వ్యక్తిగత అవసరాలు, అంశాలకు సంబంధించినవి. అనగా ఆరోగ్యము, పరిశుభ్రత, దుస్తులు, ఆహారం.
- కుటుంబ సభ్యులుగా ఇంటికి సంబంధించినవి. గృహయాజమాన్యం.
- పాఠశాల, తరగతిగది, పాఠశాల జీవితానికి సంబంధించిన అంశాలు ఉదా: వినోదం, జనాభావిద్య.
- కళావిద్య, విజ్ఞానశాస్త్రం, సామాజికశాస్త్రం వంటి ఇతర సబ్జెక్టులద్వారా నేర్చుకొనే అంశాలు ఉదా: వస్తువుల తయారీ.
- సమాజానికి సంబంధించిన అంశాలు ఉదా: పర్యావరణవిద్య.
- ఉత్పాదకత, సృజనాత్మకత, వృత్తివిద్యలకు సంబంధించిన అంశాలు.
- తక్కువ ఖర్చుతో బోధనోపరణాలు (తక్కువ ఖర్చుతో / ఖర్చులేని ఉపకరణాల తయారీ)
- పని విద్య – విలువలు, ఉత్పాదక విలువలు, సౌందర్యవిలువలు, సహకారం, సేవాభావం, పనిపట్ల గౌరవం మొదలైనవి.

### పాఠ్యాంశాలు:

3వ తరగతి నుండి 10వ తరగతి వరకు పనివిద్యను ఒక విషయం (సబ్జెక్టు)గా అమలుపరుస్తారు. ఈ పాఠ్యాంశాలు పౌష్టికాహారం, ఆరోగ్యవిద్య, జనాభావిద్య, సాంస్కృతిక వైవిధ్యం–వినోదం, సామాజిక అంశాల అవగాహన – స్పందన, సమాచారం – డాక్యుమెంటేషన్, వస్తువులు – నమూనాల తయారీ, గృహయాజమాన్యం, వినియోగదారులు – విజ్ఞానం మరియు పర్యావరణ విద్య. ఈ పాఠ్యాంశాలు కేవలం మార్గదర్శకాలు మాత్రమే ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ శిక్షకులు, పాఠ్యప్రణాళికా రూపకర్తలు వారి వారి పరిస్థితులు / సందర్భాలను అనుగుణంగా పాఠ్యాంశాలను మార్చుకునే అవకాశం ఉంది.

పాఠ్యాంశాల ఆధారంగా వివిధ కృత్యాలు నిర్వహించుకొని విషయాన్ని అవగాహన చేసికొన వీలవుతుంది. అంశాన్ని వివరించి మైండ్ మ్యాప్‌కు సంబంధించిన అంశాలు రాబట్టేలా విద్యార్థులతో చర్చించి ఆ అంశంపై పూర్తి అవగాహన కల్పించాలి. తర్వాత ఆ ప్రధాన అంశంలోని కృత్యాలను పిల్లలతో చేయించాలి. ప్రతి ప్రధాన అంశానికి ఒక పూర్తి పీరియడ్‌ను కేటాయించాలి. ఒక్కొక్క కృత్యమునకు ఒక్కొక్క పీరియడ్‌ను కేటాయించాలి.

## పనివిద్య విషయసూచిక 3, 4, 5 తరగతలు

| 3, 4, 5 తరగతుల | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|
| 1. పౌష్టికాహారం | ఆహారపదార్థాల | ఆహారపదార్థాల | సమతుల ఆహారం |
| | సేకరణ, వర్గీకరణ | సేకరణ – వర్గీకరణ | ఆహారమేళా |
| 2. ఆరోగ్యవిద్య | పారిశుద్యం–వ్యక్తిగత | పారిశుధ్య అలవాట్లు | పారిశుద్యం – వస్తువుల |
| | శుభ్రత | పరిసరాల శుభ్రత | శుభ్రత |
| 3. జనాభా విద్య | తరగతి జనాభా | పాఠశాల జనాభా | వంశవృక్షం |
| 4. సాంస్కృతిక | ఇల్లు – తరగతిగది | కార్ట్యాన్ చిత్రాల | ఊయల తయారీ |
| వైవిధ్యం–వినోదం | అలంకరణ | ప్రదర్శన మరియు | సంగీత వాయిద్యాల |
| | | కార్టూన్ కథల పఠనం | పరిచయం (డప్పు, |
| డోలు, ఫ్లూటు, | | | |
| కోలాటం) | | | |
| 5. సామాజిక | కుటుంబంలో | తరగతి పాఠశాలలో | సమాజంపట్ల బాధ్యత |
| అంశాలపై | వ్యక్తిగత బాధ్యత | వ్యక్తిగత బాధ్యత | |
| అవగాహన–స్పందన | | | |
| 6. సమాచారం – | గోడపత్రిక–నిర్వహణ | పోస్టరు తయారీ | నోటీసులు, ఆహ్వానాలు |
| డాక్యుమెంటేషన్ | | | ప్రకనలు |
| 7. వస్తువుల నమూనాల | ఆకృతులు | ఆకృతులు | పూలదండలు, |
| తయారీ | నమూనాలు | నమూనాలు | డోర్‌మాట్స్, ఆకృతులు |
| 8. గృహ | ఇల్లు – వస్తువుల | ఇల్లు–ఇంటి పరిసరాల | ఇల్లు–మొక్కల |
| యాజమాన్యం | అమరిక | శుభ్రత | పెంపకం |
| 9. వినియోగదారుల | వస్తువులు – ధరలు | వస్తువుల ధరలను | తూనికలు – కొలతలు |
| విజ్ఞానం | | పోల్చడం | |
| 10. పర్యావరణ విద్య | జీవకారుణ్యం | ప్రకృతి – ఆకారాలు | పాఠశాలలో మొక్కల |
| | | క్రమాలు | పెంపకం – సంరక్షణ |

## 3.3 విషయ ప్రణాళిక మరియు విద్యాప్రమాణాలు

## (Syllabus and Academic Standards)

### విషయప్రణాళిక (Syllabus)

పాఠశాల పని విద్య విషయ ప్రణాళికలో ప్రధానంగా కింది అంశాలను చేర్చడం జరిగింది అవి:

1. పౌష్టికాహారం
2. ఆరోగ్యవిద్య
3. జనాభావిద్య
4. సాంస్కృతిక వైవిధ్యం – వినోదం
5. సామాజిక అంశాలపై అవగాహన – స్పందన
6. సమాచారం – డాక్యుమెంటేషన్
7. వస్తువులు, నమూనాల తయారీ
8. గృహయాజమాన్యం
9. వినియోగదారుల విజ్ఞానం
10. పర్యావరణ విద్య

చాత్రోపాధ్యాయులు పై అంశాలపై కొంత ప్రాథమిక అవగాహన కల్గియుండవలసిన అవసరం ఉంది. తద్వారా వాటిపై విద్యార్థులతో కృత్యాలు (Activity) నిర్వహించి విద్యాప్రమాణాలు (Academic Standards) సాధింపజేసే వీలుకల్గుతుంది.

### 1. పౌష్టికాహారం

మన అందరికి తెలిసిన నానుడి ఏమిటంటే "బతకడానికి తిందామా లేదా తినడానికి బతుకుదామా?" అని.

ఏది ఏమైనా జీవులైన ప్రతి ఒక్కరికి జీవన విధానాన్ని సాగించడానికి ఆహారం అవసరమని అందరు అంగీకరిస్తారు. మనం తీసుకొనే ఆహారం పోషక విలువలను కలిగి ఉండాలి. చాలా వరకు అనారోగ్యాలు మనం తీసికొనే ఆహారంపై ఆధారపడి ఉంటాయి. మోతాదు కంటే తక్కువ తీసుకొన్నా, ఎక్కువ తీసుకొన్నా అనారోగ్యాల పాలయ్యే పరిస్థితులను చూస్తున్నాము. కాబట్టి ఆహారపదార్థాల

అవగషాహన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని, అది చిన్న వయసు నుంచే అవగాహనకు దోహదంచేస్తే మరి లాభదాయకమని గుర్తించాలి.

ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ఉన్నవారు వివిధ రకాలైన ఆహారపదార్థాలను తీసుకొంటారని మనకందరికి తెలుసు. ఆహారపదార్థాలలో ప్రధానంగా ఉండేవి. 1. పిండిపదార్థాలు, 2. క్రొవ్వుపదార్థాలు, 3. మాంసకృత్తులు, 4. విటమిన్లు, 5. ఖనిజ లవణాలు, 6. నీరు.

నీటి మాటకొస్తే ప్రతి ఒక్కరు తప్పక రోజుకు 12 నుంచి 15 గ్లాసుల నీరు తాగవలసిన అవసరం ఉంది. మనం తీసికొన్న ఆహారం నుంచి మన జీవక్రియలకు కావలసిన శక్తి అందుతుందని మనకు తెలిసిన విషయమే.

మనం తీసుకొనే ఆహారాన్నిబట్టి మనిషి యొక్క శారీరక, మానసిక, ఎదుగుదల ఉంటుంది. ఆహారాన్ని వండకుండా తినేవి, వండి తినేవి, ఎండబెట్టి ఆహారంలో వినియోగించేవిగా వర్గీకరించవచ్చు.

ఏ యే ఆహారపదార్థాలను వండి తింటే వాటిలోని పోషకాలు నశిస్తాయి. వీటిని వండకుండా తినడం వలన వివిధ పోషకాలు లభిస్తాయి. పాలఉత్పత్తులను తయారుచేయడం, వాటిలోని పోషకాలను తెలుసుకోవడం, వివిధ ఆహార పదార్థాలను నిలువచేసే పద్ధతులు, పదార్థాలు, కారణాలు తెలిసికొనాలి. అంతేగాక కింది విషయాలపై అవగాహన కలిగియుండాలి.

- కూరగాయలను, ఆకుకూరలను ముక్కలుగా తరగడానికి ముందు కొద్దిసేపు ఉప్పునీటిలో నానబెట్టి శుభ్రపరచాలి.
- వీలైనంత వరకు ఆవిరిలో వండిన పదార్థాలను తినడం మంచిది.
- ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్ళీ,మళ్ళీ వాడకూడదు.
- బజారులో లభించే నిలువ ఆహార పదార్థాలలో రసాయనిక, కృత్రిమ పదార్థాలుంటాయి. కాబట్టి వీలైనంతవరకు వీటిని వాడకూడదు.
- ఎక్కువకాలం నిలువవుండే ఆహారపదార్థాలు, ఉప్పు మరియు చక్కెరలు అధికంగావుండే ఆహారపదార్థాలను తినడానికి ప్రోత్సహించరాదు.
- ప్యాక్ చేయబడిన పదార్థాలను ఉపయోగించే ముందు ఉపయోగించుటకు నిర్ధేశించిన సమయం, తయారుచేయడానికి ఉపయోగించిన పదార్థాలను చూసిన తర్వాత మాత్రమే వినియోగించాలి.

- సంప్రదాయకంగా ఇళ్ళలో తయారుచేబడ్డ ఆహారం తీసుకోవడానికే ప్రాధాన్యతనివ్వాలి.
- తినడానికి పండ్లని బాగా శుభ్రపరచాలి.
- కూరగాయల సలాడ్‌లు, సూప్‌లు, రసాలు, రాగిజీవ మొదలైనవి త్రాగడానికి ప్రోత్సహించాలి.

ఆహారపదార్థాల విశేషాలను ఇతరులకు తెలపడంకోసం విద్యార్థులను జట్లుగా చేసి వారిచే సంస్థలో సంవత్సరానికి ఒకసారి 'ఫుడ్ మేళా' నిర్వహించాలి.

## 2. ఆరోగ్యవిద్య

'ఆరోగ్యమే మహా భాగ్యం'

మన విద్యారుస్థలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవలసిన కర్తవ్యం మనదే. విద్యార్థులు శారీరకంగా, దృఢంగా, ఆరోగ్యంగా ఉండాలంటే వారు చేయవలసిన కార్యక్రమాలు, ఇంటిలో, బడిలో నిర్వర్తించవలసిన అంశాల గురించి తెలియజెప్పాల్సి ఉంటుంది.

శారీరకంగా బలంగా ఉండటానికి పోషక ఆహారం తీసికోవడం ఆరోగ్య సూత్రాలు పాటించడం. మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండడం,ఇంటిలోను, ఇంటి చుట్టుపక్కల పరిశు భ్రమైన వాతావరణం ఉండేటట్లు చూసుకోవాలి. దులవాట్లకు లోనుకాకుండా ఉండడం, మానసిక ప్రశాంతతకు యోగాభ్యాసాలు, వ్యాయామం అంటువ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసికోవడం. ప్రథమ చికిత్స మొదలగు అంశాలపై ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు గల విద్యార్థులకు అవగాహన కావాలి. మంచి అలవాట్లు, స్వీయ శుభ్రతను మెలకువలు తెలియజేయాలి.

ఆరోగ్యానికి మించిన మహాభాగ్యం లేదు అనే నానుడి ఉంది. కాని ఆ మహాభాగ్యం ఎప్పుడు అర్థమవుతుందంటే అనారోగ్యానికి గురైనప్పుడు, ఆరోగ్య విలువను తెలిసికొంటాం. ప్రతి ఒక్కరికి ఆరోగ్య అవగాహన అవసరం. ఆరోగ్య విద్య అంశంలో ఆరోగ్య ఆవశ్యకత, ప్రాముఖ్యతను నేర్చుకొంటారు.

పని విద్య లోని ఆరోగ్య విద్య అంశంలో మనం మన సంస్థలలో, పాఠశాలల్లో 'హెల్త్‌క్లబ్' లు మరియు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటుచేయాలి.

మన సంస్థల్లో 200, 300 విద్యార్థిని, విద్యార్థులు ఉంటారు. వీరిలో ఏదో ఒక నలత ఉండవచ్చు. అంటే ఉన్నట్లుండి జ్వరం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, కిందపడడం, దెబ్బ

తగలడం మొదలైన అత్యవసర ఆపదలు ఎదురవ్వవచ్చు. అప్పటికప్పుడు ఎవరి దగ్గరకు వెళ్ళాలి అన్న ప్రశ్న రావచ్చు. అందుకే మన సంస్థలో విద్యార్థుల మధ్య ఆరోగ్య అవగాహన కలిగి సేవచేయడానికి ఆసక్తిగల విద్యార్థుల మధ్య ఆరోగ్య అవగాహన కలిగి సేవచేయడానికి ఆసక్తిగల విద్యార్థులను ఒక పది మందిని జట్టుచేసి 'హెల్త్ క్లబ్' సభ్యులుగా చేస్తే వారు సంస్థలో ఎవరికైనా అనారోగ్యకరమైన అవసరత కలిగినప్పుడు హెల్త్‌క్లబ్ సభ్యులైనవారు, అత్యవసరంగా స్పందిస్తారు.

పని విద్య లోని ఆరోగ్య అంశంలో వైద్య శిబిరాలు ఒకభాగం. ఎలాగంటే ఆరోగ్య అవగాహన, మన పరిసర ప్రాంతాలలో, సమాజంలో కల్గించాలి. అలాచేయాలంటే వైద్య శిభిరాలు ఏర్పాటుచేయాలి. వీటి వలన "సమాజంతో సత్సంబంధాలు" అభివృద్ధి చేసికోవచ్చు.

మానసిక ఆరోగ్యం కోసం యోగ, ధ్యానం వంటి ప్రక్రియల వ్యాయామ ఉపాధ్యాయుల ద్వారా నిర్వహింపబడేటట్లు చేయాలి. ప్రతిరోజు ప్రార్థనా సమయానికి విద్యార్థులు ఖచ్చితంగా హాజరయ్యేటట్లు చూడటం, ప్రతి విద్యార్థి సూక్తిచెప్పడం, ప్రార్థనా గీతాలు పొందడంలో వ్యక్తిగతంగా / సామూహికంగా పాల్గొనడం చేయాలి. ప్రాథమిక స్థాయినుండి ఉన్నత స్థాయి వరకు గల విద్యార్థులను స్థాయిని బట్టి వారి వయస్సు ఆధారంగా ప్రథమ చికిత్సచేసే పద్దతిని నేర్పించాలి.

## 3. జనాభావిద్య

ఒకానొక సమయంలో ఒక ప్రదేశంలో నివసించే జీవులను జనాభాగా చెప్పవచ్చును. ఇది మనుషులకు సంబంధించినది కావచ్చు; జంతు వృక్షములకు సంబంధించి కూడా కావచ్చు.

జనాభాకు సంబంధించిన అంశాలు తెలుసుకోవడం చాలా అవసరం. ఒక సమాజం యొక్క అభివృద్ధి అక్కడ ఉండే జనాభాపై ఆధారపడుతుంది. జనాభాలో ఒక తరం నుండి ఇంకో తరానికి మారుతుంది. ప్రత్యుత్పత్తి అనే ప్రక్రియ జనాభాను పూర్తిస్తుంది.

ఒక సమాజ నిర్మాణంలో జనాభా అంశాలు చాలా ముఖ్యమైనవి. ఉదాహరణకు ఒక ప్రాంతంలో ఉండే ప్రజలెంతమంది, వారిలో స్త్రీ పురుషులు సంఖ్య ఎంత? వృద్ధుల సంఖ్య, చిన్నపిల్లల సంఖ్య మొదలగు అంశాలు ఎలాంటి మార్పులకు గురిఅవుతున్నాయో కూడా చాలా ముఖ్యమైన అంశం.

సమాజ అభివృద్ధిలో కూడా జనానా ప్రాధాన్యత ఎంతోవుంది. ప్రణాళికల తయారీ మరియు కార్యక్రమాల అమలు అన్నీకూడా జనాభాను దృష్టిలో ఉంచుకొనే జరుగుతాయి. వలసలు కూడా జనాభాలో చాలా ముఖ్యమైన అంశం. ఈ విషయాలన్నీ విద్యార్థులకు అవగాహన కలగాలి. అందుకని జనాభా అంశాలకు సంబంధించిన కొన్ని కృత్యాలను విద్యార్థులకు ఏర్పాటుచేయాలి.

జనాభా పెరుగుదల మరియు తరుగుదల సమాజాభివృద్ధిని చాలా ప్రభావితం చేస్తుంది. మనుషుల జనాభాతోపాటు జంతు, వృక్షాలకు సంబంధించిన విషయాలు కూడా చాలా ముఖ్యమైనవి. ఆవాస ప్రాంతంలో జరిగే మార్పులు, వాటికి కారణాలు, మార్పుల పర్యవసానాలు అనే అంశాలు విద్యార్థులు తెలుసుకోవాలి.

ఇప్పటివరకూ మనం అధిక జనాభాను ఒక భారంగా భావించే వాళ్ళం. ప్రస్తుతం ప్రపంచీకరణలో భాగంగా భావించే వాళ్ళం. ప్రస్తుతం ప్రపంచీకరణలో భాగంగా జనాభా అనేది ఒక వనరుగా మారింది. మనదేశం నుండి ఎంతో మంది విదేశాలకు వెళ్ళి అక్కడ వారు తమ సేవలందించి ఎంతో డబ్బును తిరిగి దేశానికి పంపడం నిజంగా ఒక అద్భుత అవకాశం. కావున సమర్థత ఉన్న జనాభా భారం కాదనే సత్యాన్ని ఈ రోజు గమనిస్తున్నాం. దీర్ఘకాలిక ప్రణాళికలతో ప్రజలందరికీ కావలసిన సదుపాయాలు సమకూర్చుకోవాలి. పట్టణీకరణను అదుపుచేయుటకు గ్రామాలను అభివృద్ధిచేయాలి.

## 4. సాంస్కృతిక వైవిధ్యం – వినోదం

మన శరీరంలో 9 రకాలైన భిన్న వ్యవస్థలు పనిచేస్తున్నను అవి అన్నియు ఒకదానితో ఒకటి కలిసి మెలిసి పనిచేయడం వలననే మనం ఒక మనిషిగా ఆరోగ్యంగా జీవించగల్గుచున్నాం. 'భిన్నత్వంలో ఏకత్వం' 'కలిసి ఉంటే కలదు సుఖం' అనే సత్యాలను మన శరీరం పనిచేసే విధానాన్ని చూసి నేర్చుకోవచ్చు.

మన చుట్టూ వున్న ప్రకృతిలో వివిధ రకాలైన మొక్కలు, జంతువులు మరియు గాలి, నీరు, నేల, నిప్పు, శక్తి ఒక దానితో ఒకటి సమన్వయ సంకీర్ణ నియమాలతో భిన్నత్వంలో ఏకత్వంలో పనిచేయడం వలననే ప్రకృతి,ఒక ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తుంది. అలా లేనట్లయితే ప్రళయం, వినాశనం మనం చవిచూడవలసి వస్తుంది.

మనదేశంలో భిన్నజాతులు, మతాలు, కులాలు, తెగలు, భాషలు, వేషధారణలు, పండుగలు, అలంకరణలు, ఆహారం, ఆరోగ్యం అలవాట్లు ఉన్నాయి. అయితే వాటి ఆవిర్భావములోని మూల భావనలను, ఉద్దేశాలను అర్థంచేసికొని ఒక దానితో మరొకటి అంతర్లీనం చేసి అన్నిటిని చూడగల్గితే, సహనశీలత ఉంటే మానవ జీవితం ఆనందమయమవుతుంది. ఈ ప్రపంచం ఒక వసుదైక కుటుంబంగా విలసిల్లుతుంది. ఈ భూమి ఒక స్వర్గతుల్యమవుతుంది.

ఒకరు మరొకరి ఆచారాలను, అలవాట్లను, అలంకరణను గౌరవించడం అనేది నాగరికతకు అర్థం. అలాంటి నైపుణ్యాల్ని లక్షణాల్ని ప్రశాంతమైన ఆనందదాయకమైన సంఘజీవనం కోసం మనం పెంపొందించుకోవలసిన అవసరం ఎంతైనా వుంది.

భాషకు అనేకం. ఒక్క మన భారతదేశంలోనే సుమారు 800 భాషలకు పైగా ఉన్నాయి. అందులో లిపిలో వున్నవి కొన్ని మాత్రమే. అందులో అధికార భాషలుగా తెలుగు ఉన్న రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాలలో ఉపయోగించే పదాలలో చాలా భిన్నత్వం కనిపిస్తుంది.

ఏది ఏమైనప్పటికి అన్ని ప్రాంతాలవారి భాషలను అర్థంచేసికొని, ఆనందించి, అభిమానించి గౌరవం పొందగలిగే సంస్కారం, లక్షణాలు, నైపుణ్యాలు మనం కలిగివుండడం అవసరం. అప్పుడే అందరం కలిసిమెలసి హాయిగా వుండగల్గుతాం. సాంఘిక సమన్వయం, సంకీర్ణత సాధించగల్గుతాము.

ఆహారపు అలవాట్లు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రీతిలో వాడుకలో వుంటాయి. కాని అన్ని ప్రాంతాల, అన్ని రకాల వంటకాలను, ఆహారపదార్థాలను ఇష్టపడగల్గడం ............. తినగల్గడం అనేది మన నైపుణ్యం, ఏకత్వంను 'రుచి' ని చూడగల్గిన అదృష్టవంతులవుతాము.

పాఠశాల స్థాయినుండి పిల్లలందరిలో మన సంస్కృతి సాంప్రదాయాలపట్ల గౌరవం కలిగివుండేట్లు అదే మాదిరి ఇతరుల సంస్కృతిని కూడా గౌరవించే విధంగా అవగాహన కలిగించడానికి వివిధ కృత్యాలు నిర్వహించాలి. ప్రతి కుటుంబానికి ఒక జీవన వైవిద్యం ఉంటుంది. అలాగే గ్రామము, ఒక ప్రాంతం, ఒకే దేశానికి కూడా ప్రత్యేకవైవిధ్యం ఉంటుంది. ఇది పూలమాలలోని దారం లాంటిది. దీనిని ప్రజలు అర్థంచేసికోవాలి మరియు వారి జీవన విధానాలు భాగంచేసికోవాలి. అందుకోసం ఉపాధ్యాయలు ఈ సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుతు ముందు తరాలకు తీసుకెళ్ళే గురుతర బాధ్యతను చేపట్టాలి.

## 5. సామాజిక అంశాలపై అవగాహన – స్పందన

మానవుడు సంఘజీవి. పాఠశాల సమాజంలో ఒక భాగం. కుటుంబాలు పిల్లలకు వ్యక్తిగత అవసరాలు తీర్చుకొనే నైపుణ్యాలు అందిస్తాయి. పూర్వకాలంలో వృత్తినైపుణ్యాలుకూ అందించేవి, కుటుంబం నుండి ఇరుగు పొరుగు వారితో ఆడుకొనే సమయంలో సహకారం, కలిసి పనిచేయడం అందులోని  ఆనందాన్ని గ్రహిస్తారు. పాఠశాల విద్యార్థులను ఒక పరిపూర్ణ సంఘసభ్యులుగా తయారుచేయడంలో తర్ఫీదునిస్తుంది. ఒక వ్యక్తి తన అవసరాలు తీర్చుకొంటూ ఏదో ఒకవృత్తిని చేపడుతూ తన ఆర్థిక అవసరాలు తీర్చుకోవడంతోబాటు, సమాజాభివృద్ధికి కూడా సహాయపడతారు. ఈ విధంగా సమాజంలోని సభ్యులందిరి సమిష్టి ఆలోచనలే సుమారు అభివృద్ధికి తోడ్పడతాయి.

ప్రతి వ్యక్తి తన అభివృద్ధిని ఏ విధంగా అయితే సమాజ సహకారం తీసుకుంటున్నాడో అదేవిధంగా ముందుతరాల అభివృద్ధికి కూడా తనవంతు సహాయ సహకారాలు సమాజానికి

అందించాల్సి ఉంటుంది. అంటే సమాజ అభివృద్ధికి తనవంతు సహకారం అందించడాన్ని సామాజిక స్పృహ, సామాజిక అంశాలపై స్పందన అంటాము.

పాఠశాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాల ద్వారా కలిసి జీవించడంలో ఉండే ఆనందాన్ని విద్యార్థులు గ్రహించే విధంగా కార్యక్రమాలు నిర్వహించి సామాజిక సమస్యలపై సరియైన అవగాహనను పెంపొందింపజేయాలి.

లింగవివక్ష నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణ, లంచగొండితనం నిర్మూలన, అత్యాచారాలు రూపమాపడం, సామాజిక సంపదను పరిరక్షించుట, పర్యావరణ పరిరక్షణ, ప్రజలందిర కనీస అవసరాలు తీర్చుట, వృద్ధుల, వికలాంగుల సంరక్షణ వంటి అంశాలతో సరియైన అవగాహన కలిగి అండేటట్లు విద్యార్థులను తయారుచేయాలి. సమాజంలో పనిచేసే వివిధ స్వచ్ఛంద సంస్థల్లో పనిచేసి పై కార్యక్రమాల అమలులో కృషిచేయుట.

సమాజం అంటే తను తన కుటుంబం మాత్రమే కాదు యావత్ ప్రపంచం కూడా, "వనరులు ఒక్కరివి కాదు అందరివి" అనే విశాల దృక్పథం అలవాటుచేయాలి. అప్పుడే సామాజిక అంశాలపట్ల హక్కులతో పాటుగా బాధ్యతలు మరింతగా నిర్వర్తించుటకు వీలవుతుంది. పాఠశాలలో ఉపాధ్యాయులు, కుటుంబాలలో పెద్దలు సామాజిక అంశాలను చక్కగా ఆచరిస్తున్నట్లయితే పిల్లలు అలవాటు చేసికొని ఆచరిస్తారు. ఊరడే చెప్పినంత మాత్రాన ఆచరించడం జరగదు.

## 6. సమాచారం – డాక్యుమెంటేషన్

మన నిత్య జీవితంలో ఎన్నో సంఘటనలు, విషయాలు జరుగుతుంటాయి. వీటికి సంబంధించిన సమాచారం కొన్ని రోజులు తరువాత మనం మరిచిపోతుంటాము. అయితే వాటికి సంబంధించిన అంశాలను గూర్చి తెలిసికోవాలంటే దానికి ఆధారాలు ఉండాలి. అందుకని ముఖ్య విషయాలను అచ్చురూపంలో అంటే కరపత్రాలు, పోస్టర్‌లు, బుక్‌లెట్స్, గోడపత్రికలు, ఫోటోల రూపంలోగాని మరియు వీడియోల రూపంలోగాని భద్రపరచవచ్చు.

ప్రతి ముఖ్యాంశాన్ని డాక్యుమెంటేషన్ చేయడం విద్యార్థులకు నేర్పినట్లయితే తిరగి దానిని ఎప్పుడైన ఉపయోగించుకోవడంగాని, ఎవరికైనా సమర్పించడానికిగాని ఉపయోగపడుతుంది.

పాఠశాలలో జరిగే చిన్న చిన్న కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని రికార్డుచేయడమే డాక్యుమెంటేషన్. ఏదైన కార్యక్రమం జరిగిన తరువాత దానికి సంబంధించిన విషయాలను క్రమపద్ధతిలో రాయించవచ్చు. తల్లిదండ్రుల సమావేశం జరిగినప్పుడు సమావేశ అంశాలను కూడ రికార్డుచేయించవచ్చును.

విద్యార్థుల సృజనాత్మక అంశాలకు సంబంధించిన అంశాలను అనగా కథలు, గేయాలు, చిత్రపటలు మొదలగు వాటిని డాక్యుమెంటేషన్ ద్వారా భద్రపరచవచ్చు. గోడపత్రికలో ఉంచిన అంశాలన్నింటిని కూడ ఒక పుస్తకరూపంలో తయారుచేసి తర్వాత మాస సంచికగా కూడా విడుదల చేయవచ్చును. దీనిని కళాత్మకంగా చేయడంకూడా ముఖ్యమైన అంశం.

## 7. వస్తువులు, నమూనాల తయారీ

వస్తువులు – నమూనాలు తయారీ ద్వారా పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించడ,, వ్యర్థ పదార్థాలనుండి తక్కువ ఖర్చుతో వస్తువులు తయారుచేయుట, జట్టు స్ఫూర్తిని పెంపొందించడం, వారిలోని నైపుణ్యాల ప్రదర్శనకు, ఇతరుల నైపుణ్యాన్ని ప్రశ్నించుటకు, పనిచేసేటప్పుడు పనిలో నిమగ్నమవడం ద్వారా ఏకాగ్రతను పెంపొందించడం, సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ మొదలైనవి అభివృద్ధిచేయడానికి ఉద్దేశించబడినది.

ఈ అంశములు చేసే కార్యక్రమాలన్నీ కూడా పిల్లలకు వ్యక్తిగతంగాను, ఆర్థికంగాను, సామాజికంగాను, పర్యావరణ పరిరక్షణకు మరియు నైపుణ్యాలు మెరుగుపరుచుకొనుటకు, సహాయపడతాయి. అలాగే భవిష్యత్తులో తామెంచుకునే రంగానికి పునాదిగా ఉపయోగపడతాయి.

**కృత్యాలు:**

- మట్టితో విద్యార్థులు వంటపాత్రలు, జంతువులు వ్యవసాయ పనిముట్లు, మనుషుల బొమ్మలు, దేవతలు, ప్రదేశాలు నమూనాలు తయారుచేయవచ్చు.
- కాగితంతో పడవలు, దుస్తులు, ఆటవస్తువులు, పెన్‌స్టాండు మొదలైనవి తయారుచేయవచ్చు.
- క్యాండిల్స్, వ్యాజలిన్, చాక్‌పీస్‌లు మొదలైనవి తయారుచేయవచ్చు.
- బైండింగ్, ప్యాడ్లు, కవర్లు తయారుచేవచ్చు.

ఈ విధంగా వ్యర్థలనుండి అర్థవంతమైన వస్తువుల నమూనాలు తయారుచేయడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, ఆనందం, ఏకాగ్రత, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక స్వావలంబన,జట్టు భావన మరియు సంతృప్తి వంటి లక్షణాలు అభివృద్ధి అవుతాయి.

## 8. గృహయాజమాన్యం

ఒక వ్యక్తిగాని, వ్యవస్థగాని తమ దగ్గరున్న వస్తువులను, వనరులను ఒక క్రమమైన పద్ధతి / మార్గంలో అమర్చుకొని, నిర్వహించి వినియోగించుకున్నప్పుడే నిర్వహణ మరియు ఆచరణాత్మక క్రియా విధానంలో ఎటువంటి వృధాచేయకుండా సకాలంలో తమ లక్ష్యాలను, పనులను నిర్వర్తించుకొనగల్గుతారు. ఇలా చేయబడే / నిర్వహించబడే విధానాన్ని యాజమాన్యం అని అంటారు. యాజమాన్యం అనేది ఒక వ్యక్తికి, కుటుంబానికి, సమాజానికి దేశానికి సంబంధించినది కావచ్చు.

మన ఇంటిలోని వస్తువులను, వనరులను సక్రమంగా అమర్చుకొని, ఎక్కడ ఎలాంటి వృధా లేకుండా, మన పనులు చక్కగా నిర్వహించుకోగల్గినట్లు మనము ఇంటిలోని ప్రతి ఒక్కరు వారి వారి పనులు చేసికొనగల్గినట్లయితే దాని గృహ / ఇంటి యాజమాన్యం (House Management) అంటారు.

అందులో ప్రధానంగా ఆర్థిక యాజమాన్యం (Financial Management) మరియు భావావేశ యాజమాన్యం (Emotional Management) లు చోటుచేసికొంటాయి.

**ఆర్థిక యాజమాన్యం** (Financial Management):

ఒక కుటుంబం తన ఆదాయంలో ఏయే పనులకు, ఏ యే అవకాశాలకు ఎంతెంత ఖర్చుపెడుతుంటారు. వివిధ అంశాలు, అవసరాలపై చేసే ఖర్చుల పట్ల విశ్లేషణాత్మక వివరణ అవగాహన కల్గియుండాలి. అప్పుడే అందులోని లోటుపాట్లను సరిచేసికొని ఆలాంటి యజమాని విజయవంతంగా గృహనిర్వహణ బాధ్యతను నిర్వహించగల్గుతారు. ఇలాంటి విషయాలపై పిల్లలకు కూడా అవగాహన కల్పించడం అవసరం.

**భావావేశ యాజమాన్యం** (Emotional Management):

ఇంటిలోని ఇద్దరు వ్యక్తుల మధ్య కోపాలు, ఘర్షణలు చోటుచేసికొన్నప్పుడు ఎవరైన మూడవ వ్యక్తి ఆ సన్నివేశంలో ప్రవేశించి పరిష్కారం చేయవలసి వుంటుంది. కోపావేశాలు మితిమీరితే కుటుంబ ఐకమత్యం చెడిపోయే ప్రమాదం ఉంటుంది. అలాగే కుటుంబ బయట విషయాల్లో కూడా భావావేశ సమతుల్యం పాటించవలసి వుంటుంది.

**గృహ యాజమాన్యం** (House Management):

సాధారణంగా మన ఇళ్ళలో ఎలక్ట్రికల్ గృహోపకరణాలకు చిన్న చిన్న రిపేర్లు వస్తుంటాయి. అలాంటివి ఇతరులపై ఆధారపడకుండా మనమే చేసికోగలగడం. ఉదా: కరంటు

ఫీజు వేసికొనడం, స్విచ్‌లు బిగించడం, కొళాయి వదులయితే బిగించడం వంటి వాటిని చేసికొనడం కోసం ప్లంబింగ్, ఎలక్ట్రికల్ కిట్‌లను ఏర్పాటుచేసి కోవడం చేయాలి. దీనివలన సమయం, డబ్బు, శ్రమను ఆదాచేసిన వారమవుతాము.

అంతేగాక మన ఇంటిలోని వస్తువులను అమర్చుకొనేటప్పుడు స్థలం వృధా కాకుండా చూసుకోవాలి. అలాగే ఇంటిలో ఉండేవారు ఎవరికి సంబంధించిన వస్తువులు వారు స్థలం వృధా కాకుండా, అలంకరణాత్మకంగా అమర్చుకొనగలిగే నైపుణ్యాన్ని మనం అలవరచుకోవడం మరియు మన పిల్లలకు నేర్పించడం ఎంతైనా అవసరం. అప్పుడే ఇల్లు పరిశుభ్రంగా, అందంగా, ఆకర్షణీయంగా వుంటుంది. అందుకు మనం పిల్లల్లో ఎలాంటి నైపుణ్యాల్ని పెంపొందించాలో ఆలోచించాలి. మార్గాల్ని అన్వేషించాలి.

## 9. వినియోగదారుల విజ్ఞానం

ఒక వ్యక్తి ఏదేని ఒక వస్తువునుగాని, ఉత్పత్తులనుగాని కొన్నప్పుడు అతనిని 'వినియోగదారుడు' అని అంటారు. వినియోగదారుడికి తాను కొన్న వస్తువు యొక్క ధరకు తగినటువంటి పరిమాణం, నాణ్యత, ఆ వస్తువు సక్రమంగా పనిచేయు కాలం లాంటి విషయాలను తెలిసుకొనే హక్కు ఉంటుంది. ఆ ఉత్పత్తి తయారుచేసి మార్కెట్‌లోనికి వదలిన ఉత్పత్తిదారుడు, వినియోగదారుడికి బద్దుడై, సమాధానపరుడై ఉంటాడు. ఉత్పత్తిదారుడు ఒక ఉత్పత్తిని తయారుచేసి పాకింగ్‌చేసిన తరువాత ఆ పాకెట్‌పై ఖచ్చితమైన ధర (M.R.P.), బరువు, తయారుచేసిన తేది, ఆ ఉత్పత్తులను ఎంతకాలం వరకు వినియోగించుకోవచ్చు మరియు ఉత్పత్తిదారుని యొక్క వివరములు ముద్రించబడి వుంటాయి.

వివిధ రకాల సేవలకు సంబంధించిన అంశాలలో కూడా వినియోగదారునికి హక్కులు ఉన్నాయి. ఉదా: వైద్య సేవలు, బ్యాంకుసేవలు, విద్యాసంస్థల సేవలు, వివిధ రకాల ప్రభుత్వసేవలు అంటే టెలిఫోన్, కరెంట్ మదలైనవి.

అలాగే ఒక వినియోగదారుడు కూడ, మార్కెట్‌లో ఏదేని ఒక వస్తువును కొనేటప్పుడు దాని పాకెట్‌పైన వున్న వివరాలన్ని చదువుకొని, కనుక్కోవలసిన అవసరం, బాధ్యత తనపై వుంటుంది. పై వివరాలను తెలిసికొని తాను సంతృప్తిపడిన తర్వాత ఆవస్తువును కొనుక్కొనే అవసరముంది. అలా కొనుక్కున్న తర్వాత ఉత్పత్తికి సంబంధించిన విషయాలలో ఏమైనా పొరపాటు జరిగిన వినియోగదారుడు, ఉత్పత్తిదారుడిని చట్టరీత్యా ప్రశ్నించే హక్కు వంటుంది.

వినియోగదారుల హక్కులను కాపాడేందుకు ఒక వ్యవస్థ వుంటుంది. దానినే 'వినియోగదారుల ఫోరమ్' (Consumer Forum) అని అంటారు.

వినియోగదారుడు, ఏదేని ఒక వస్తువును (ఉత్పత్తిని) కొన్న తరువాత, దాని ఖచ్చితమైన ధర (M.R.P.) లో తేడాగాని, పరిమాణం, బరువు, ధరకు తగ్గ విలువ లాంటివి, సక్రమంగా పనిచేయకపోయిన వినియోగదారుడు న్యాయంకోసం వినియోగదారుల ఫోరంకు రిపోర్టుచేసే అవకాశం, హక్కు కలిగివుంటాడు.

వాస్తవాలను విచారించిన తరువాత వినియోగదారుల ఫోరమ్ ఉత్పత్తిదారుడిపై తగు క్రమశిక్షణ చర్య తీసికొని ఉత్పత్తిదారుడిని బద్దుడనుచేసి, వినియోగదారునికి మేలు, సహాయంచేసే అవకాశం వుంది. ఈ విషయం ఏదేని ఒక వస్తువు ఉదాహరణకు టూత్‌పేస్ట్ దగ్గర నుంచి ఎలక్ట్రానిక్ పరికరములు, వాహనములు ఏదేని ఇతర దైనందిన అవసరాల అన్నింటిపైన వర్తిస్తుంది.

వినియోగదారుల ఫోరమ్‌లు ముఖ్యమైన పట్టణాల్లో, జిల్ల కేంద్రాలు మరియు రాష్ట్ర కేంద్రాలలో వుంటాయి. దాని చిరునామా వివరాలను తెలిసికొని దాని సేవలు వినియోగదారుడు పొందవచ్చును. అందుకని ప్రతి వస్తువు మార్కెట్‌లో కొనుక్కొనే మనుపు ఉత్పత్తికి సంబంధించిన వివరాలు తెలిసికొనవలసిన అవసరం ఉంది. అందుకు సంబంధించిన నైపుణ్యాలను వినియోగదారుడు పెంపొందించుకోవలసిన అవసరం ఉంది. అది ఎలా పెంపొందించాలి. సామాన్య ప్రజలకు కూడా ఈ విషయాల గురించి అవగాహన కల్గించాలి.

## 10. పర్యావరణ విద్య

పర్యావరణం అంటే 'చుట్టూ ఉండేది'. అంటే చుట్టూ ఉన్న జీవ, నిర్జీవ పదార్థము అని చెప్పవచ్చు.

మానవుడికి తన సంస్కృతి, తనచుట్టూ ఉన్న జీవ, భౌతిక వాతావరణానికి మధ్య ఉన్న పరస్పర సంబంధాన్ని అర్థంచేసికోగలిగితే నైపుణ్యాలను, వైఖరులను, విలువలను పెంపొందింపజేసి పర్యావరణంపట్ల పూర్తి అవగాహన కలిగి, జాగరూకతతో సామూహికంగా చర్యలు తీసికొనే పరిజ్ఞానాన్ని కలిగించే ప్రక్రియనే పర్యావరణ విద్య అంటారు.

సుప్రీమ్‌కోర్టు పర్యావరణ విద్యను అన్ని స్థాయిలలో తప్పనిసరిగా ప్రవేశపెట్టాలని సూచించింది. ఆ ఆదేశాల ప్రకారం పర్యావరణ విద్యను అన్ని విద్యాస్థాయిలలో ప్రవేశపెట్టడం జరిగింది.

నేడు ఉత్పత్తి, సేవల వినియోగం అధికం కావడాన్ని కట్టడాన్ని, నిర్మాణాలను అభివృద్ధిగా పరిగణిస్తున్నరే తప్ప, సహజ వనరుల సంరక్షణను, మెరుగుదలను, దానికి అవసరమైన అవగాహన

కల్పించడాన్ని అభివృద్ధికి అవసరమైన ఒక ముఖ్య అంశంగా గుర్తించడంలేదు. పర్యావరణం క్షీణించిపోవడం లేదా కలుషితం కావడం వంటి వాటిని భవిష్యత్తులో అభివృద్ధిని కుంటుపరచేవిగా పరిగణించడంలేదు.

ప్రపంచ వ్యాప్తంగా నేడు గ్లోబల్ వార్మింగ్, ఓజోన్‌పొర తరిగిపోవడం, జీవన వైవిధ్యం అంతరించిపోవడం వంటి పర్యావరణ సమస్యలను ఎదుర్కొంటున్నాం. పర్యావరణ సమస్యలపై అవగాహన కల్గించుటకు విద్యార్థులకు పర్యావరణ విద్య సమస్యలను పనివిద్యలో ప్రధానాంశంగా ఉంచారు.

మన పాఠశాలలోని వాతావరణంలో చెట్లను పెంచడం, వర్షాకాలంలో కొత్త మొక్కలను వాడటం, విత్తనాలు చల్లడం వంటి కార్యక్రమాలను చేపట్టి పాఠశాల ప్రశాంతంగా ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటుచేయాలి.

బడితోట పెంపకంలో తీసికొనే సోపానాలు, జాగ్రత్తలు మెలకువల గురించి విద్యార్థులకు తెలియజేయాలి. బడి ప్రారంభం నుండి మూసేవరకు విద్యసంవత్సరంలో బడితోటకు చేపట్టవలసిన కార్యాచరణాన్ని పూర్తిచేయాలి.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాలలో ఈ కింది కార్యక్రమాలు నిర్వహించాలి.

**బడితోట:**

విద్యార్థుల బడి తోటలోని మొక్కలను దత్తత తీసికొనేటట్లు ప్రణాళికను రూపొందించాలి. తరగతి ఉపాధ్యాయుని పర్యవేక్షణలో తోటపని నిర్వహణ ఉండాలి. సెలవుల్లో కూడా బడి దగ్గర్లో గల విద్యార్థులకు తోటపనిని అప్పగించడంచేయాలి.

**కంపోస్టు ఎరువు తయారీ:**

బడిలో వచ్చే చెత్తను వినియోగించి కంపోస్టు ఎరువు తయారుచేయవచ్చు.

తరగతి గదిని పరిశుభ్రంగా ఉంచడంలోను పాఠశాల ఆవరణను శుభ్రంచేయడంలోను తడి, పొడి చెత్తలను వేర్వేరుగా చేసి బడి ఆవరణలో ఒక మూల గోతిని తవ్వి ఆ చెత్తను వేసి మట్టితో కప్పివేయాలి. అవి కొంత కాలానికి కుళ్ళి సహజమైన ఎరువుగా మారుతుంది.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాలలోని మరుగుదొడ్డిలో నీటి వాడకం ఏర్పాటుచేసి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలి. మురుగు ప్రదేశాలలో డి.టి.టి. వేయడం, దోమలు పెరగకుండా మురుగు కుంటల్లో కిరసనాయిల్ చల్లుట వంటివి చేయాలి.

**పని విద్య – విద్యాప్రమాణాలు (Academic Standards of Work Education)**

1. నమూనాలు, వస్తువుల తయారీ
2. పనిముట్లు సామగ్రి వినియోగం
3. వ్యక్తుల సేవల వినియోగం
4. ఉత్సవాలలో పాల్గొనడం
5. సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడం, బాధ్యతలను నిర్వహించడం
6. శ్రమదానం – స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాల నిర్వహణ మరియు పాల్గొనడం.

పని విద్య లోని విభాగాలన్నీ పై విద్యప్రమాణాల ద్వారా సాధించాలి. పిల్లల్లో సొంతంగా నమూనాలు, వస్తువులను తయారుచేయడం, పనిముట్లను చక్కగా వినియోగించడం, సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం మొదలైనవన్నీ విద్యార్థులు చేసేలా విద్యాప్రమాణాలున్నాయి. పిల్లలు సాధించిన ప్రగతిని సంగ్రహణాత్మక మూల్యాంకనం సందర్భంలో పరిశీలించాలి. వారి నైపుణ్యాన్ని బట్టి మార్కులు కేటాయించాలి. మార్కులను విద్యాప్రమాణాల వారీగా కేటాయించాలి.

## 3.4 పనివిద్య – ముగింపు

పిల్లల సమగ్రాభివృద్ధికి ఉన్నత మానవ ప్రవర్తనను తీర్చిదిద్దేందుకు పనివిద్య చక్కగా ఉపయోగపడుతుందని మనకు తెలుసు. పని విద్యలో పౌష్టికాహారం, ఆరోగ్యవిద్య, జనాభావిద్య, గృహ యాజమాన్యం, వినియోగదారుల విజ్ఞానం, వస్తువులు నమూనా, సమాచారం, నివేదిక తయారీ, సామాజిక అంశాలపై అవగాహన మొదలైన అంశాలుంటాయి. తరగతి వారీగా నిర్ధారించిన విషయ ప్రణాళికను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుడు అభ్యసన అనుభవాలు కల్పించాలి. పిల్లలు ఆయా అంశాలలో పాల్గొని తరగతిలో నిర్దేశించిన నైపుణ్యాలు విద్యాప్రమాణాలు సాధిస్తారు.

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా పనివిద్యలో పిల్లల ప్రగతిని నిరంతరం పరిశీలన ద్వారా మూల్యాంకనం చేయాలి. ఆయా అంశాల్లో పిల్లలు పాల్గొంటున్న విధానాన్ని, పొందుతున్న నైపుణ్యాలను, ప్రదర్శిస్తున్న విధానాన్ని నిశితంగా పరిశీలించాలి, మరింతగా మెరుగుపరచుకోవడానికి సూచనలు ఇవ్వాలి. పిల్లల ప్రగతిని సంగ్రహణాత్మక మూల్యాంకనంలో నమోదుచేయాలి. పిల్లలు కింది విద్యాప్రమాణాలు ఎంతవరకు సాధించబడ్డాయో గుర్తించాలి. పనిముట్ల వినియోగం, వస్తువుల తయారీ, పాఠశాలలో జరుగుచున్న కార్యక్రమాలలో పాల్గొనుట, బాధ్యతలను నిర్వహించుట, అంతర కరికులమ్ కార్యక్రమాలలో(Ex: Health Checkup, బడితోట) పాల్గొనుట, సామాజిక కార్యక్రమాలు, శ్రమదానం స్వచ్ఛభారత్ కార్యక్రమాలలో పాల్గొనుట.

1 నుండి 8 తరగతులలో సంగ్రహణాత్మక మూల్యాంకనంలో మార్కుల శాతం, గ్రేడు, వివరణాత్మక సూచికలు కింది విధంగా ఉంటాయి.

| శాతం | గ్రేడు | వివరణాత్మక సూచికలు |
|---|---|---|
| 91 – 100 | A+ | అత్యున్నత ప్రతిభ కనబరిచారు. కొనసాగించండి. |
| 71 – 90 | A | చాలా బాగున్నది. అత్యున్నతి ప్రతిభ కనబరచడానికి కృషిచేయండి |
| 51 – 70 | B+ | బాగుంది. మీరు ఇంకొంచెం కృషిచేస్తే ఇంకా పై స్థాయికి చేరగలరు. |
| 41 – 50 | B | ఫరవాలేదు. మీరు ఇంకా కృషిచేస్తే ఇంకా మంచి ఫలితాలు సాధించగలరు. |
| 0 – 40 | C | నామమాత్రంగా చేస్తున్నారు. ఉపాధ్యాయుని సహాయం అవసరం. |

విద్యార్థి ప్రగతిని సి.సి.ఇ. రిజిష్టరులో నమోదుచేయాలి. రిజిష్టర్ నమూనాను పరిశీలించండి.

| క్ర. సం. | విద్యార్థి పేరు | SA - I | | | | | | | SA - II | | | | | | | SA-III | | | | | | | వార్షిక ఫలితాలు | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 1 | 2 | 3 | 4 | 5 | M | G | 1 | 2 | 3 | 4 | 5 | M | G | 1 | 2 | 3 | 4 | 5 | M | G | 1 | 2 | 3 | 4 | 5 | M | G |
| 1 | కృష్ణచైతన్య | 7 | 8 | 7 | 7 | 9 | 38 | A | | | | | | | | | | | | | | | | | | | | | |

పాఠశాలలో కల్పించే పనివిద్య అభ్యసన అనుభవాలు ఉపాధ్యాయుని సామర్థ్యాన్ని, బోధనా నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తాయి. సహపాఠ్యాంశంగా ప్రవేశపెట్టిన పనివిద్యను అదనపు అంశంగా భావించరాదు. ఇది పాఠశాల విద్యలో భాగం కాబట్టి సమర్థంగా అమలు జరగడం అవసరం. తద్వారా మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవడంతోపాటు, ఉత్పాదకత, సృజనాత్మకత, సహకారం, పనిపట్ల గౌరవం వంటివి పెంపొందించడానికి వీలుకలుగుతుంది.

## పని విద్య మదింపు

### పని విద్యను మదింపు చేయుటకు ఉపాధ్యాయులకు సూచనలు (ఉపాధ్యాయులు దృష్టియందుంచుకోవలసిన అంశాలు)

- ఉపాధ్యాయులు తమకు కేటాయించిన సహపాఠ్యాంశానికి సంబంధించిన ప్రణాళికను, ఉపాధ్యాయ కరదీపికలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి.
- కేటాయించిన పీరియడ్‌ల ఆధారంగా అంశాలకు సంబంధించిన అభ్యసనానుభవాలను కల్పించడానికి ప్రణాళికను రూపొందించుకోవాలి.
- పిల్లల భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఎక్కువగా ఉండాలి.
- చర్చించడం, రూపొందించడం, ప్రదర్శించడం వంటి బోధనా వ్యూహాలను పాటించడం ద్వారా సంబంధించిన విద్యాప్రమాణాలను పిల్లల్లో సాధించడానకి అవకాశం ఉంటుంది. కాబట్టి ఉపాధ్యాయుడు పిల్లలకు ఆసక్తికలిగించే బోధనా వ్యూహాలను ఆచరించాలి.
- ఇందులో రాతపరీక్ష వుండదు. పిల్లలు పాల్గొంటున్న విధానాన్ని పరిశీలించడం ద్వారా వారి ప్రగతిని మదింపుచేయాలి.
- ఈ సబ్జక్టుకు నిర్దేశించిన ఐదు విద్యాప్రమాణాలను ఆధారంగా చేసికొని పిల్లల ప్రగతిని మదింపుజేయాలి.
- ఒక్కొక్క విద్యాప్రమాణానికి 10 మార్కుల చొప్పున మొత్తం 50 మార్కులకు విద్యార్థికి ఎన్ని మార్కులు కేటాయించవచ్చునో ఉపాధ్యాయుడు తన అనుభవం మరియు పిల్లలను పరిశీలించడం ద్వారా కల్గిన అవగాహన ఆధారంగా నిర్ధారణకు రావాలి.
- ఒక విద్యాప్రమాణానికి కేటాయించిన పనులను విద్యార్థి చేసిన విధానాన్ని ఆధారంగా చేసికొని మార్కులు కేటాయించాలి. ఐదు విద్యాప్రమాణాలలో విద్యార్థి పని విధానాన్ని బట్టి మార్కులను కేటాయించాలి.
- ఉపాధ్యాయుడు విషయ ప్రణాళికలో సూచించిన అంశాలేగాకుండా ఇతర అంశాలు కూడా నిర్వహించి మార్కులు కేటాయించవచ్చు.
- పిల్లల ప్రగతి పత్రంలో గ్రేడును మాత్రమే పేర్కొనాలి. ఉపాధ్యాయుని వద్ద ఉండే రిజిష్టరులో మాత్రం మార్కులు, గ్రేడులు నమోదుచేయాలి.

- విద్యార్థి పొందిన మార్కుల ఆధారంగా 5 పాయింట్ల మాపనిపై గ్రేడును లెక్కించాలి.
- 85–100 A+ గ్రేడు, 71–84 A గ్రేడు, 56–70 B గ్రేడు, 41–55 C గ్రేడు, 0–40 D గ్రేడు.
- ఒక విద్యాసంవత్సరంలో SA-I, SA-2, SA-3 లలో 3సార్లు విద్యార్థుల ప్రగతిని నమోదుచేయాలి.
- సహపాఠ్యాంశాల గ్రేడింగ్ నిర్ణీత పరీక్షకు సంబంధించినదిగా ఉంటుంది. మార్కులను కుదించడం సగటు లెక్కించడం వంటి అంశాలేవీ వుండవు. అంటే దేనికవే విడివిడిగా నమోదుచేయాలని అర్థం.

పాఠశాల పిల్లల సంపూర్ణ వికాసానికి విభిన్న అనుభవాలను కల్పించుచున్నది. విద్యార్థిని వ్యక్తిగా తీర్చిదిద్దడానికి పాఠ్యాంశాలతోపాటు పాఠ్యేతర అంశాలు కూడా సమాన పాత్రపోషిస్తాయని జాతీయ విద్యా ప్రణాళికా చట్రం పేర్కొన్నది. పనివిద్య విషయ ప్రణాళికను ఆధారం చేసికొని ఉపాధ్యాయులు పిల్లలకు అభ్యసన అనుభవాలు కల్పించాలి. పాఠ్యాంశానికి సంబంధించిన (నిర్దేశించిన) విద్యాప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని పిల్లల భాగస్వామ్యం ఆధారంగా మార్కులు, గ్రేడులు కేటాయించాలి. సహపాఠ్యాంశాలలో ఉత్తీర్ణత, అనుత్తీర్ణతలు ఉండవు. పిల్లలు ప్రదర్శించిన సామర్థ్యాల ఆధారంగా, విద్యప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని 50 మార్కులకుగాను విద్యార్థికి ఎన్ని మార్కులు కేటాయించవచ్చునో ఉపాధ్యాయుడు నిర్ణయించుకొనాలి. ఇందుకోసం నిరంతర సమగ్ర మూల్యాంకనం సహపాఠ్యాంశాల పుస్తకాన్ని ఉపాధ్యాయుడు అధ్యయనం చేయవలసి ఉన్నది. విద్యార్థుల సమగ్ర సంపూర్ణ వికాసానికి దోహదపడే సహపాఠ్యాంశాలను సమర్థంగా నిర్వహించి మాపనం / మదింపు చేయాలి.

# అధ్యాయం-4

# పని మరియు విద్య - కొన్ని ప్రయోగాలు మరియు కృత్యాలు

# (Work & Education - some Experiments and Activities)

4.1 ఆరోగ్యము, పరిశుభ్రత, ఆహారము, పర్యావరణము, సంస్కృతి, వినియోగదారుని హక్కులు, గృహయాజమాన్యం, నివేదికల తయారీ, వస్తువులు మరియు నమూనాల తయారీ, జనాభావిద్య కృత్యాలు మొదలైనవి.

Activities with regard to health and hygiene, food, environment, culture, consumer rights, household management, documentation, preparation of models and goods; population activities etc.

4.2 పాఠశాల మొత్తంగా చేపట్టవలసిన కార్యక్రమాలు.

- స్వభావము
- ఉద్దేశము
- కృత్యాలపట్టిక

Conduct of whole activities : Nature and purpose - list of activities.

**యూనిట్ విద్యాలక్ష్యాలు (Objectives of the unit)**

1. పని విద్య ప్రయోగాలకు సంబంధించిన పాఠ్యాంశాలను గుర్తించుట.
2. కొన్ని ప్రయోగాలు స్వయంగా నిర్వహించగల్గుట.

3. పని విద్య బోధనకు చెందిన జట్టు కృత్యాలను గుర్తించి, జాబితాను తయారుచేయుట.
4. కృత్యాధారంగా పనివిద్యను బోధించగల్గుట.
5. పాఠశాల మొత్తంగా నిర్వహించే వివిధ కార్యక్రమాలను గుర్తించగల్గుట.
6. పాఠశాల మొత్తంగా చేపట్టవలసిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించగల్గుట.

## 4.1 ప్రధాన అంశము : (1) ఆరోగ్యము

కృత్యము :
1. వ్యక్తిగత శుభ్రతను గురించి తెలిసికొనడం మరియు పాటించడం.
2. చీపురు, బూజుకర్ర తయారుచేసి, తరగతిగదిని, పాఠశాలను శుభ్రం చేయడం.
3. ప్రతిరోజు వాడే నీళ్ళసీసాలు టూత్‌బ్రష్, దువ్వెన మొదలైన వస్తువులను శుభ్రపరచుకోవడాన్ని ప్రదర్శించడం, శుభ్రపరచుకోవడం.
4. మన సంస్థలో హెల్త్‌క్లబ్, ఆరోగ్యశిబిరాలు (Health Camps) నిర్వహించాలి.

**వైద్యశిబిరాలు (Health Camps) నిర్వహించు విధానము :**

**ఉద్దేశము :** నేత్రవైద్య శిబిరంను సంస్థలో ఏర్పాటుచేయుట.

**విధానం / పద్ధతి :** సంబంధిత అధ్యాపకుడు విద్యార్థులతో మొదట వైద్యశిబిరం నిర్వహించుట గురించి అనగా తేది, వైద్యసిబ్బంది, అవసరమైన వస్తువులు, సహాయ సహకారుల గురించి చర్చిస్తారు.

ఇందులో సంస్థలోని విద్యార్థుల దృష్టిలోపాలు మరియు పరిసరప్రాంతాలలోని సమాజ సభ్యులు గూడా శిబిరాలలో పాల్గొంటారు.

**ఉపయోగాలు :** విద్యార్థులలో సహకారం, నాయకత్వ లక్షణాలు మరియు సమాజ సభ్యులతో సత్‌సంబంధాలు అభివృద్ధిచేయవచ్చు.

కెల్నల్ చార్ట్ ఉపయోగం తెలిసికొని, భవిష్యత్‌లో ఉపాధ్యాయుడయిన తరువాత పనిచేసే పాఠశాలల్లో దంతవైద్యశిబిరాలు వంటివి గూడా ఏర్పాటుచేయగలరు.

### (2) పరిశుభ్రత :

**కృత్యము :** 1. పారిశుద్య అలవాట్లు వ్యక్తిగతమైనవి, పాఠశాలకు సంబంధించినవిగా వర్గీకరించి వివరించడం.

2. ప్రతిరోజు పాఠశాలలో ఎవరి తరగతి వారు శుభ్రపరచుకొనేలా వంతులు కేటాయించాలి.
3. బూజు దులిపేటపుడు తీసికొనవలసిన జాగ్రత్తలు గూర్చి తెలియ చేయడం, దులిపే కార్యక్రమం చేయించడం.
4. ఫినాయిల్ తయారుచేయు విధానము.

ఇల్లు, పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచుటకు అవసరమైన తక్కువ ఖర్చుతో ఫినాయిల్ తయారుచేయు విధము నేర్చుకొంటారు.

**కృత్యము–1 :**

**ఉద్దేశము :** ఫినాయిల్ తయారుచేయడం.

**కావలసిన వస్తువులు :**
1. కటింగ్ ఆయిల్ – 60 మి.లీ.
2. సోప్ ఆయిల్ – 60 మి.లీ.
3. పైన్ ఆయిల్ – 25 మి.లీ.
4. నీరు – 1 లీ.

**తయారుచేయు విధానం :** కొలజాడీతో కొలిచి 60 మి.లీ. ప్రకారం కటింగ్ ఆయిల్ మరియు సోప్ ఆయిల్‌లను బకెట్‌లో పోయాలి. అదే బకెట్‌లో ఒక లీటరు నీటిని కొలజాడీతో కొలిచి పోసి ఆ మిశ్రమమును ఒక కర్రతో బాగా కలియబెట్టాలి. అప్పుడు ఒక తెల్లని రంగు ద్రవం ఏర్పడుతుంది. ఇలా తయారైన ఫినాయిల్‌ను ఒక కాన్‌లోనికి తీసుకోవాలి.

**ఉపయోగము :** అనుభవం, తృప్తి, ఆనందము పొందడం జరుగును. ఖర్చు తక్కువగా ఉండును.

**కృత్యము–2 :**

**ఉద్దేశము :** కంపోస్టు గుంటను తయారుచేయించుట.

**కావలసిన సామగ్రి :** పార, గడ్డపార (గునపం), తట్టలు.

**పద్ధతి (లేదా) విధానం :** 5 అడుగుల పొడవు, 5 అడుగుల వెడల్పు, 4 అడుగుల లోతు గుంతను గడ్డపార, పార సహాయంతో తీసి బడి ఆవరణలో ప్రోగుచేయబడిన పిచ్చిమొక్కలు, చెత్త చెదారంను గోతిలో వేసి, మన్ను కప్పి మురుగునీటిని అందులోకి ప్రవహింపచేయాలి. అది కొంతకాలానికి కుళ్ళి కంపోస్టు ఎరువుగా తయారగును.

**ఉపయోగము :** అల్పవ్యయం, వ్యయరహిత సామగ్రి మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయి.

## (3) ఆహారము :

**కృత్యము :** 1. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు మొదలగు ఆహారపదార్థాలను సేకరించడం, వర్గీకరించడం, ప్రదర్శించడం, వాటి చిత్రపటాలతో స్క్రాప్ పుస్తకం తయారు చేయడం.

2. ధాన్యాలు, పప్పుగింజలు, మసాలదినుసులను సేకరించడం, వర్గీకరించడం మరియు ప్రదర్శించడం వంటపాత్రల చిత్రాలతో స్క్రాప్ పుస్తకం తయారు చేయడం.

3. ఆహారపదార్థాలను సేకరించడం, పోషక విలువలను గుర్తించడం, విద్యార్థులందరి ఇళ్ళనుంచి తెచ్చిన రకరకాల ఆహారపదార్థాలతో పండుగ ఏర్పాటుచేయడం, వివిధ రకాల వంటపాత్రలను ప్రదర్శించడం.

4. విటమిన్ లడ్డు తయారుచేయడం, వెజిటబుల్ సలాడ్ తయారుచేయడం, ఫుడ్ మేళాలను లాంటి కృత్యాలు సంస్థలను నిర్వహించాలి.

### విటమిన్ లడ్డు తయారుచేయడం :

**ఉద్దేశము :** మనకు అవసరమైన పోషక విలువలను గుర్తించి, వాటిని పొందడానికి విటమిన్ లడ్డు తయారుచేయడం.

**కావలసిన పదార్థాలు :**
1. పెసరపప్పు – 1 కప్పు
2. పచ్చి కొబ్బరి కోర్ – 1 కప్పు
3. శనగలు – 3 కప్పులు
4. వేరుశనగపప్పులు – 3 కప్పులు
5. మినపప్పు – 3 కప్పులు
6. గోధుమపిండి – 1 కప్పు
7. మైదాపిండి – 1 కప్పు
8. గోధుమరవ్వ – 1 కప్పు
9. రాగిపిండి – 2 కప్పులు
10. పాలు – 1 లీ.
11. నెయ్యి – 300 గ్రా.

**తయారుచేయు విధానం :** పైన తెలిపిన పదార్థాలనన్నిటిని సన్నని మంటపై మాడకుండా వేయించాలి. చల్లారిన వాటిని మిక్సీలో వేసి పొడిగా చేయాలి. ఆ పొడికి చక్కెర, బెల్లం బాగా పొడిచేసికొని కలపాలి. అన్ని పొడులను కలిపి పాలు చల్లుతూ, లడ్డు కట్టాలి. అలాగ పిండి మొత్తాన్ని లడ్లుగా తయారుచేయాలి. అంతే విటమిన్ లడ్డు రెడీ.

**ఉపయోగము :** పిల్లలు ప్రతి దినము ఈ లడ్డు తినేటట్లు చూస్తే విటమిన్ లోపాన్ని అరికట్టవచ్చు. పోషకవిలువలను లెక్కించి విద్యార్థులకు మంచి అనుభవాలను పెంపొందించవచ్చు.

ఇలాగే వెజిటబుల్ సలాడ్, గులాబ్‌జామ్, పండ్లరసాలు లాంటివి తయారుచేయించి ఫుడ్ మేళా నిర్వహించవచ్చు.

## (4) పర్యావరణము :

**కృత్యము :**

1. దగ్గరలోని పార్కుకుగాని, జంతుప్రదర్శనశాలకుగాని, పిక్‌నిక్ వెళ్ళడం, జీవులను సంరక్షించడం, సంరక్షించడంలో బాధ్యతలు తీసికోవడం. పాఠశాలలో మొక్కలు నాటడం, దత్తత తీసికోవడం, సంరక్షించడం.
2. పాఠశాలలో వివిధ రకాల మొక్కలను పెంచడం, వాటిని సంరక్షించడం.
3. పెంపుడు జంతువులను పెంచడం, సంరక్షించే పద్ధతులను తెలిసికోవడం మరియు సంరక్షించడం.
4. సంస్థలు తోట ఏర్పటుచేసి విద్యార్థులతో వివిధ రకాల మొక్కలు పెంచడం.

**ఉద్దేశము :** విద్యార్థులచే తోటను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించడం.

**తోటపనిలో విద్యార్థులచే చేయించాల్సిన ముఖ్యఅంశాలు :**

1. తోటకు స్థలాన్ని ఎంపికచేయడం / కుండీలలో అయితే మట్టిని వేసి సిద్ధం చేయడం.
2. విత్తనాలను సేకరించడం.
3. పనిముట్లను సేకరించడం, ఉపయోగించడం, శుభ్రపరచడం, భద్రపరచడం తెలిసికొనుట.
4. మొక్కలు పెరిగి పెద్దవయ్యేటప్పుడు మార్పులను గమనించడం, చర్చింపచేయడం, నమోదుచేయడం జరగాలి.

సేకరించిన విత్తనాలను చిన్న చిన్న పాలిథీన్ కవర్‌లలో వేసి రికార్డుతోపాటు సమర్పించాలి. రికార్డులో వాటి బొమ్మలు కూడా వేయించాలి.

## (5) సంస్కృతి :

**కృత్యము :** 1. పండుగ, వేడుక మరియు ఇతర కార్యక్రమాల సమయంలో పాఠశాలను, వేదికలను అలంకరించడం, బడిలో బల్లలు, బస్సులు, రైళ్ళలో, గోడలమీద, చారిత్రక కట్టడాలపై పిచ్చిరాతలు రాయకూడదని తెలిసికోవడం, పాటించడం.

2. వివిధ సాంప్రదాయాలను అనుసరించి వేషధారణలో పాల్గొనడం, ప్రదర్శించడం, వివిధ వేషధారణలపై మాట్లాడటం మరియు స్క్రాప్ పుస్తకం తయారుచేయడం.

3. వివిధ జానపద కళలు, సాహిత్యానికి సంబంధించిన, సమాచారాన్ని సేకరించడం, పాఠశాలలో ప్రదర్శించడం (ఒగ్గుకథ, బుర్రకథ, హరికథ, పాటలు, చెక్కభజన మొదలగునవి)

4. విద్యాసంస్థలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేయడం. (ఉదా: తోలుబొమ్మల ద్వారా గేయనాటకం, నీతికథలు, అభినయగేయాలు మొ॥ వాటి ద్వారా మన సంస్కృతిని విద్యార్థులకు తెలియచేయుట).

**ఉద్దేశము :** మన సంస్కృతిలోని గొప్పతనాన్ని తెలిసికొనే కార్యక్రమంను విద్యాసంస్థలో ఏర్పాటు చేయడం.

**విధానము :** వారంలో ఒక పీరియడ్ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడానికి నిర్ణయించుకోవాలి. ముందుగా విద్యార్థులను గ్రూపులుగా ఏర్పాటుచేసి ఒక్కొక్క గ్రూపునకు ఒక అంశమును ఇవ్వాలి.

ఉదా : 1. మిమిక్రి, 2. గేయాలు, 3. నాటికలు, 4. ఏకపాత్రాభినయం వాటి ప్రదర్శనకు కావలసిన సామగ్రిని సేకరింపచేయాలి. వీలయితే మూల్యాంకనం కూడా చేయాలి.

## (6) వినియోగదారుని హక్కులు :

**కృత్యము :** 1. వివిధ రకాల వస్తువులు, వాటిపై సూచించబడిన ధరలను గుర్తించడం.

2. వస్తువులు కొనేముందు వివిధ దుకాణాలలో వాటి ధరలను వాకబుచేయడం. ఒక వస్తువు యొక్క ధరలో వ్యత్యాసాలను గుర్తించడం.

3. అమ్మకందారులు వాడే తూనికలను, కొలిచే విధానాన్ని గమనించడం, తూకంలో జరిగే మోసాలను తెలిసికొనడం.

4. చాత్రోపాధ్యాయులను గ్రూపులుగా విభజించి వినియోగదారుల హక్కులు, వినియోగదారుల ఫోరమ్ నిర్వహించు కార్యకలాపాలను గురించి చర్చింపచేయుట (discussion).

**కృత్యము :** వినియోగదారుల హక్కులు, కొనుగోలులో జరిగే మోసాలు, కల్తీలపై చర్చ నిర్వహించాలి.

ఎన్ని రకాలుగా కల్తీలు జరుగుచున్నాయో ప్రసారమాధ్యమాల ద్వారా సేకరించి ప్రదర్శించి చర్చించాలి.

వినియోగదారుల ఫోరమ్‌ను సందర్శించి ఎలాంటి సమస్యలు పరిష్కరిస్తున్నారో, ఎలా పరిష్కరిస్తున్నారో తెలిసికొని రమ్మని, వాటిని documentation / Record చేసి వారితో తరగతి గదిలో చెప్పించడం.

**ఉపయోగము :** ఇతరులు అలాంటి మోసాలకు గురి కాకుండా చూడటం జరుగును.

కొనుగోలులో ఎన్ని రకాలుగా మోసపోవుట జరుగుచున్నదో తెలిసికొంటారు. వినియోగదారుల ఫోరమ్ కార్యకలాపాలు తెలిసికొంటారు.

## (7) గృహ యాజమాన్యం :

**కృత్యము :**

1. ఇంట్లో వస్తువులను, బట్టలను, చెప్పులను వాటివాటి స్థానాలలో ఉంచడం. వాడిన తరువాత సర్దుకోవడం.
2. ఇల్లు, ఇంటి పరిసరాలు, స్నానాలగదులు మరియు మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకోవడం. ఇంట్లోని వస్తువులను ప్రతిరోజు శుభ్రపరచడం.
3. గాజుజాడీలు, పెద్దసీసాలు, ప్లాస్టిక్ డబ్బాలు, బకెట్లతో పూలకుండీలు తయారు చేయడం. ఆ కుండీలలో నీడలో పెరిగే మొక్కలను పెంచడం.
4. వ్యర్థపదార్థాలనుపయోగించి గృహములో వినియోగించుకోగలిగే వస్తువులను తయారుచేయడం.

   ఉదా : కాళ్ళపట్టాలు, లెటర్‌బాక్స్, ఇళ్ళనమూనాలు, పెన్‌స్టాండ్ వంటివి తయారుచేయడం.

**కృత్యం-1 :**

**ఉద్దేశము :** బట్టలపై పడిన నూనె మరకలను తొలగించడం.

**విధానము :** ఆ మరకపై టాల్కమ్ పౌడర్ అద్ది ఆ స్థలంలో నిమ్మకాయ పిండి అలా ఉంచి సబ్బుతో రుద్దితే మరక పోతుంది.

**2. బ్యాగుల తయారీ :**

**ఉద్దేశము :** కాటన్‌బ్యాగ్ తయారుచేయుట.

పర్యావరణానికి హాని కలిగించే పాలిథీన్ కవర్‌లకు స్వస్థిచెప్పి కాటన్‌బ్యాగ్ తయారు చేసుకొని వాటిపై ఎంబ్రాయిడరీని చేసికొనాలి. ఇలాంటి కాటన్ స్కూల్‌బ్యాగ్, షాపింగ్ బ్యాగ్‌లను తయారుచేయించాలి.

**3. కాలి పట్టాల తయారీ (Door Mats) :**

పాత గట్టి దుప్పట్లు కొద్దిగా చిరిగినవి అడ్డంగా కత్తిరించి కాలిపట్టాలుగా కుట్టి ఇంటి వాకిట్లో వేయవచ్చు. ఈవిధంగా కాలిపట్టాలను తయారుచేసుకోవచ్చు.

## (8) నివేదికల తయారీ (Documentation) :

**కృత్యము :** 1. వివిధ రకాల పోస్టర్‌లను తయారుచేయడం. వార్తాపత్రికల నుండి ఉపయోగ కరమైన అంశాలను సేకరించి ప్రదర్శించడం.

2. గోడపత్రిక తయారుచేయడం, ఉపయోగించడం. అందులో ఉంచిన అంశాలతో ఒక బుక్‌లెట్ తయారుచేసి, దానికి ఒక పేరుపెట్టి కవర్‌పేజీపై అందంగా రాయాలి. ఈవిధముగా తరగతి మ్యాగజైన్‌గా తయారుచేయాలి. దానిని తరగతిలో చిన్న కార్యక్రమం నిర్వహించి, రిలీజ్ చేయాలి.
3. నోటీసులు, ఆహ్వానాలు మరియు ప్రకటనలు తయారుచేయడం ప్రదర్శించడం.
4. విద్యాసంస్థలో నిర్వహించిన కార్యక్రమాల వివరాలపై నివేదికలు ఛాత్రోపాధ్యాయులు తయారుచేయుట. (Ex : DIET day, T.L. Mela, Sports day etc.)

**ఉద్దేశము :** సంస్థలో జరిగే కార్యక్రమంపై నివేదిక రాయించుట.

**విధానము :** ప్రాథమిక సమావేశం జరిగిన తీరు, ఎన్నిరకాల కమిటీలు ఏర్పాటుచేశారు, వాటి తీరు అధ్యయనం. అజెండాలోని అంశాలు, మీడియా కవరేజి, స్పందన ఎలా ఉంది.

**ఉపయోగాలు :** ఎప్పుడైనా, ఎవరైనా ఉపయోగించుకోవడానికి వీలగును. విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించ వీలగును. వీటిని వీడియో రూపంలోగాని, ఫోటోల రూపంలోగాని భద్రపరచవచ్చు.

## (9) వస్తువులు మరియు నమూనాల తయారీ (Preparation of models and tools) :

**కృత్యము :** 1. బంకమట్టితో, కాగితాలతో, అగ్గిపుల్లలతో వివిధ ఆకృతులను తయారుచేయడం.

2. అక్షరాలు, అంకెలు, వేలిముద్రలు, పువ్వులతో ఆకృతులను చేయడం, టోపీని తయారుచేయడం.
3. పూలదండలు, డోర్‌మాట్స్, ట్యాన్‌గ్రామ్‌లను తయారుచేయడం.
4. విద్యాసంస్థలో ఛాత్రోపాధ్యాయులచే బాడ్జెస్ (Badges), కవర్, గ్రీటింగ్ కార్డ్సు, బొకె, క్రొవ్వొత్తి వంటివి తయారుచేయించుట.

**కృత్యం :** ఎ) కవర్ తయారీ

**ఉద్దేశము :** కవర్‌ను తయారుచేయడం.

**కావలసిన వస్తువులు :** బ్రౌన్‌పేపర్, కత్తెర, జిగురు, స్కేలు

**తయారీ :**

- 25 సెం.మీ. పొడవు, 10 సెం.మీ వెడల్పు ఉండేటట్లు బ్రౌన్‌పేపర్‌ను కత్తిరించాలి.
- బ్రౌన్‌పేపర్‌ను వెడల్పు 5 సెం.మీ ఉండేటట్లు సగానికి మడవాలి.
- ఇప్పుడు మొదటి కొనలో ముడిభాగాన్ని ముందుకు వచ్చేటట్లు కత్తిరించుకోవాలి. మిగిలిన భాగాలను జిగురుతో అతికించాలి.
- ఇప్పుడు ఎన్వలప్ కవర్ రెడీ.

ఇదేవిధముగా పువ్వులు, ఆకులు ఉపయోగించి వివిధరకాల బొకేలను తయారు చేయించవచ్చు.

**ఉపయోగాలు :**

1. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించవచ్చు.
2. తక్కువ ఖర్చుతో నమూనాలు, వస్తువులను తయారుచేయించవచ్చు.

**మట్టితో నమూనాలు :** జంతువుల బొమ్మలు, ఆకులు, పండ్లు, వాహనాలు మొదలైనవి బురద మట్టి సహాయంతో వస్తువులను తయారుచేయవచ్చును.

## (10) జనాభా విద్య కృత్యాలు (Population Education activities) :

**కృత్యము :** 1. తరగతిలోని విద్యార్థుల సంఖ్య, బాలుర బాలికల సంఖ్య వారి వయస్సు మొదలైన సమాచారాన్ని సేకరించడం.

2. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య, బాలబాలికల సంఖ్య, వారి వయస్సుల సమాచారాన్ని సేకరించి, నివేదిక రూపొందించడం.

3. వంశంలో కుటుంబాలు, వాటికి సంబంధించిన లెక్కలు సేకరించడం, నివేదిక రూపొందించడం. బాలుర బాలికల రోజువారీ దినచర్యల జాబితాను తయారు చేయడం మరియు ప్రదర్శించడం.
4. విద్యాసంస్థలోని చాత్రోపాధ్యాయులచే క్రిందివిధంగా కృత్యాలను నిర్వహించాలి.
   ఎ) గ్రామంలో / కాలనీలో గల బడికి వెళ్ళని పిల్లల, బడి మానివేసిన పిల్లల సమాచారాన్ని సేకరించడం, కారణాలను తెలిసికొనడం మరియు నివేదిక రూపొందించడం.
   బి) ఒక గ్రామంలోని జనాభా వలసవెళ్ళడం మరియు రావడంపై వాటి లాభనష్టాలపై సమాచారాన్ని సేకరించడం, నివేదిక రూపొందించడం.

**కృత్యము :** విద్యాసంస్థలోని విద్యార్థులను గ్రూపులుగా విభజించి ఒక్కొక్క గ్రూపునకు ఒక అంశంను ఇచ్చి సమర్పించ (present) మనాలి.

ఉదా : ఒక గ్రూపుకు గ్రామంలోని / వార్డులోని జనాభాను సేకరించి వారిలో అక్షరాస్యులు, నిరక్షరాస్యులను వర్గీకరింపచేయుట. కారణములు, పరిష్కారమార్గాలు సూచించమని తెలియ చేయవచ్చు.

## 4.2 పాఠశాల మొత్తంగా చేపట్టవలసిన కార్యక్రమాలు

పాఠశాల మొత్తంగా చేపట్టవలసిన కార్యక్రమాలు :

- స్వభావము
- ఉద్దేశము
- కృత్యాల పట్టిక

Conduct of whole class activities :

- Nature and purpose.
- List of activities

### 4.2.1 పాఠశాల మొత్తంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు (Whole school activities)

1. **బాలసభ :** నెలకొకసారి అనగా ఒక శనివారం మధ్యాహ్నం సెషన్‌లో బాలసభ నిర్వహించాలి. బాలసభలో పిల్లలు సృజనాత్మకత ప్రదర్శన నిర్వహిస్తారు. అనగా పాట ఉపన్యాసం, జోక్స్, సామెతలు, డ్యాన్స్, చిన్న నాటికలు, మైమ్, స్థానిక వాయిద్యాలు వాయించడం, స్థానిక కళల ప్రదర్శన మొదలగునవి చేయించాలి. పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొంటారు.

2. వ్యక్తిగత పరిశుభ్రత (సబ్బుతో చేతులు కడుగుకొనుట, గోళ్ళు కత్తిరించుకోవడం, తల దువ్వుకోవడం), తరగతిగది, పాఠశాల, మరుగుదొడ్ల పరిశుభ్రత, ఆరోగ్యం–ఆహారం–పరిశుభ్రతలపై ప్లకార్డులు, నినాదాలతో ఆవాసంలో ఆరోగ్యప్రచారం. ఆవాసప్రాంతంలో మురికిగుంటల సర్వే – పూడిక/శుభ్రత నేర్చుకోవడం, పాటించడం.

3. నెలకొకసారి సామాజిక సమస్యలపై (బాలబాలికల నిష్పత్తి, లింగ వివక్షత మొదలగునవి) వ్యాసరచన / వక్తృత్వపోటీలు జరపాలి. వికలాంగుల సమస్యలపై అవగాహన కలిగించడం – వారికి సహాయం అందించే కార్యక్రమాలు చేపట్టడం.

4. జాతీయ పండుగలు, పాఠశాల వార్షికోత్సవాల సందర్భాలలో తరగతివారీగా బాధ్యతలు అప్పగిస్తూ తరగతిగదులు, పాఠశాలలను అలంకరించడం. స్థానిక కళాకారులచే (డప్పు, డోలు, తోలుబొమ్మలు, హరికథ మొ။) ప్రదర్శన ఏర్పాటుచేయడం. సందేశాత్మక సినిమాలు/ నాటకాలు ప్రదర్శించడం.

5. బాల్యవివాహాలు, మహిళలపై అత్యాచారాలపై విద్యార్థులు చర్చలో పాల్గొనేటట్లు చేయడం. బాలల హక్కుల గురించి అవగాహన కార్యక్రమం మరియు ప్రభుత్వ కార్యక్రమాలు/ పథకాల పట్ల అవగాహన కలిగించడం.

6. నోటీసుబోర్డు నిర్వహణ, గ్రంథాలయ పుస్తకాల నిర్వహణ, ప్రదర్శన. ప్రార్థన సమావేశంలో తాము చదివిన పుస్తకాల సమీక్ష (విద్యార్థి ఉపాధ్యాయుడిచేత), స్థానిక సమస్యలపై పత్రికలకు ఉత్తరాలు రాయడం. పాఠశాల సంచిక తయారీ, వార్తాపత్రికలలోని ముఖ్యమైన వార్తాంశాలు, ఆర్టికల్స్ ప్రదర్శన, మాక్ అసెంబ్లీ.

7. రకరకాల వస్తువులతో (పూలు, కాగితాలు) తరగతి, పాఠశాల అలంకరణ, దండల తయారీ, డోర్‌మాట్స్ తయారీ.

8. ప్రతిరోజు వారి ఇంట్లోని వస్తువులను శుభ్రం చేయడం, పాఠశాలలో నిరుపయోగమైన వస్తువులను S.M.C. తో చర్చించి నెలకొకసారి తొలగించడం. నెలకొకసారి పాఠశాలను శుభ్రం చేయడం. (తరగతివారీగా పనుల కేటాయింపు)

9. వినియోగదారుల హక్కుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం, ఆహారపదార్థాల కల్తీల గురించి చర్చ / అవగాహన.

10. బడితోట పెంపకం, నిర్వహణ, సామూహికంగా చెట్లు నాటే కార్యక్రమం. పర్యావరణ దినోత్సవాలు జరుపుకోవడం, కంపోస్ట్ పిట్ తయారీ, నిర్వహణ. పర్యావరణ పరిరక్షణపై విషయసంచిక తయారీ.

### 4.2.2 పాఠశాల మొత్తంగా చేపట్టవలసిన పని విద్యా కార్యక్రమాల స్వభావము మరియు ఉద్దేశ్యము (Nature and purpose of whole school Work Education Activities)

**స్వభావము (Nature) :**

- పని విద్యాకార్యక్రమాలు పర్యావరణ విద్య వంటి ఇతర విషయాలతో జోడించి నేర్పడం, కృత్యాలు నిర్వహించడం.
- పనిముట్లు, పదార్థాలనుపయోగించడం, సాంకేతికత మొదలగు అంశాలు పని విద్య కార్యక్రమాలను ప్రభావితం చేస్తాయి.
- పాఠశాల విద్య యొక్క అన్ని స్థాయిలలో (Primary, Upper Primary & High School) పనివిద్యా కార్యక్రమాలు చోటుచేసికొన్నాయి.
- శారీరకమైన మరియు సామాజికపరమైన కృత్యాలు తప్పనిసరిగా ఉంటాయి.
- ఉత్పాదక కృత్యాలు మరియు ఇతర సేవలు పనివిద్యా అంశాలలో ఎన్నుకొనేవిగా ఉంటాయి.
- ప్రాథమిక పాఠశాలస్థాయిలో 15% కాలాన్ని, మాధ్యమిక ఉన్నత పాఠశాల స్థాయిల్లో 10% కాలాన్ని పనివిద్యకు కేటాయించడం జరిగినది.
- పాఠశాలలకు పని విద్యా కార్యక్రమాలను ఎన్నుకొని నిర్వహించుకొనే స్వేచ్ఛగలదు.
- పాఠశాల నిర్వహించే పనివిద్యా కార్యక్రమాలు అర్థవంతముగా, ఉద్దేశపూర్వకంగా ఉండాలి.
- పనివిద్య కార్యక్రమాలు మనం కోరుకున్న నీతినియమాలు మరియు సామాజిక విలువలు పెంపొందించాలి.
- పనివిద్య కార్యక్రమాలు విద్యార్థుల స్థాయికి తగినట్లుగా ఉండాలి.
- విద్యార్థులకు పని విద్యా కార్యక్రమాలను విద్యార్థుల ఆసక్తులకు అనుగుణంగా కేటాయించాలి.
- పని విద్యా కార్యక్రమాలు నిర్వహించుటలో సాధ్యమైనంతవరకు పాఠశాల సిబ్బంది సేవలు మరియు పాఠశాల వనరులు మాత్రమే వినియోగించుకొనేటట్లు చూడాలి. (బయటి వ్యక్తులు కాకుండా).
- పని విద్య కార్యక్రమాల నిర్వహణలో ప్రధానంగా సమస్యను (కార్యక్రమము) గుర్తించడం, పరిస్థితిని పరిశీలించడం, ఎవరెవరు పాల్గొంటున్నారు, మంచి అలవాట్లు

పెంపొందించడం మరియు ఉత్పత్తులను, సేవలను పెంపొందించడం వంటి అంశాలను గమనించాలి.

- సంస్థాగత ప్రణాళికలో, వార్షిక ప్రణాళికలో గూడ వీటిని పొందుపరచాలి.
- పని విద్యా కార్యక్రమాలు వ్యక్తిగత మరియు సమాజ అభివృద్ధికి తోడ్పడును.
- విద్యార్థులకు ఆరోగ్యము, ఆనందము మరియు ఆత్మసంతృప్తిని కల్గించును.
- పాఠశాల లోపల, పాఠశాల వెలుపల చేయదగిన కార్యక్రమాలను ఆలోచించి నిర్వహించగలిగినవిగా ఉండాలి.

**ఉద్దేశము (Purpose) :**

- వ్యక్తిగత అవసరాలు, సమాజ అవసరాలు తీర్చుట, సామాజిక సమస్యల నిర్మూలన/ పరిష్కార మార్గాలను సూచించుట.
- అందరు విద్యార్థులు పాల్గొనుటకు అవకాశం కల్గించుట.
- పాఠశాలకు సమాజంలోని వివిధ వృత్తినిపుణులతో సత్‌సంబంధాలు పెంపొందించుట.
- విద్యార్థుల మధ్య సహకారము, సర్దుబాటుతనం పెంపొందించుట.
- పని ద్వారా అనుభవాలు, విద్యను నేర్చుకొనుట.
- పనిపట్ల గౌరవం (Dignity of labour) ను పెంపొందించుట.
- సమకాలీన అంశాలపై అవగాహన పెంపొందించుట.
- పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుట.
- తక్కువ ఖర్చు లేదా ఖర్చులేనటువంటి బోధనోపకరణాలు తయారుచేయుట మరియు ప్రదర్శించుట.
- సమాజంలోని వివిధ సంస్థలతో అనగా బ్యాంకులు, పోష్టాఫీస్‌ల వంటి సంస్థలతో సత్‌సంబంధాలను నెలకొల్పుట.
- నర్సరీలు, బడితోటలు స్వయంగా పెంచడం వలన జీవితంలో స్వయంసమృద్ధి, ఆత్మవిశ్వాసం, ఆత్మసంతృప్తి పెంపొందించడం.
- వ్యక్తి అభివృద్ధి, సమాజాభివృద్ధిలకు తోడ్పడే కృత్యాలను వర్గీకరించుట.
- సహజవనరుల సంరక్షణ గురించి విద్యార్థులు తెలిసికొనుట.
- సంస్కృతి, సంప్రదాయాలను మరియు మన కళలను అంతరించి పోకుండా తోడ్పడుట.
- పాఠశాలలో వివిధ కృత్యాలు నిర్వహించేటపుడు సమీపంలో గల వృత్తి నిపుణులను పాఠశాలకు పిలిపించి వారితో మాట్లాడిపించడం తద్వారా విద్యార్థులలో వివిధ

నైపుణ్యాలు, పనిపట్ల గౌరవం మరియు సామాజిక అవగాహనలను విద్యార్థులలో పెంపొందించుట.

- కులం, తరగతి, లింగ వివక్షతను తొలగించుట.
- విద్యార్థులు తయారుచేసిన ఉత్పత్తులను ప్రదర్శించుట, అమ్మకం చేయుట.
- పనివిద్య ప్రాముఖ్యత, తల్లిదండ్రులకు, సమాజానికి తెలియచేయుట.
- దంతపరీక్షలు, కంటిపరీక్షలు నిర్వహించి పాఠశాల విద్యార్థుల మరియు పాఠశాల పరిసరప్రాంతంవారి ఆరోగ్యమును పరిరక్షించుట.
- విద్యార్థులలో సృజనాత్మకత, ఆనందం, ఆర్థికస్వావలంబన, సంస్కృతి పరిరక్షణ వంటి లక్షణములు/అంశాలు పెంపొందించుట.

**పాఠశాల మొత్తంగా చేపట్టవలసిన కార్యక్రమాలు (List of whole school activities) :**

1. బాలలసభ నిర్వహణ (బాలల నైపుణ్యాలను, ప్రతిభను ప్రదర్శింపచేసే ఏర్పాటు).
2. పారిశుధ్య అలవాట్లు.
3. లింగవివక్షత మరియు వికలాంగుల సమస్యల అవగాహన
4. స్థానిక కళాకరులచే పాఠశాలలో ప్రదర్శన ఏర్పాటు.
5. జాతీయ పండుగల సందర్భంగా పాఠశాల నిర్వహించే కార్యక్రమాలు.
6. బాల్యవివాహాలు మరియు బాలల హక్కులపై అవగాహన కర్యక్రమాలు.
7. పాఠశాల కార్యక్రమాలపై డాక్యుమెంటేషన్.
8. వస్తువుల నమూనాల తయారీ.
9. పాఠశాలలో (ఉదా : పాఠశాలను శుభ్రం చేయడం, మొక్కలకు నీళ్ళుపోయుట) వివిధ పనులు చేయించుట.
10. వినియోగదారుల హక్కులు.
11. పర్యావరణ పరిరక్షణ.

**మూల్యాంకనము :**

1. పాఠశాల మొత్తంగా చేపట్టాల్సిన పనివిద్య కార్యక్రమాలను, వాటి ప్రాధాన్యతను గూర్చి సంక్షిప్తంగా వ్రాయండి.
2. విద్యాసంస్థలో నిర్వహించిన వైద్యశిబిరం(Health camp) పై ఒక నివేదిక సమర్పించండి.

3. ఫినాయిల్ తయారుచేయు విధమును తెల్పుము.
4. పర్యావరణ పరిరక్షణకు తీసికొనవలసిన చర్యలు ఏవి?
5. వినియోగదారుని హక్కుల పరిరక్షణలో వినియోగదారుల ఫోరమ్ పాత్రను వివరించుము.
6. పాఠశాల మొత్తంగా చేపట్టవలసిన పనివిద్యా కార్యక్రమాల స్వభావము మరియు ఉద్దేశములను పేర్కొనుము.
7. విటమిన్ లడ్డు తయారుచేయు విధమును వ్రాసి అందలి పోషక విలువలను గూర్చి వివరించండి.
8. ఏవేని రెండు వ్యర్థ పదార్థాల పేర్లను వ్రాసి, వాటిని బోధనోపకరణాలుగా ఎలా ఉపయోగించుకుంటారో రాయండి.
9. బ్యాడ్జ్ తయారుచేసే విధానాన్ని రాసి, మీ సంస్థ కార్యకలాపాలలో ఎలా ఉపయోగపడునో రాయండి.
10. దుస్తులపై పడిన నూనె మరకను పోగొట్టే విధానాన్ని రాయండి.

# అధ్యాయం-5

# మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పని మరియు విద్యల మధ్య సంబంధం

# (Changing scenario of Work and Education)

"వ్యక్తి వ్యక్తిత్వాన్ని సమున్నతంగా మార్చడానికి పాఠ్యపుస్తకాల ద్వారా పొందే పరిజ్ఞానం ఒక్కటే సరిపోదు. శరీరంలోని విభిన్న అవయవాలు మరియు జ్ఞానేంద్రియాలు సక్రమంగా వినియోగించడం ద్వారా మాత్రమే నిజమైన విద్యను పొందగలము."

– గురుచరణ్ సింగ్ షహగల్

**చర్చించు అంశాలు (Sub topics of the unit)**

5.1 మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పని మరియు విద్యల మధ్య సంబంధం.

5.2 పనివిద్యను అమలుచేయడంలో ఎదురవుతున్న సమస్యలు మరియు పరిమితులు.

**యూనిట్ విద్యాలక్ష్యాలు (Objectives of the unit)**

ఈ యూనిట్ ముగిసేటప్పటికి ఛాత్రోపాధ్యాయులు...

1. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పని మరియు విద్యల మధ్యగల సంబంధాల్లో చోటుచేసుకుంటున్న మార్పులను గుర్తిస్తారు.
2. మార్పులకు కారణాలను అవగాహన చేసుకుంటారు.

3. ప్రస్తుతం పాఠశాలలో పనివిద్య కార్యక్రమాన్ని అమలుచేయడంలో ఎదురవుతున్న సమస్యల్ని గుర్తిస్తారు.
4. పనివిద్య సక్రమ అమలుకు సరిపడు నిర్వహణా వ్యూహాలను అవగాహన చేసుకుంటారు.
5. పనివిద్య కార్యక్రమ అమలును సమర్థవంతంగా నిర్వహించడానికి సూచనలను తెలుసు కుంటారు.

**పరిచయం (Introduction)**

'మార్పు' (change) అనే పదం అత్యంత విశిష్టమైనది. మార్పు అనే పదం తప్ప సృష్టిలో ప్రతిదీ మార్పుకు గురౌతూనే వుంటుంది. సృష్టిలో నిరంతరం జరిగే ప్రక్రియ మార్పు. మార్పుకు గురికానిది ఏదీలేదు.

మారుతున్న కాలానికి అనుగుణంగా మారకపోతే అభివృద్ధి కుంటుపడుతుంది. మనిషి మార్పును స్వాగతించకపోతే, తదనుగుణంగా ఆచరణలను చేపట్టకపోతే ఆ మనిషి చిన్నచూపు చూడబడతాడు.

ఆనాటి అవసరాలకు అనుగుణంగా గతంలో మనుషులు చేసిన పనులలో ఎన్నో మార్పులు చోటుచేసుకొని, నేడు కొత్త కొత్త పనులను ఆచరించడం జరుగుతున్నది. మారిన మనిషి అవసరాలు, ఆలోచనలు, అభిరుచులు, వైఖరులకు తగినట్లు విద్యలో కూడా మార్పు అనివార్యం. అదేవిధంగా నాటికి, నేటికి పని మరియు విద్యల మధ్యగల సంబంధంలో కూడా మార్పులు చోటుచేసుకుంటాయికదా! ఆ మార్పుల గురించి చర్చించాల్సిన అవసరం ఏర్పడింది.

మొదటి అధ్యాయంలో పనిని మరియు విద్యను వేరువేరుగా చూడడంతో ఎదురైన చిక్కులు (implications) గురించి తెలుసుకున్నాం. అలాగే వాటిని అధిగమించడానికై పనిని మరియు విద్యను సమ్మిళితం (integration) చేయవలసిన ఆవశ్యకత గురించీ తెలుసుకున్నాం. ఆ సందర్భంలో పనికి, విద్యకు మధ్యగల సంబంధం గురించి కూడా కొంతవరకు చర్చించడం జరిగింది. కాలానుగుణంగా ఏఏ పరిస్థితుల వలన పని మరియు విద్యల సంబంధంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకున్నాయో, తద్వారా విద్యాప్రక్రియలో ఎలాంటి మార్పులు జరిగాయో ఈ అధ్యాయంలో సవివరంగా చర్చిద్దాం.

## 5.1 మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పని, విద్యల మధ్య సంబంధం

**(Relation between Work and Education in changing scenario)**

పనికి, విద్యకు విడదీయరాని సంబంధం వున్న విషయం మనందరికి తెలుసు. విద్య అనేక పనుల సమాహారం. అలాగే ఏ పనిచేయాలన్నా ఆ పనులకు సంబంధించి విజ్ఞానం లేకుండా ప్రారంభించలేము. అయితే ఈ బంధం వివిధ కాలాల్లో వివిధ రూపాల్లో గోచరిస్తుంది.

గతంలో మానవ జీవనవిధానాన్ని సాగించడానికి కావలసిన కనీస సౌకర్యాలు, కనీస అవసరాలైన ఆహారం, ఆరోగ్యం, గృహం, దుస్తులు, వినోదం... కోసం పనులను ఎంపికచేసుకుని ఆచరించేవాళ్ళు. జీవనానికి, ఉపాధికి అవసరమైన ఆ పనులను అభ్యసించడం కోసం తగిన రీతిలో విద్యావ్యవస్థను రూపొందించుకొని, అమలుపరచుకునేవారు. ఈకాలంలో జ్ఞానానికి మించి నేర్చుకున్న పనులను ఆచరించడానికి ప్రాధాన్యత ఇచ్చారు. ప్రాథమికదశలో నేర్చుకోవడానికి, పనిచేయడం అనేది ఒక మాధ్యమం.

తర్వాత కాలంలో బోధనా వ్యూహాలకు, సమాచారాన్ని గ్రహించడానికి, దానిని జ్ఞాపకం ఉంచుకుని అప్పుడెప్పుడానికి ప్రాధాన్యత పెరిగింది. తదనుగుణంగా మూల్యాంకన పద్ధతులు మారాయి. దానితో పనికంటే చదువుకోవడానికి మొగ్గుచూపాల్సి వచ్చింది. విద్యార్థి జ్ఞానాన్ని మాత్రమే పెంపొందించే భాషలు, గణితం, పరిసరాల విజ్ఞానం... పాఠ్యవిషయాల కార్యక్రమాల్ని చేపట్టారు. నైపుణ్యాలకు, విలువలకు, సకారాత్మక ధోరణులకు దోహదపడే పని విద్య కార్యక్రమాలు వెనకబడ్డాయి. అందువలన విద్యార్థులు, వ్యక్తిగతంగానేకాక, సామాజికపరంగా కూడా సఫలీకృతులు కాలేక నిరాశానిస్పృహలతో జీవించారు.

ఈ దశలో పనికి మరియు విద్యకు మధ్యగల బంధం బలహీనపడింది. లంకె విడివడింది. వేటికవి వేరువేరు అంశాలుగా మనుగడ సాగించడం మొదలైంది. దీనివలన అనేక పర్యవసానాలు, చిక్కులు చోటుచేసుకున్నాయి. ఈ పరిస్థితిని అధిగమించడం కోసం కేంద్ర, రాష్ట్ర విద్యాశాఖలు విశేష కృషి చేస్తున్నాయి.

నేటి జీవన విధానానికి అనువుగా, అవసరాలు తీర్చుకోవడానికి సౌకర్యాలు, వస్తువులు, సేవలు అవసరమౌతున్నాయి. విద్యలో పని అంతర్భాగంగా వుండి, చదువుకుంటూ పని నేర్చుకోవాలనే భావన బలపడింది. ప్రస్తుతం పనిని నేర్చుకోవం, పనిని చేయడమే విద్యగా మారింది. ఎంత చదువుకున్నావన్నది ముఖ్యం కాదు, ఎంతవరకు సమర్థవంతంగా, నిపుణతతో పనిచేయగలమన్నదే ముఖ్యం. థియరీకంటే ప్రాయోజికతకు ప్రాధాన్యం పెరిగింది.

ఎంపిక చేసుకున్న పనులు, వృత్తులలో పాల్గొంటూ, ఆ వృత్తులకు పనులకు సంబంధించిన జ్ఞానాన్ని, నైపుణ్యాలను, విలువలను, సకారాత్మక వైఖరులను పెంపొందించుకోవడం విద్యగా మారింది.

### 5.1.1 పని, విద్యల మధ్య సంబంధంలో మార్పులెందుకు వచ్చాయి?
### (Why is the relation between work and Education changed)

జీవన విధానంలో మనిషి అవసరాలు, సౌకర్యాలు, వైఖరుల ఆధారంగా పనులు ఎంపిక చేసుకుంటాం. కాలగమనంలో జీవన విధానంలో చోటుచేసుకొనే మార్పులు పని, విద్యల మధ్య సంబంధంలో మార్పుకు కారణాలౌతాయి.

ఇటీవల కాలంలో విపరీతంగా విస్తరించిన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం, పెరిగిన జనాభా, వాతావరణంలో వచ్చిన మార్పులు, యంత్రపరికరాల అందుబాటు, ప్రకృతి వైపరీత్యాలు, నగరీకరణ, వలసలు, అక్షరాస్యత, విభిన్న వనరుల అందుబాటు మొదలైన అనేక కారణాలు మన జీవన విధానంలో విపరీతంగా మార్పులకు కారణమయ్యాయి. మన ఆలోచనలనే అవసరాలు మారాయి. ఆలోచనలు, అవసరాలకనుగుణంగా పనులు, వృత్తులను ఎంపిక చేసుకోవాల్సి వుంది. ఎంపిక చేసుకున్న పనులు, వృత్తులను నేర్చుకోవడానికి తగిన విద్యావిధానాన్ని రూపొందించుకోవలసి వుంది.

కాలానుగుణంగా వచ్చిన మార్పులకు అనుగుణంగా మారిన వ్యక్తి అవసరాలను దృష్టి యందుంచుకొని పనులను, విద్యాప్రణాళికను, బోధనాభ్యసన ప్రక్రియలను మార్చుకోవాల్సి వస్తుంది. తదనుగుణంగా పని మరియు విద్యల మధ్య సంబంధంలో కూడా మార్పు చోటుచేసుకోవడం జరిగింది. ఒక విధంగా చెప్పాలంటే పూర్వం కులవృత్తులు నిర్వహించే సందర్భాల్లో కుటుంబసభ్యులతో పనుల్లో పాల్గొంటూ, ఆ పనులకు సంబంధించిన విద్యను పొందే తీరు పునరావృతమైందా! అనిపిస్తుంది.

క్రింది ఉదాహరణలను పరిశీలించండి.

సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ ఉద్యోగంలో పనిచేస్తున్నవారిని గమనిస్తే, వారు నిరంతరం సాఫ్ట్‌వేరులను రూపొందిస్తూ వుండాల్సిందే అంటే ఈ పనిని నేర్చుకోవడం కోసం పొందిన జ్ఞానం, సమాచారం ఒక దశలో సంతృప్తస్థాయికి చేరుకుంటుందేమో. కానీ పనిని నిరంతరాయంగా కొనసాగించాల్సిందేకదా! వస్తువుల రూపంలో సేవల రూపంలో, సౌకర్యాల రూపంలో పనులు నిర్వహిస్తేనే మనిషి మనుగడ సౌకర్యవంతం అవుతుంది.

ఒక్కమాటలో చెప్పాలంటే పనే విద్యగా మారిపోయింది. పనికి విద్యకు మధ్య అంతరమే లేకుండా పోతూంది. పనే విద్య, విద్యే పనిగా రూపాంతరం చెందుతుంది.

గతంలో నేర్చుకున్న వృత్తులు, పనులు నేడు లాభదాయకంగా లేవు. కొన్నైతే నిరుపయోగంగా మారుతున్నాయి. నేటి అవసరాలరీత్యా క్రొత్త క్రొత్త పనులు, వృత్తుల ఆవశ్యకత ఏర్పడుతున్నది. మాన్యువల్ వర్క్ నుండి యాంత్రిక పనులకు మారడంతో వేగంగా, అత్యంత నైపుణ్యంతో చేసుకోగలుగుతున్నాం.

మట్టిపాత్రలు, కుండల వినియోగం తగ్గిన దృష్ట్యా అల్యూమినియం, ప్లాస్టిక్, గాజు, పింగాణి... లాంటి లోహపాత్రలు తయారికి ప్రోత్సాహం పెరుగుతూంది.

పశువులు, నాగలి ఉపయోగించి నిర్వహించిన వ్యవసాయం ట్రాక్టర్లు, నాట్లు, కోతలకు ఉపయోగించే యంత్రాలతో వ్యవసాయం కొత్త పుంతలు త్రొక్కుతుంది.

వందేళ్ళ చరిత్ర గలిగిన తపాలాశాఖలో పనిచేసే పోస్టుమాన్ ఉద్యోగం నేడు ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఒకనాడు సమాచార ప్రసారానికి ఉత్తరాలు రాస్తే, వాటిని బట్వాడా చేసేవారు. నేడు సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్ అందుబాటులోకి రావడంతో ఉత్తరాల అవసరం దాదాపు లేకుండా పోయింది. ఈ సందర్భంలో పోస్ట్‌మాన్ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటే వృత్తిని కొనసాగించవచ్చు.

**ప్రాజెక్టుపని :**

మీకు తెలిసిన ప్రస్తుతం లాభదాయకంగా లేని మరియు నిరుపయోగంగా మారుతున్న వివిధ వృత్తులను, పనులను పట్టికలో రాయండి. వాటి స్థానంలో ప్రత్యామ్నాయంగా వెలుగులోకి వస్తున్న వృత్తులను, పనులను సేకరించండి. నివేదిక రూపొందించి, ప్రదర్శించండి.

## 5.2 పనివిద్య అమలులో ఎదురవుతున్న సమస్యలు, పరిమితులు (Problems and limitations in implementation of Work Education)

గుర్‌చరణ్ సింగ్ షహగల్ తన 'పనివిద్య' పుస్తకంలో, పాఠశాలలో పనివిద్య అమలులో ఎదురౌతున్న సమస్యల గురించి సవివరంగా చర్చించారు. ఆ సమస్యలకు పరిష్కార మార్గాలను కూడా సూచించారు. అనేక పరిశోధనల ఆధారంగా పనివిద్య గుణాత్మక అమలుకు చర్యలను తెలిపారు. ఇవి ఛాత్రోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ శిక్షకులు, పర్యవేక్షణ అధికారులకు ఎంతగానో ఉపయోగపడుతాయి.

పర్యవేక్షణ కొరవడడంతో విజ్ఞానశాస్త్రంలోని ప్రతినిధులు కొంతమేరకు పనివిద్య కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మరే అధికారీ పాల్గొనడంలేదు. పనివిద్య, పాఠశాల విద్యాప్రణాళికలో కొత్తగా ప్రవేశపెట్టిన అంశమైనప్పటికీ, ఎవరైతే అర్హత కలిగి, సరైన మార్గనిర్దేశం చేయగలరో అలాంటి అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి. అప్పుడు మాత్రమే పాఠశాలల్లో ఉపాధ్యాయులు పనివిద్యను గుణాత్మకంగా అములచేయగలరు.

భారతదేశంలో అన్ని విద్యాకమిటీలు, కమీషన్లు పాఠశాల విద్యాప్రణాళికలో అన్ని విద్యాస్థాయిలలో అంతర్గత భాగంగా పనివిద్యను అమలుపరచాలని స్థిరమైన అభిప్రాయాల్ని వ్యక్తీకరించాయి. అయితే పాఠశాలల్లో ఎక్కడా ఇది సక్రమ అమలుకు నోచుకోవడం లేదు. పనివిద్య భావన సిద్ధాంతపరంగా మాటల రూపంలో బాగా అమలుపరచబడింది. అమలులో అనేక లోపాలు, బలహీనతలు ఎదురౌతున్నాయి. పనివిద్య ప్రాముఖ్యతరీత్యా ఈ పరిస్థితిని అధిగమించి సమర్థవంతంగా అమలుపరచవలసి ఉంది.

విద్యార్థుల అవసరాలు, సమాజంలో లభ్యమయ్యే వనరులు మరియు పాఠశాలలో అందుబాటులోవున్న సౌకర్యాలు ఆధారంగా పనివిద్య పాఠ్యప్రణాళిక (syllabus) ఉంటుంది. ఒక ప్రాంతం లేదా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఒకే పాఠ్యప్రణాళిక నిర్దేశించలేము. ప్రాంతాన్నిబట్టి ఇది మారుతుంది. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠ్యప్రణాళికలో పనివిద్యా కార్యక్రమాల్ని రెండురకాలుగా అమలుపరచుకోవాల్సి వస్తుంది. 1) ప్రాథమిక లేదా నిర్థిష్ట లేదా తప్పనిసరిగా అమలుపరచాల్సిన అంశాలు (Core areas or essential areas) 2) ఎంపికచేసుకొనే ఐచ్ఛిక అంశాలు (Elective areas) గా పనివిద్య కార్యక్రమాలను రూపొందించుకుని అమలుచేయాల్సి వుంటుంది. అప్పుడే అమలుతీరు సజావుగా జరుగుతుంది, పనివిద్యా లక్ష్యాలను సంపూర్ణంగా సాధించగలుగుతాము.

ప్రస్తుతం మనం ప్రాథమిక మరియు మాధ్యమిక స్థాయిల్లో అమలుపరుస్తున్న పనివిద్య కార్యక్రమాలు సమగ్రంగాను, సంతృప్తస్థాయిలోను లేవు. వీటికి స్థానిక పరిస్థితులను దృష్టియందుంచుకొని అదనంగా మరికొన్ని కార్యక్రమాల్ని జోడించడం ద్వారా పనివిద్య లక్ష్యాలను సాధించగలుగుతాము.

విద్యార్థుల వైఖరులలో మార్పు మరియు నిరంతరం ఉత్పాదక పనులలో పాల్గొనుటకు సంసిద్ధతల సాధనే నిర్దేశిత లేదా ప్రాథమిక అంశాల అమలు ఉద్దేశం. ప్రతి తరగతిలో అమలు పరచే పనివిద్య కృత్యాల్లో కనీసం 60% తప్పనిసరిగా అమలుపరచాల్సిన అంశాలు (Core areas) కృత్యాలై వుండాలి.

పనివిద్య కృత్యాల ద్వారా వృత్తులపట్ల ఆకర్షితులయ్యేలా చేయడమే ఎంపిక చేయబడే లేదా ఐచ్ఛిక అంశాల (Elective Areas) ఉద్దేశం. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ స్థిరమైన అభ్యాసములను మళ్ళీ మళ్ళీ చేయడం ద్వారా మాత్రమే ఈ ఉద్దేశం నెరవేరుతుంది.

### 5.2.1 పనివిద్య అమలులో ఎదురయ్యే సమస్యలు (Problems in implementation of Work Education)

పాఠశాలల్లో పనివిద్య కృత్యాలను అమలుచేసే క్రమంలో అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. పాఠశాలల్లో పనివిద్య అమలును పరిశీలించిన పర్యవేక్షణాధికారులు, సక్రమ అమలుకు ఆటంకంగా పరిణమించిన క్రింది సమస్యలను పేర్కొన్నారు.

1. **పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత (Shortage of training in the schools)**

   పాఠశాలల్లో పనివిద్య కార్యక్రమాల్ని నిర్వహించడానికి తగిన సంఖ్యలో ఉపాధ్యాయులు అందుబాటులో లేరు. ఉన్నవారు పాఠ్యవిషయాలకు చెందిన సిలబస్‌ను పూర్తిచేయలేక సతమతమౌతున్నారు. అంతేకాక పనివిద్య కృత్యాలు సక్రమంగా నిర్వహించ డానికి కావలసిన జ్ఞానం, నైపుణ్యాలు లేని కారణంగాను, సమయాభావంతోను పనివిద్య కృత్యాలను అమలుచేయడం లేదు.

2. **పనివిద్యలో ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లేకపోవడం (Non-availability of trained Work Education teachers)**

   డ్రాయింగ్, క్రాఫ్ట్, వ్యాయామ ఉపాధ్యాయుల వలె పనివిద్యలో ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయుల నియామకం చేపట్టనంతవరకు పాఠశాలల్లో పనివిద్యా కార్యక్రమం గుణాత్మకంగా అమలుచేయడం సాధ్యం కాదు.

3. **తరగతుల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో ఉండడం వలన ఎదురయ్యే నిర్వహణా సమస్యలు (Organisational problems due to large number of students in classes)**

   తరగతుల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా వుంటే, అందరు విద్యార్థులకు పనివిద్య కృత్యాలకు అవసరమైన వస్తు సామాగ్రిని, పరికరాన్ని అందజేయడానికి, వాటిని ఉపయోగించడానికి అవసరమైన సూచనలు ఇవ్వడానికి తగినంత సమయం దొరకదు. వ్యక్తిగతంగా నేర్పవలసిన పనివిద్య కార్యక్రమాలకు ఈ తరగతులు అవరోధంగా మారుతున్నాయి.

4. **తల్లిదండ్రుల సహకారం కొరవడడం (Poor parantal co-operation)**

ఏ కార్యక్రమమైన సత్ఫలితాలివ్వాలంటే సమాజ భాగస్వామ్యం, సహకారం తప్పనిసరి. మరీముఖ్యంగా పాఠశాలలో పనివిద్య కార్యక్రమం గుణాత్మకంగా అమలు జరగాలంటే విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం అత్యావశ్యకం. అయితే తల్లిదండ్రుల సహకారం పొందడంలో పాఠశాలలు విఫలమౌతున్నాయి.

5. **పనివిద్యకు తక్కువ పీరియడ్లను కేటాయించడం (Less number of periods allotted)**

పాఠశాలల్లో పనివిద్య కార్యక్రమాన్ని అమలుచేసేటప్పుడు పనివిద్యకు చెందిన సైద్ధాంతిక భావనలతో కూడిన జ్ఞానాన్ని అందించడానికి ప్రత్యేకంగా కొన్ని పీరియడ్లు, ప్రాయోజిక కార్యక్రమాల్లో పాల్గొని పనివిద్య నైపుణ్యాలను పొందడానికి వీలుగా మరికొన్ని పీరియడ్లు కేటాయించాలి. అయితే ప్రస్తుతం పాఠశాలల్లో తగినన్ని పీరియడ్లు కేటాయించడం లేదు. కేటాయించిన కొన్ని పీరియడ్లను కూడా ఇతరేతర కారణాలతో నిర్వహించబడడం లేదు.

6. **పనివిద్య కార్యక్రమాల నిర్వహణకవసరమైన స్థలం లేదా ప్రత్యేక గదులు లేకపోవడం (Small space in Work Experience room / workshop)**

మన పాఠశాలల్లో స్థలాభావంతో అనేకచోట్ల పనివిద్య కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన స్థలం లేదా ప్రత్యేక గదులు అందుబాటులో లేవు. అందుబాటులో వున్న కొద్దిపాటి తరగతిగదుల్లో పనివిద్యా కార్యక్రమాల్ని నిర్వహించడం కష్టసాధ్యమౌతుంది.

7. **పనివిద్య పనిముట్లు, సాధనాలు లేకపోవడం (Lack of tools and equipment)**

పనివిద్య కృత్యాలను సక్రమంగా నిర్వహించడానికి విద్యార్థుల వ్యక్తిగత సామర్థ్యాలే కాక, పనిముట్లు, సాధనాలు మరియు ముడిపదార్థాలు నైపుణ్యవంతంగా వినియోగించడం అత్యావశ్యకం. అయితే చాలా పాఠశాలల్లో పనిముట్లు, పరికరాలు, సాధనాలు అందుబాటులో లేవు. అందువలన అమలులో వెనుకబడివున్నాము.

8. **నీరు, భూమి, ఎరువులు... మొ॥ సౌకర్యాలు లేకపోవడం (Lack of facilities like water, land, menure etc.)**

మొక్కలు పెంచడం లాంటి కొన్ని రకాల పనివిద్యా కార్యక్రమాలను అమలు చేయాలంటే తప్పనిసరిగా నీరు, భూమి, ఎరువులు... మొదలైన సౌకర్యాలు అందుబాటులో వుండాలి. కానీ ఈ సౌకర్యాలు చాలా పాఠశాలల్లో లేవు. వ్యవసాయం, తోటపని,

మొక్కల పెంపకం మొదలైన పనివిద్య కృత్యాలను విద్యార్థులకు అందుబాటులోకి తేలేకున్నాము.

9. **శిక్షణ ముగిసిన వెంటనే ఉపాధి కల్పించే అవకాశం ఉన్న శిక్షణలు లేకపోవడం (Difficulty in organising on-the-job trainings)**

ప్రముఖ కార్పోరేట్ విద్యాసంస్థల్లోని ఉన్నతస్థాయి వృత్తివిద్యా కోర్సులను పూర్తి చేయనున్న సమయంలో లేదా పూర్తిచేసిన వెంటనే ఉపాధి అవకాశాలను పొందే campus selection సౌకర్యం వుంది. అలాంటి సౌకర్యాన్ని కలిగి శిక్షణా కార్యక్రమాల్ని రూపొందించి, పనివిద్యా కార్యక్రమాలకు అనుసంధానం చేయలేకపోతున్నందున విద్యార్థులు ఆసక్తి ప్రదర్శించడం లేదు.

10. **పనివిద్య కార్యక్రమ అమలుకు అవసరమైన నిధులు లేకపోవడం (Lack of funds for implementing Work Education)**

పనివిద్య కార్యక్రమాల్ని నిర్వహించడానికి ముడిపదార్థాలు, పనిముట్లు, పరికరాలు అవసరమౌతాయి. వాటిని సమకూర్చుకోవడానికి తగినన్ని నిధులు కావాలి. ఆ నిధులు లేని కారణంగా కొన్ని పాఠశాలల్లో low cost, no cost పనివిద్య కృత్యాలను మాత్రమే నిర్వహిస్తున్నారు.

### 5.2.2 పనివిద్యా కార్యక్రమాలను మెరుగుపరచే వ్యూహాలు (Strategies for improving the W.E programme)

పనివిద్యా కార్యక్రమాన్ని మెరుగుపరచేందుకు నిర్మాణాత్మకంగా, ప్రణాళికాబద్ధంగా ప్రయత్నించాలి. పనివిద్య సక్రమ అమలుకు సమాజ సహకారం మరియు భాగస్వామ్యం ఎంతైనా అవసరం. ప్రాంతీయంగా సమాజంలో నిపుణులైన వ్యక్తులతో అతిధి ఉపన్యాసాలను ఇప్పించడం, వివిధ వృత్తులలో, పనులలో ప్రఖ్యాతిగాంచిన వృత్తివిద్యా కేంద్రాలు, ఉత్పాదక మరియు శిక్షణా కేంద్రాలతో సంబంధాలను కొనసాగించడం విద్యార్థులకు ప్రయోజనకరంగా వుంటుంది.

పాఠశాలలో అమలౌతున్న పనివిద్యా కార్యక్రమాలను సమాజానికి తెలియజేయడం కోసం వివిధ చైతన్య కార్యక్రమాలు మరియు ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. తద్వారా చైతన్య వంతులైన తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రోత్సహించి, పాఠశాలలకు ఉత్సాహంగా పంపుతారు.

సమాజంలోని ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులకు శిక్షణాకార్యక్రమాల్ని నిర్వహించి పనివిద్య ఆవశ్యకత, తాత్వికత, విలువలు, నియమాలు మొదలగునవి తెలియజేయాలి.

పనివిద్యకు చెందిన అన్ని కార్యక్రమాల్లో సమాజ అవసరాలను దృష్టియందుంచుకుని పాఠశాలలోని అందరు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలి.

ఉపాధి అవకాశాల గురించి విభిన్న స్థాయిల విద్యార్థులకు మంత్రణం (counselling) చేయడం ద్వారా వ్యక్తిగతంగా వారి అవసరాలు, ఆసక్తులు, అభిరుచుల ఆధారంగా ఎంపిక చేసుకోవడానికి తోడ్పడుతుంది. పూర్వ వృత్తివిద్యా కార్యక్రమాలలో ప్రవేశించడానికి ముందే శిక్షణ ఇవ్వాలి. ఉపాధి అవకాశాలపై ఉపన్యాసాలు, సమూహ మార్గదర్శకత్వం, ఉపాధి అవకాశాలపై సమావేశాలలో విద్యార్థులు పాల్గొనే అవకాశం కల్పిస్తే, పనివిద్య కృత్యాలను ఎంపిక చేసుకోవడంలో సహాయపడుతుంది.

ప్రధానోపాధ్యాయుని అధ్యక్షతన సహోపాధ్యాయులు, విద్యార్థులు సమాజంలోని నిపుణులతో పాఠశాలస్థాయిలో పనివిద్యా కమిటీ ఏర్పాటుచేయాలి. ఇది పనివిద్యా కార్యక్రమాల్ని సమర్థవంతంగా నిర్వహించుకోవడానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తుంది.

పనివిద్యా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రత్యేకశ్రద్ధ కనబరిచిన ఉపాధ్యాయులను గుర్తించి, వారి పనితీరును ప్రశంసిస్తూ, మ్యాగజైన్‌లో ముద్రించి, వీలైతే అవార్డులను ప్రధానం చేయాలి.

పనివిద్యా కార్యక్రమాల ద్వారా రూపొందించిన ఉత్పాదనలను వార్షికోత్సవాల సందర్భంగా ప్రదర్శించడం, పాఠశాల సహకారసంస్థల ఆధ్వర్యంలో విక్రయించడం జరగాలి. వచ్చిన ఆదాయాన్ని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రోత్సాహకాల రూపంలో వినియోగించవచ్చు.

రాష్ట్ర విద్యాశాఖ తనవంతు బాధ్యతగా పనివిద్య ఆవశ్యకతను లక్షణాలను తెలియజేస్తూ ప్రజలను చైతన్యపరచాలి. అందుకోసం కరపత్రాలు, బ్రోచర్లు, పోస్టర్లు ముద్రించాలి. మనిసిపల్ కార్పోరేషన్లు, ఆసుపత్రులు, బ్యాంకులు, LIC కార్యాలయాలు, అటవీశాఖ, పరిశ్రమలలాఖ... మొదలైన డిపార్టుమెంటుల సహకారంతో పనివిద్య కార్యక్రమ పరిపుష్టికి కృషిచేయాలి.

### 5.2.3 పాఠశాలల్లో పనివిద్య నిర్వహణ (Management of Work Education in schools)

పాఠశాలల్లో పనివిద్య ప్రభావవంతంగా అమలుజరగాలంటే పనివిద్యకు సంబంధించి ప్రత్యేకంగా చక్కటి సాంవత్సరిక ప్రణాళిక ఉండాలి. తగినన్ని నిధులు సమకూర్చాలి. వనరులు అంటే నైపుణ్యం మరియు అనుభవం కలిగిన వ్యక్తులు మరియు ముడిసరుకులు, పరికరాలు, పనిముట్లు అందుబాటులో వుండాలి.

పనివిద్య సక్రమ నిర్వహణకు తరచూ ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ ఇవ్వాలి. అంతేకాక ప్రధానోపాధ్యాయుని నేతృత్వంలో అందుబాటులోవున్న నిపుణులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పనివిద్య కమిటీ ఏర్పాటుచేసుకోవాలి. కమిటిసభ్యులు వారి వారి విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వహించేలా చూడాలి. మూల్యాంకనం మరియు పర్యవేక్షణ కూడా సక్రమంగా జరగాలి.

తప్పనిసరిగా అమలుచేయాల్సిన (Essential areas) పనివిద్య కార్యక్రమాల్లో అందరు ఉపాధ్యాయులు పాల్గొనాలి. ప్రత్యేకంగా శిక్షణపొందిన ఉపాధ్యాయులు లేదా ప్రత్యేకంగా నియమింపబడిన పనివిద్య ఉపాధ్యాయులు ఎంపికచేసుకోవాల్సిన (Elective areas) పనివిద్య కార్యక్రమాలు నిర్వహించాలి. సి.సి.ఇ. ని అనుసరించి మూల్యాంకనం చేసి ప్రగతిని రికార్డు చేయాలి.

ప్రధానోపాధ్యాయులు పనివిద్య కార్యక్రమాల నిర్వహణలో సమన్వయకర్తగా, పర్యవేక్షకునిగా, నిధులు, వనరులు సమకూర్చడంలో, భౌతిక సౌకర్యాలు కల్పించడంలో కీలకపాత్ర పోషించాలి.

పనివిద్య కార్యక్రమాల్లో సమాజాన్ని భాగస్వామ్యం చేయడంవల్ల నిపుణుల సేవలు, నిధులు, వనరులు, సౌకర్యాలు పొందవచ్చు.

శిశుకేంద్రీకృత, ప్రాయోజిత, అన్వేషిత, సమస్యాసాధన ఉపగమాలను బోధనావ్యూహాలుగా అనుసరిస్తే సక్రమ అమలుకు వీలౌతుంది.

నూతన మరియు గతిశీలకమైన బోధనా పద్ధతులను అనుసరించి విద్యార్థులలో ఉత్సుకతను, ప్రేరణను, స్వీయ అధ్యయనాన్ని, సమస్యా సాధన సామర్థ్యాలను పెంపొందించాలి. డ్రాయింగ్, నమూనాలు కొల్లేజ్, స్క్రాప్‌బుక్... మొదలైన నిర్మాణాత్మక మరియు సృజనాత్మక కృత్యాలలో పాల్గొనేలా చేసే పద్ధతులు, ఆటలు, తోలుబొమ్మలు, డాన్స్, డ్రామా, విహారయాత్రలు, చర్చలు, ప్రయోగాలు... మొదలైన పరిశీలన మరియు భాగస్వామ్యాలను పెంపొందించే పద్ధతులు పాటించాలి.

వృత్తివిద్యా శిక్షణా కేంద్రాలను, ఉత్పాదకత మరియు శిక్షణా కేంద్రాలను సందర్శించే అవకాశాలు కల్పిస్తే విద్యార్థులు ప్రేరేపితులై భవిష్యత్‌లో చేయదలచిన వృత్తులను ఎంపిక చేసుకోవడానికి తోడ్పడుతాయి.

అక్షరాస్యతా కార్యక్రమం, బడితోట నిర్వహణ, పరిశుభ్రతా కార్యక్రమం, సామాజిక చైతన్య కార్యక్రమాలు, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు... లాంటి వివిధ శిబిరాలను నిర్వహించి,

పాల్గొనేలా చేస్తే విద్యార్థులు సామాజిక జీవితంతో మమేకమవడానికి, ఇంటిబయట ఇతరులతో కలిసి జీవించడానికి, భుజించడానికి, ఆటలాడడానికి, పనులు చేయడానికి తగిన అవకాశాలు లభిస్తాయి. గృహంలో పొందని అనేక ఇతర సామాజిక ప్రక్రియలో నేర్చుకోగలుగుతారు.

### 5.2.4 పనివిద్య కార్యక్రమ సక్రమ అమలుకు సూచనలు (Suggestions for effective implementation of Work Education)

గుర్‌చరణ్‌సింగ్ షహగల్‌గారు తన 'పనివిద్య' పుస్తకంలో పాఠశాలల్లో పనివిద్య కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి క్రింది సూచనలను తెలియజేసారు.

1. **ఉపాధ్యాయులకు తరచూ వృత్యంతర శిక్షణలు నిర్వహించాలి**
   **(Frequent inservice trainings for teachers)**

   పనివిద్య కార్యక్రమాల్ని నిర్వహించడానికి కావలసిన జ్ఞానం, నైపుణ్యాలు, విలువలను పెంపొందించుకొని, తరగతుల్లో వినియోగించడానికి వీలుగా తరచూ ఉపాధ్యాయులకు పనివిద్యపై వృత్యంతర శిక్షణలను నిర్వహించాలి.

2. **ఉపాధ్యాయ శిక్షణాకార్యక్రమాల్లో ప్రాయోజిత (Practical) శిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి**
   **(More practical training in different activites teachers)**

   ఉపాధ్యాయులకు ఇచ్చే వృత్యంతర శిక్షణల్లో కేవలం థియరీకి అవకాశం కల్పించకుండా ప్రాయోజిత (practical) అంశాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఉదాహరణకు తోటపనికి సంబంధించిన నీరుపోయడం, కలుపుతీయడం, ఎరువులు వేయడం, కంచె వేయడం, ఉత్పత్తులను సేకరించడం, స్వీయ అవసరాలకు వినియోగించుకోవడం మరియు మిగిలిన వాటిని విక్రయించడం మొదలైన విభిన్న కృత్యాల్లో ప్రాయోజిత అనుభవాల్ని పొందేలా చేయాలి.

3. **ప్రత్యేక శిక్షణపొందిన పని అనుభవ ఉపాధ్యాయుల నియామకం**
   **(Appointment of trained Work Education teachers)**

   సాధారణ ఉపాధ్యాయులకు పనివిద్యపై ఎంతగా వృత్యంతర శిక్షణలు ఇచ్చినా సంపూర్ణంగా పనివిద్య లక్ష్యాల సాధన జరగదు. ప్రత్యేక శిక్షణ పొందిన పనివిద్య ఉపాధ్యాయులను తగినంతమందిని నియమించడంతో ఈ సమస్యను అధిగమించవచ్చు.

4. **ఒకే పనివిద్య కృత్యంపై ఎక్కువమంది ఉపాధ్యాయులకు తర్ఫీదు ఇవ్వాలి**
**(More teachers be trained in each W.E. activity)**

పనివిద్యలో వివిధ రకాల కృత్యాలను నిర్వహించవలసి వుంటుంది. అందులోని ఒక్కొక్క కృత్యానికి వీలైనంత ఎక్కువమంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం వల్ల; ఆయా కృత్యాలకు సంబంధించిన నైపుణ్యాలను వీలైనంత ఎక్కువమంది విద్యార్థులకు అందజేయవచ్చును.

5. **పనివిద్య కొరకు ఎక్కువ పీరియడ్లు కేటాయించాలి**
**(Number of periods for week be increased)**

పనివిద్య లక్ష్యాలు సంపూర్ణంగా నెరవేరాలంటే పాఠశాల కాలనిర్ణయ పట్టికలో తగినంత సమయం కేటాయించాలి. పాఠశాల సమయంలో ప్రాథమిక పాఠశాలల్లో 15%, మాధ్యమిక పాఠశాలల్లో 10% కంటే ఎక్కువ సమయం కేటాయిస్తూ, పీరియడ్లను పెంచాలి. సైద్ధాంతిక భావనలతో కూడిన జ్ఞానాన్ని అందించడానికి, ప్రాయోజిత కార్యక్రమాల్లో పాల్గొని నైపుణ్యాలను, విలువలను పెంపొందించ వీలుగా పీరియడ్లు కేటాయించాలి. ఇతర పాఠ్యవిషయాల బోధనలో కూడా పనివిద్య కృత్యాలు అమలు పరచాలి. ఇంటివద్ద కూడా పనివిద్య కార్యక్రమాలను చేసుకువచ్చేలా ప్రాజెక్టుపనుల నివ్వాలి.

6. **ప్రతి పనివిద్య కృత్యానికి ఏకరీతి పాఠ్యప్రణాళిక రూపొందించాలి**
**(Uniform syllabus for each Work Education activity)**

పాఠశాలల్లో అమలుచేస్తున్న పనివిద్య పాఠ్యప్రణాళికల్లో వ్యత్యాసం వున్నప్పటికినీ, ఆయా పాఠశాలల్లో అమలుచేసే ఒకేవిధమైన పనివిద్య కృత్యం ఏకరీతి ప్రణాళికతో కూడివుండాలి. దీనివలన విభిన్న ప్రాంతాల్లో పనివిద్య సాధన కనీస అభ్యసన స్థాయిలను చేరుకుని సారూప్యతను పొందడానికి వీలౌతుంది.

7. **ఆదాయాన్ని సమకూర్చే పనివిద్య ప్రాజెక్టులను ప్రారంభించాలి**
**(Income generated Work Education projects be started)**

పాఠశాలల్లో నిర్వహిస్తున్న అనేక పనివిద్య కార్యక్రమాల్లో భాగంగా ఆర్థిక స్వావలంబనను సాధించడానికి అనువైన పనివిద్య ప్రాజెక్టులను ప్రారంభించడానికి ప్రాధాన్యతను ఇవ్వాలి. దీనివలన ఆర్థికవనరులు సమకూరి పనివిద్య పట్ల మరింతగా ఆకర్షితులౌతారు. ఉదాహరణకు బ్యాడ్జెస్, ఫైల్‌పాడ్స్, కవర్లు, ఫ్లవర్‌వాజ్‌లు... లాంటి వస్తూత్పత్తులను తయారుచేసి విక్రయించడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చును.

8. **పనివిద్యలో ప్రతిభ చూపిన ఉపాధ్యాయులకు ప్రోత్సాహకాలు**
**(Some incentives to effective teachers)**

పాఠశాలల్లో పనివిద్య కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములను చేసి ఉత్తమ ఫలితాలను సాధించిన ప్రభావవంతమైన ఉపాధ్యాయులకు, ప్రతిభాశీలురకు తగిన ప్రోత్సాహకాలను అందజేయాలి. ప్రశంసలు, మాగజైన్లలో ప్రచురించడం, అవార్డులివ్వడంతో ఇనుమడించిన ఉత్సాహంతో పనిచేస్తారు.

9. **పాఠ్యవిషయాల మాదిరిగానే పనివిద్య కార్యక్రమానికీ పరీక్ష**
**(Co-operation of parents)**

బడిలోగానీ, బడిబయటకానీ పనివిద్య కార్యక్రమాల్లో పిల్లలు పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. తల్లిదండ్రులు చేసే పనులలో పిల్లలకు అవకాశాలు కల్పించడం ద్వారా పని అనుభవ నైపుణ్యాలను పొందగలుగుతారు.

10. **పాఠ్యవిషయాల మాదిరిగానే పనివిద్య కార్యక్రమానికీ పరీక్ష నిర్వహించాలి**
**(Conduct exams for Work Education programme as per other subjects)**

సహపాఠ్యాంశాలలో ఒకటైన పనివిద్యను కూడా పాఠ్యవిషయాలతో సమానంగా పరిగణించాలి. వాటికి నిర్వహిస్తున్న పరీక్షలన్నింటినీ పనివిద్యకు కూడా నిర్వహిస్తే విద్యార్థులు తప్పనిసరిగా అభ్యసిస్తారు.

పైన కనబరచిన సూచనలను ఆచరిస్తే పనివిద్య కార్యక్రమం పాఠశాలల్లో సమర్థవంతంగా నిర్వహించబడుతుందని గురుచరణ్‌సింగ్ షహగల్ తెలియజేసారు.

**మూల్యాంకనం - ప్రశ్నలు :**

1. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పని, విద్యల మధ్యగల సంబంధం గురించి రాయండి.
2. పనివిద్య కార్యక్రమ అమలులో ఎదురవుతున్న సమస్యలేవో తెల్పండి.
3. పనివిద్య కార్యక్రమ సక్రమ అమలుకు సూచనలివ్వండి.
4. పని, విద్యల మధ్య గల సంబంధంలో మార్పులు రావడానికి ఏమైవున్నాయో వూహించండి.
5. పనివిద్యా కార్యక్రమాన్ని మెరుగుపరచడానికి అనుసరించాల్సిన వ్యూహాలను పేర్కొనండి.

**VII Paper** **పనివిద్య** **D.El.Ed - II year**

## Field based Projects

1. సమీపములోని ఒక బేకరీని సందర్శించి వారు తయారుచేసే పదార్థాల వివరాల పట్టికను రూపొందించి వాటిలో ఒక పదార్థము (ఉదా : హనికేక్) తయారుచేయు విధమును సంగ్రహముగా వ్రాయండి. (జట్టు ప్రాజెక్టు)
2. ఒక ప్రింటింగ్ ప్రెస్ సందర్శించి, బుక్‌బైండింగ్ చేయు పద్ధతులను/రకాలను తెలిసికొని, వాటిలో ఒక రకం (ఉదా : కాలికో బైండింగ్) తయారుచేయు విధానమును వివరించండి.
3. మీ విద్యాసంస్థలో నిర్వహించబడే కార్యక్రమాలను పేర్కొని వాటిలో ఒకదానిని (ఉదా : వార్షికోత్సవము, క్రీడోత్సవము (Sports meet)) నిర్వహించిన విధానముపై నివేదిక వ్రాయుము.
4. సమీపములోని ఇటుకలు తయారుచేసే విధానమును పరిశీలించి నివేదిక రూపొందించండి.
5. మీకు అందుబాటులో గల ఒక పరిశ్రమను సందర్శించి అందలి ముడిపదార్థాలు, ఉత్పత్తులు, వ్యర్థాలు మరియు కార్మికులను పరిశీలించి, చర్చించి వాటిపై ఒక నివేదిక రూపొందించి ప్రదర్శించండి.
6. మీ దగ్గరలోని ఏదైనా ఒక నర్సరీని సందర్శించి మొక్కల పెంపకంపై ఒక ప్రాజెక్టు నివేదిక రూపొందించండి.
7. ఏవైనా రెండు నైపుణ్య కృత్యాలను గూర్చి వివరించండి. (ఉదా : 1. బ్యాడ్జితయారీ, 2. కవర్‌ల తయారీ)
8. మీకు దగ్గరలోని ఒక కుటీర పరిశ్రమను (ఉదా : చేనేతబట్టల తయారీ, రంగులు అద్దడం) సందర్శించి ఒక నివేదిక తయారుచేసి ప్రదర్శించండి.

## సంప్రదించిన గ్రంథాలు
## (Bibliography)


1. పని అనుభవము – కళావిద్య – వి. క్రిష్ణమాచార్యులు, కె. రామాచారి
2. సామర్థ్య నిర్మాణము – తెలుగు అకాడమి, హైదరాబాదు
3. పని అనుభవము – జిల్లా ప్రాథమిక విద్యాపథకం, హైదరాబాదు
4. Work Education in Schools - C.B.S.E., Delhi
5. పనివిద్య – ఉపాధ్యాయ కరదీపిక ప్రాథమికస్థాయి – రాష్ట్ర విద్యాపరిశోధనా శిక్షణా సంస్థ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.
6. పనివిద్య కరదీపిక – రాష్ట్ర విద్యాపరిశోధనా శిక్షణా సంస్థ, ఆంధ్రప్రదేశ్, అమరావతి.
7. NCERT Position Paper - 2005
8. Buniyadi Shiksha Ek Nai koshish (2007-2008) - Udaipur
9. Basic Education - M.K. Gandhi
10. Work Education - G.S. Shahagal